रजिस्ट्री सं डि. २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00
మూల్యము 5.00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ९ जूलै | १९९०/१८ | आषाड | १९१२ | शक | खण्डा ५ |
| No. 2 | New Delhi | Monday | 9th July, | 1990/18th | Ashad | 1912 | Saka | Vol. 5 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 9వ జూలై, | 1990/18వ | ఆషాఢ | 1912 | శక | సంపుటము. 5 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 9th October 1989/17 Asvin 1911 Saka

The translation in Telugu of the Indian Evidence Act, 1872 (Act 1 of 1872) is hereby published under the authority of the President and shall be deemed to be the authoritative text thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూ ఢిల్లీ, 9వ అక్టోబరు, 1989/17 అశ్విని 1911 శక

ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు,1872 (1872లోని 1వ చట్టము) యొక్క తెలుగు అనువాదము రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదమును ఆ చట్టమునకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠమైనట్లు భావించవలెను.

# భారత సాక్ష్య చట్టము, 1872

## ( 1872 లోని 1వ చట్టము )

(15 మార్చి 1872 )

ప్రస్తావన : సాక్ష్యశాసనమును ఏకీకరించుట, వివరించుట మరియు సవరించుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయబడినది.

## భాగము - I

### సంగతుల సంబద్ధత

### అధ్యాయము - 1

### ప్రారంభిక

సంక్షిప్త నామము విస్తరణ మరియు ప్రారంభము.

1. ఈ చట్టమును భారత సాక్ష్య చట్టము, 1872 అని పేర్కొనవచ్చును.

ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారతదేశమునకు విస్తరించును, మరియు ఆర్మీ చట్టము ( 44 మరియు 45 విక్టో. అ. 58 ) నేవల్ డిసిప్లిన్ చట్టము, ( 29 మరియు 30 విక్టో అ. 109) లేక ఇండియన్ నేవీ ( డిసిప్లిన్ ) చట్టము, 1934 ( 1934లోని 34వ చట్టము ) లేక ఎయిర్‌ఫోర్సు చట్టము (7వ జార్జి 5, అ. 51 ) క్రింద సమావేశపరచబడు సేనాన్యాయస్థానములు తప్ప ఇతర సేనాన్యాయస్థానములతో సహా ఏదేని న్యాయస్థానమునందుగాని, న్యాయస్థాన సమక్షములోగాని, జరుగు సమస్త న్యాయిక చర్యలకు వర్తించును. కాని, ఏదైన న్యాయస్థానమునకు, లేక అధికారికి సమర్పింపబడు అఫిడవిట్లకుగాని, మధ్యవర్తి సమక్షమున జరుగు చర్యలకుగాని వర్తించదు;

మరియు ఇది 1872 సెప్టెంబరు మొదటి దినమున అమలులోనికి వచ్చును.

అర్థాన్వయఖండము.

2. ( రద్దు చేయబడినది. )

3. ఈ చట్టములో, సందర్భరీత్యా అందుకు విరుద్ధమైన ఉద్దేశము గోచరించిననే తప్ప, ఈ క్రింది పదములు మరియు పదబంధములు ఈ క్రింది అర్థములలో వాడబడినవి: —

" న్యాయస్థానము "

" న్యాయస్థానము " అను పదపరిధిలో అందరు న్యాయాధీశులు, మేజిస్ట్రేటులు మరియు, మధ్యవర్తులు తప్ప సాక్ష్యము తీసికొనుటకు శాసన బద్ధముగా ప్రాధికారమును పొందిన వ్యక్తులందరును, చేరియుందురు.

" సంగతి "

" సంగతి " అనగా, మరియు ఆ పదపరిధిలో చేరియుండునవి :—

(1) ఇంద్రియములద్వారా గ్రహింప సాధ్యమగునట్టి ఏదేని విషయము, విషయముల స్థితిగతులు, లేక విషయముల సంబంధము.

(2) ఏ వ్యక్తియైనను గుర్తెరిగియున్నట్టి ఏదేని మానసికస్థితి.

## ఉదాహరణములు

(ఏ) ఒకానొకచోట కొన్ని వస్తువులు ఒకానొక తీరుగా అమర్చబడియున్నవి అనునది ఒక సంగతి.

(బీ) ఒకడు దేనినైనను వినెను లేక చూచెను అనునది ఒకసంగతి.

(సీ) ఒకడు కొన్ని మాటలను చెప్పెను అనునది ఒక సంగతి.

(డీ) ఒకనికి ఒకానొక అభిప్రాయము గలదు; ఒకానొక ఉద్దేశము గలదు, అతడు సద్భావముతోవ్యవహరించును లేక కపటముతో వ్యవహరించును; లేక ఒక విలక్షణమైన మాటను ఒక విలక్షణమైన అర్థములో వాడును; ఒకడు ఒక విలక్షణమైన అనుభూతిని ఒక నిర్దిష్ట సమయములో గుర్తెరిగియున్నాడు, లేక గుర్తెరిగి యుండెను అనునది ఒక సంగతి.

(ఈ) ఒకనికి ఒక తరహా ఖ్యాతి ఉన్నది అనునది ఒక సంగతి.

సంగతుల సంబద్ధతను గూర్చి ఈ చట్టపు నిబంధనలలో నిర్దేశింపబడిన ఏ రీతిలో నైనను ఒక సంగతి మరొక సంగతితో సంబంధము గలిగియున్నప్పుడు, ఆ సంగతి ఆ మరొక సంగతికి సంబద్ధమై యున్నదని చెప్పబడును. **"సంబద్ధ"**

"వివాదాంశ సంగతులు" అనగా మరియు ఆ పదబంధ పరిధిలో చేరియుండునవి :— **"వివాదాంశ సంగతులు"**

ఏ సంగతి నుండి, విడిగా దానినుండియేయైనను, ఇతర సంగతుల కలయికతోనైనను, ఏదేని దావాలో లేక చర్యలో ఉన్నదని గాని, లేదనిగాని చెప్పబడిన ఏదేని హక్కు, బాధ్యత లేక నిరర్హత ఉన్నదో లేదో అనునది గాని, దాని స్వభావము లేక విస్తృతి ఎట్టిదో అనునది గాని అవశ్యముగా ఊహింపదగునో ఆ సంగతి.

విశదీకరణము:— సివిలు ప్రక్రియకు సంబంధించి తత్సమయమున అమలునందుండు శాసన నిబంధనల క్రింద ఏదేని న్యాయస్థానము ఒక సంగతిని గూర్చిన వివాదాంశమును రికార్డు చేసినపుడెల్లను, అటి వివాదాంశమునకు జవాబునందు ఆ అంశము ఉన్నదనెడు లేక లేదనెడు సంగతి, ఒక వివాదాంశ సంగతి అగును.

## ఉదాహరణములు

'ఏ' అనునతనిపై 'బీ' ని హత్య చేసెనని నేరము మోపబడినది. అతని విచారణలో ఈ క్రింది సంగతులు వివాదాంశములు కావచ్చును :—

'బీ' యొక్క మరణమునకు 'ఏ' కారకుడయ్యెను అనునది;

'బీ' ని చంపవలెనని 'ఏ' ఉద్దేశించెను అనునది;

'బీ' చే తీవ్రమైన మరియు ఆకస్మికమైన ప్రకోపమునకు 'ఏ' గురి చేయబడెను అనునది;

'బీ'కి మరణహేతువైన కార్యమును చేయుసమయమున ఆ కార్యపు స్వభావమును తెలిసికొనుటకు 'ఏ' మతిస్థిమితము లేని కారణమున అశక్తుడై యుండెను అనునది.

"దస్తావేజు" అనగా ఏదేని విషయమును ఏ పదార్థముమీదనైనను రికార్డు చేయునిమిత్తమై ఉద్దేశింపబడిన లేక ఉపయోగింపదగిన అక్షరముల, అంకెల లేక గుర్తుల ద్వారా గాని వాటిలో ఒకటి కన్న ఎక్కువ పద్ధతుల ద్వారా గాని, తెలుపబడినట్టి లేక వర్ణింపబడినట్టి విషయము, అని అర్థము. **"దస్తావేజు"**

## ఉదాహరణములు

వ్రాతమూలకమైనది దస్తావేజగును

ముద్రిత, శిలాముద్రిత, లేక ఛాయాచిత్రిత పదములు దస్తావేజులగును;

ఒక మ్యాపు లేక ప్లాను దస్తావేజగును;

ఒక ధాతుఫలకముపై లేక శిలపై చెక్కబడినది దస్తావేజగును;

ఒక వ్యంగ్య చిత్రము దస్తావేజగును.

"సాక్ష్యము" అనగా మరియు ఆ పద పరిధిలో చేరియుండునవి:— **"సాక్ష్యము"**

(1) న్యాయస్థాన సమక్షమున పరిశీలనలోనున్న సంగతుల గూర్చిన విషయములకు సంబంధించి, న్యాయస్థానపు అనుజ్ఞతోగాని ఆదేశముపై గాని సాక్షులు తెలియజేయు అన్ని కథనములు;

అటి కథనములు వ్రాగూప సాక్ష్యమనబడును.

(2) న్యాయస్థానపు తనిఖీకై దాఖలు చేయబడిన దస్తావేజులన్నియు;

అట్టి దస్తావేజులు దస్తావేజీసాక్ష్యము అనబడును.

"రుజువైనది"

న్యాయస్థానము, తన సమక్షమునగల విషయములను పర్యాలోచించిన మీదట, ఒక సంగతి ఉన్నదని విశ్వసించినపుడుగాని, ఆ ప్రత్యేక కేసు పరిస్థితులను బట్టి ఒక ప్రాజ్ఞుడు అది ఉన్నదను ఊహతో వ్యవహరించ వలసియుండునంత సంభావ్యమైనదిగా ఉన్నదని తలచినపుడుగాని, ఆ సంగతి రుజువైనట్లు చెప్పబడును.

"నిజముకాదని రుజువైనది"

న్యాయస్థానము, తన సమక్షమున గల విషయములను పర్యాలోచించిన మీదట, ఒక సంగతి లేదని విశ్వసించినపుడు గాని, ఆ ప్రత్యేక కేసు పరిస్థితులను బట్టి ఒక ప్రాజ్ఞుడు అది లేదను ఊహతో వ్యవహరించవలసి యుండునంత సంభావ్యమైనదిగాఉన్నదని తలచినప్పుడుగాని, ఆ సంగతి నిజము కాదని రుజువైనట్లు చెప్పబడును.

"రుజువు కాలేదు"

ఒక సంగతి నిజమనిగాని, నిజముకాదని గాని రుజువు కానప్పుడు అది రుజువు కాలేదని చెప్పబడును.

"భారతదేశము"

"భారత దేశము" అనగా జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా భారత దేశ రాజ్యక్షేత్రము అని అర్థము.

"పురోభావన చేయవచ్చును"

4. ఒక సంగతిని న్యాయస్థానము పురోభావన చేయవచ్చునని ఈ చట్టములో నిబంధనలున్నప్పుడెల్లను అది నిజము కాదని రుజువైననే తప్ప మరియు అంతవరకు, ఆ సంగతి రుజువైనదని న్యాయస్థానము ఎంచవచ్చును, లేదా దానిని రుజువు పరచుమని కోరవచ్చును.

"పురోభావన చేయవలెను"

ఒక సంగతిని న్యాయస్థానము పురోభావన చేయవలెనని ఈ చట్టము ద్వారా ఆదేశింపబడినప్పుడెల్లన అది నిజముకాదని రుజువైననే తప్ప మరియు అంతవరకు, ఆ సంగతి రుజువైనదని న్యాయస్థానము ఎంచవలెను.

"నిశ్చాయక రుజువు"

ఈ చట్టము ద్వారా ఒక సంగతి వేరొక దానికి నిశ్చాయక రుజువు అని ప్రఖ్యానింపబడినపుడు, న్యాయస్థానము ఆ ఒక సంగతి రుజువైన మీదట ఆ వేరొక సంగతియు రుజువైనట్లు ఎంచవలెను, మరియు ఆ వేరొక సంగతి నిజముకాదని రుజువుపరచుటకై సాక్ష్యమును చేకొనరాదు.

## అధ్యాయము-2

## సంగతుల సంబద్ధతను గురించి

వివాదాంశ సంగతులను మరియు సంబద్ధ సంగతులను గూర్చి సాక్ష్యము ఈయవచ్చును.

5. ఏదేని దావాలో లేక చర్యలో అందలి అన్ని వివాదాంశ సంగతులను గురించియు, ఇందు ఇటు పిమ్మట సంబద్ధమైనవని ప్రఖ్యానింపబడినవగు ఇతర సంగతులను గురించియు, అవి ఉన్నవనిగాని, లేవని గాని సాక్ష్యము ఈయవచ్చును ఏ ఇతర వాటినిగురించియు ఈయరాదు.

విశదీకరణము:— సివిలు ప్రక్రియకు సంబంధించి తత్సమయమున అమలునందుండు శాసనము యొక్క ఏదేని నిబంధన క్రింద ఏ వ్యక్తికైనను రుజువు చేయుటకు హక్కులేని సంగతిని గురించి సాక్ష్యము ఇచ్చుటకు అతనికి ఈ పరిచ్ఛేదము వీలు కల్పించదు.

ఉదాహరణములు

(ఏ) 'బీ'ని చంపవలెనను ఉద్దేశముతో అతనిని ఒక బడితెతో కొట్టి హత్య చేసినాడని 'ఏ' విచారణ చేయబడుచుండును.

'ఏ' యొక్క విచారణలో ఈ క్రింది సంగతులు వివాదాంశములగును:

'ఏ' దుడ్డుకర్రతో 'బీ' ని కొట్టుట:

'ఏ' అట్లు కొట్టుటద్వారా 'బీ' యొక్క మరణమునకు కారకుడగుట:

'బీ' ని చంపవలెనని 'ఏ' కు గల ఉద్దేశము.

(బీ) ఒక కక్షిదారు కేసు మొదటి ఆకర్షణ సమయమున తాను ఆధారపడియున్న బాండును తనతో తీసికొనిరాడు, దాఖలు చేయుటకు సిద్ధపరచడు. ఆ చర్యయొక్క ఏదేని తరువాతి దశయందు సివిలు ప్రక్రియాస్మృతిలో విహితపరచబడిన షరతులననుసరించి కాక అన్యథా ఆ బాండును దాఖలు చేయుటకు గాని, దానిలోని విషయములను రుజువు పరచుటకు గాని ఈ పరిచ్ఛేదము అతనికి వీలు కల్పించదు.

6. వివాదాంశములు గాకున్నను ఒక వివాదాంశ సంగతితో ఒకే వ్యవహారములో భాగమగునంతగా కలిసి యున్న సంగతులు, అవి ఒకే సమయముననను, స్థలముననను జరిగినవైనను, లేక విభిన్న సమయములలోను స్థలములలోను జరిగినవైనను, సంబద్ధములగును.

ఒకే వ్యవహార భాగములై యుండు సంగతుల సంబద్ధత.

ఉదాహరణములు

(ఏ) 'ఏ' అనునతనిపై 'బీ' ని కొట్టి హత్యచేసెనను నేరము మోపబడినది. కొట్టిన సమయముననైనను అంతకు కొంచెము ముందుగా లేక తరువాతనైనను, ఒకే వ్యవహార భాగములయిఉండునంత దగ్గరలో 'ఏ' చేగాని 'బీ' చే గాని ప్రేక్షకులచే గాని చెప్పబడినది లేక చేయబడినది ఏదైనను సంబద్ధమైన సంగతి అగును.

(బీ) ఆస్తినాశనము, సైనికదళములపై దాడి, జైళ్లభేదనము జరిగియుండిన సాయుధ పోరాటములో పాల్గొనుట ద్వారా భారత ప్రభుత్వము పై యుద్ధము చేసెనని 'ఏ' పై నేరము మోపబడినది. వాటన్నిటిలో 'ఏ' పాల్గొనకపోయినను ఈ సంగతులు జరిగియుండుట ఆ మొత్తము వ్యవహారములో భాగమగుటవలన సంబద్ధమైనదగును.

(సీ) ఉత్తర ప్రత్యుత్తరములలోని భాగమగు ఒక జాబునందలి నిందాలేఖనమును గూర్చి 'బీ' పై 'ఏ' దావా వేయును. ఆ నిందా లేఖనము ఉత్పన్నమైన విషయమునకు సంబంధించి పక్షకారుల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరములలో భాగములగు జాబులు, ఆ నిందా లేఖనము స్వతః వాటియందు లేకపోయినను, సంబద్ధసంగతులగును.

(డీ) కొన్ని సరుకులను పంపవలసినదిగా 'బీ' కి ఈయబడిన ఉత్తరువును బట్టి అవి 'ఏ' కు అందజేయబడినవా అనునది ప్రశ్న. ఆ సరుకులు మధ్యలో అనేక మంది వ్యక్తులకు వరుసగా అందజేయబడెను. ఆ ప్రతి అందింపు సంబద్ధసంగతి అగును.

7. సంబద్ధ సంగతులను లేక వివాదాంశ సంగతులను, అవ్యవహితముగానైనను అన్యథాయైనను, కలుగజేసినట్టి లేక వాటికి హేతుభూతమైన లేక వాటి పరిణామాత్మకమైనట్టి లేక అవి జరుగుటకు పరిస్థితులుగా ఏర్పడినట్టి లేక అవి ఘటిల్లుటకు గాని, వ్యవహారాత్మకమగుటకు గాని అవకాశము ఇచ్చినట్టి సంగతులు సంబద్ధమైనవగును.

వాదాంశ సంగతులకు సందర్భము, హేతువు లేక పరిణామము అగు సంగతులు.

ఉదాహరణములు

(ఏ) 'బీ' ని 'ఏ' దోచుకొనెనా అనునది ప్రశ్న.

ఆ దోపిడికి కొంచెము ముందుగా 'బీ' పైకముతో సంతకు వెళ్లుట, మరియు ఇతర వ్యక్తులకు అతడు ఆ పైకమును చూపుట, లేక తనవద్ద పైకము ఉన్న సంగతిని వారికి చెప్పుట అను సంగతులు సంబద్ధమైనవగును.

(బీ) 'బీ' ని 'ఏ' హత్యచేసెనా అనునది ప్రశ్న.

హత్య జరిగిన చోటగాని, తత్సమీపమున గాని, పెనగులాటవలన నేలపై ఏర్పడిన గుర్తులు సంబద్ధమైన సంగతులగును.

(సీ) 'బీ' కి 'ఏ' విషప్రయోగము చేసెనా అనునది ప్రశ్న.

విషప్రయోగ లక్షణములు కాన్పించక పూర్వము 'బీ' యొక్క ఆరోగ్య స్థితియు, 'ఏ' కు తెలిసినవై విషప్రయోగమునకు అవకాశము కల్పించినట్టి 'బీ' యొక్క అలవాట్లును, సంబద్ధమైనసంగతులగును.

8. ఏదేని వివాదాంశసంగతి లేక సంబద్ధ సంగతి విషయమున ప్రేరక హేతువునైనను, సన్నద్ధతనైనను చూపు నట్టి లేక సంఘటించునట్టి ఏ సంగతి యైనను సంబద్ధమైనదగును.

ప్రేరకహేతువు, సన్నద్ధత, పూర్వపు లేక తరువాతి ప్రవర్తన.

ఏదేని దావాకు లేక చర్యకు సంబంధించి లేక అందలి ఏదేని వివాదాంశసంగతికి గాని దానికి సంబద్ధమైన సంగతికి గాని సంబంధించి, అట్టి దావాలో లేక చర్యలో ఎవరేని పక్షకారుని యొక్క లేక ఆపక్షకారుని ఏజెంటు యొక్క ప్రవర్తనయు, ఏదేని చర్యాగతమైన అపరాధము ఆరోపింపబడిన ఎవరేని వ్యక్తి యొక్క ప్రవర్తనయు, అట్టి ప్రవర్తన ఏదేని వివాదాంశ సంగతిపై గాని సంబద్ధ సంగతిపై గాని ప్రభావము గలి యున్నదైనచో లేక వాటి ప్రభావమునకు తాను గురియైనదైనచో, ఆ సంగతికి అది పూర్వపుదైనను తరువాతి దైనను, సంబద్ధమైనదగును.

విశదీకరణము 1:— ఈ పరిచ్ఛేదములో "ప్రవర్తనము" అను పద పరిధి యందు కథనములు చేరవు. అయితే, కథనములు కానట్టి ఏవేని ఇతర కార్యముల ననుసరించియుండి వాటిని విశదపరచు కథనములు చేరియుండును, మరియు ఈ చట్టపు ఏదేని ఇతర పరిచ్ఛేదము క్రింద కథనములకు గల సంబద్ధతకు ఈ విశదీకరణము భంగము కలిగించదు.

విశదీకరణము 2:— ఎవరేని వ్యక్తి యొక్క ప్రవర్తన సంబద్ధమైనదైనపుడు అట్టి ప్రవర్తనపై ప్రభావము కలిగియుండి, అతనికి తెలుపబడినట్టి లేక అతని సమక్షమున అతనికి వినిపించు మేరలో తెలుపబడినట్టి ఏ కథనమైనను సంబద్ధమైనదగును.

## ఉదాహరణములు

(ఏ) 'బీ' యొక్క హత్య విషయమున 'ఏ' విచారణ చేయబడుచుండెను. 'సీ' ని, 'ఏ' హత్య చేసియుండుట 'సీ' ని 'ఏ' హత్య చేసినాడని 'బీ' కి తెలిసియుండుట, తనకు తెలిసిన విషయమును వెల్లడి చేసెదవని బెదరించి 'ఏ' నుండి డబ్బు గుంజుటకు 'బీ' ప్రయత్నించియుండుట అనునవి సంబద్ధ సంగతులు.

(బీ) ఒక బాండు మీద రావలసిన డబ్బు చెల్లించుమని 'బీ' పై 'ఏ' దావావేయును. 'బీ' ఆ బాండును తాను వ్రాసి ఈయలేదనును.

బాండును వ్రాసి యిచ్చినట్లు చెప్పబడిన సమయమున, ఒకానొక నిమిత్తము 'బీ' కి డబ్బు అవసరమైయుండె ననునది సంబద్ధమైన సంగతి.

(సీ) విషప్రయోగముచే 'బీ' ని హత్య చేసినాడని 'ఏ' విచారణ చేయబడుచుండెను.

'బీ' మరణించుటకు పూర్వము 'బీ' కిపెట్టబడినటువంటి విషమునే 'ఏ' సేకరించినాడు అనునది సంబద్ధమైన సంగతి.

(డీ) ఒకానొక దస్తావేజు 'ఏ' యొక్క వీలునామాయేనా అనునది ప్రశ్న.

'ఏ'దని చెప్పబడిన వీలునామా తేదీకి కొద్దికాలము క్రితమే ఆ వీలునామాలోని నిబంధనలకు సంబంధించ విషయములను గురించి 'ఏ' దర్యాప్తు జరుపుట, అతడు ఆ వీలునామా వ్రాయుటను గూర్చి వకీళ్ళను సంప్రదించుట మరియు అతడు ఇతర వీలునామాలకు ముసాయిదాలను తయారుచేయించి ఆమోదించకుండుట అనునవి సంబద్ధములైన సంగతులు.

(ఈ) 'ఏ' పై ఒక నేరము మోపబడెను.

మోపబడిన ఆ నేరము జరుగుటకు పూర్వము లేక జరుగు సమయమున లేక అటు పిమ్మట ఆ కేసు యొక్క సంగతులు తనకు అనుకూలముగా అగుపడునట్లుజేయు వైఖరి గల సాక్ష్యము 'ఏ' సమకూర్చుకొనుట లేక అతడు సాక్ష్యమును నాశనము చేయుట, లేక మరుగుపరచుట, లేక సాక్షులు కాదగు వ్యక్తులు హాజరు కాకుండ నివారించుట లేక వారు హాజరు కాకుండునట్లు చేయుట లేక నేరమును గూర్చి తప్పుడు సాక్ష్యము ఇచ్చుటకు వ్యక్తులను సిద్ధము చేయుట అనునవి సంబద్ధములైన సంగతులు.

(ఎఫ్) 'బీ 'ని, 'ఏ' దోచుకొనెనా అనునది ప్రశ్న.

'బీ ' దోపిడికి గురియైన పిమ్మట" 'బీ' ని దోచుకొనిన వానిని పట్టుకొనుటకై పోలీసులు వచ్చుచున్నారు" అని 'సీ' 'ఏ' సమక్షమున చెప్పుట, ఆ వెనువెంటనే 'ఏ' పారిపోవుట అనునవి సంబద్ధములైన సంగతులు అగును.

(జీ) 'బీ' కి 10,000 ల రూపాయలు 'ఏ ' బాకీయుండెనా అనునది ప్రశ్న.

తనకు డబ్బు అప్పు ఇమ్మని 'సీ' ని 'ఏ' అడుగుట 'ఏ' సమక్షమునను అతడు వినునట్లు గాను 'డీ' "10,000ల రూపాయలు 'బీ' కి 'ఏ' బాకియున్నాడు కావున 'ఏ' ను నమ్మవద్దని నేను మీకు సలహాఇచ్చుచున్నాను" అని 'సీ' తో చెప్పుట, మరియు అంతట ఎట్టి జవాబు ఈయకుండ 'ఏ' వెళ్ళిపోవుట అనునవి సంబద్ధములైన సంగతులు అగును

(హెచ్) ఒక నేరమును 'ఏ' చేసెనా అనునది ప్రశ్న.

నేరస్థుని కొరకు దర్యాప్తు జరుగుచున్నట్లు హెచ్చరిక చేయుచు ఒక జాబు తనకు అందిన పిమ్మట 'ఏ' పరారీ అగుట, మరియు ఆ జాబులోని విషయములు, సంబద్ధములైన సంగతులు అగును.

(ఐ) 'ఏ' పై ఒక నేరము మోపబడెను.

మోపబడిన ఆ నేరము జరిగిన తరువాత అతడు పరారీఅగుట, లేక ఆ నేరము ద్వారా ఆర్జింపబడిన ఆస్తినిగాని ఆ ఆస్తి అమ్మకపురాబడిని గాని స్వాధీనము నందు అతడు ఉంచుకొనుట, లేక నేరము చేయుటలో ఉపయోగింపబడిన లేక ఉపయోగింపదగిన వస్తువులను మరుగు పరచుటకు ప్రయత్నించుట అనునవి సంబద్ధములైన సంగతులు అగును.

(జే) 'ఏ' మానభంగమునకు గురియైనదా అనునది ప్రశ్న.

జరిగినదని చెప్పబడిన ఆ మానభంగమునకు పిమ్మట కొద్ది సేపటికి ఆమె ఆ నేరమును గురించి ఫిర్యాదుచేయుట, ఫిర్యాదుకు దారితీసిన పరిస్థితులు, ఫిర్యాదునందలి మాటలు, సంబద్ధములైనసంగతులు అగును.

ఆమె ఫిర్యాదు చేయకయే తనకు మానభంగము వాటిల్లినట్లు చెప్పుట, ఈ పరిచ్ఛేదముక్రింద ప్రవర్తనగా సంబద్ధమైనదికాదు, కాని, 32వ పరిచ్ఛేదము యొక్క ఖండము (1) క్రింద మరణ వాఙ్మూలముగా గాని, 157వ పరిచ్ఛేదము క్రింద బలపరిచే సాక్ష్యముగా గాని సంబద్ధమైనది కావచ్చును.

(కే) 'ఏ' ని దోచుకొనిరా యనునది ప్రశ్న.

జరిగినదని చెప్పబడిన ఆ దోపిడికి పిమ్మట వెంటనే అతడు ఆ అపరాధమును గురించి ఫిర్యాదు చేయుటయు ఫిర్యాదుకు దారితీసిన పరిస్థితులు, ఫిర్యాదునందలి మాటలు సంబద్ధములైన సంగతులు అగును.

అతడు ఫిర్యాదు చేయకనే తాను దోపిడీకి గురియైనట్లు చెప్పుట ఈ పరిచ్ఛేదముక్రింద ప్రవర్తనగా సంబద్ధము కాదు కాని, 32వ పరిచ్ఛేదము యొక్క ఖండము (1) క్రింద మరణ వాఙ్మూలముగా గాని 157వ పరిచ్ఛేదము క్రింద బలపరిచే సాక్ష్యముగా గాని సంబద్ధమైనది కావచ్చును.

9. ఒక వివాదాంశ సంగతిని గాని సంబంద్ధ సంగతిని గాని విశదీకరించుటకైనను ప్రవేశ పెట్టుటకైనను ఆవశ్యకమైనట్టి, లేక వివాదాంశ సంగతి వలనగాని సంబద్ధ సంగతి వలనగాని తట్టిన ఒక ఊహను బలపరచు లేదా ఖండించునట్టి, లేక, ఏదేని వస్తువుదైనను వ్యక్తిదైనను ఆనవాలు సంబద్ధమయినదిగా ఉన్నపుడు, ఆ ఆనవాలును స్థిరపరచునట్టి, లేక ఏదేని వివాదాంశ సంగతి గాని సంబద్ధ సంగతిగాని జరిగిన సమయమునైనను స్థలమునైనను నియతము చేయునట్టి లేక ఏదేని అట్టి సంగతిని గూర్చిన వ్యవహారములో పాల్గొనిన పక్షకారుల సంబంధమును తెలియజేయునట్టి సంగతులు, అందు నిమిత్తమై ఆవశ్యకమైనంతవరకు, సంబద్ధములైన సంగతులు అగును.

**సంబద్ధ సంగతులను విశదీకరించుటకు లేక ప్రవేశపెట్టుటకు ఆవశ్యకములైన సంగతులు.**

ఉదాహరణములు

(ఏ) ఒకానొక దస్తావేజు 'ఏ' యొక్క వీలునామాయేనా అనునది ప్రశ్న.

అటులని చెప్పబడిన ఆ వీలునామా తేదీన 'ఏ'కి గల ఆస్తి యొక్కయు అతని కుటుంబము యొక్కయు పరిస్థితులు సంబద్ధములైన సంగతులు కావచ్చును.

(బీ) 'ఏ' కు అప్రతిష్ఠకరమైన ప్రవర్తనను ఆపాదించు నిందా లేఖన విషయమున 'బీ' పై 'ఏ' దావా వేయును; నిందా లేఖనమని చెప్పబడిన ఆ విషయము సత్యమేనని 'బీ' ఉద్ఘాటించును.

నిందాలేఖన ప్రచురణ కాలమున పక్షకారుల స్థితిగతులు, సంబంధములు, వివాదాంశములైన సంగతులను ప్రవేశ పెట్టునవిగా సంబద్ధములైన సంగతులు కావచ్చును.

అట్లు చెప్పబడిన నిందా లేఖనముతో సంబంధము లేని విషయమును గూర్చి 'ఏ' 'బీ' ల మధ్య గల వివాదము యొక్క వివరములు అసంబద్ధములు, కాని, 'ఏ' 'బీ' ల మధ్య వివాదము ఉండెను అను సంగతి, అది వారికిగల సంబంధములపై ప్రభావము గలదైనచో సంబద్ధము కావచ్చును.

(సీ) 'ఏ' పై ఒక నేరము మోపబడెను.

నేరము జరిగిన వెంటనే 'ఏ' తన ఇంటినుండి పరారీ అగుట వివాదాంశ సంగతులకు తరువాతిదియును వాటి ప్రభావమునకు గురియైనదియునైన ప్రవర్తనగా 8వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమైన సంగతి అగును.

అతడు ఇంటినుండి వెడలిన సమయమున అతనికి తాను పోవుచున్న స్థలములో హఠాత్తుగా అత్యావసరమైన పని తగిలి యుండుట, అతడు హఠాత్తుగా ఇంటినుండి వెడలిన సంగతిని విశదపరచు వైఖరి కలదిగా సంబద్ధమైన సంగతి అగును.

అతడు ఏ పనికై వెడలెనో ఆ వివరములు, ఆ పని హఠాత్తయినదియు, అత్యావసరమైనదియు అని చూపుటకు ఆవశ్యకమైనంత మేరకు తప్ప, సంబద్ధములు కావు.

(డీ) తనతో, 'సీ' చేసికొనిన నౌకరీ కాంట్రాక్టును భంగపరచునట్లు 'సీ' ని ప్రేరేపించినాడని 'బీ' పై 'ఏ' దావా వేయును. 'ఏ' వద్ద నౌకరీని వదలివేసినప్పుడు, 'సీ' "నాకు 'బీ' ఇంతకంటే మంచి నౌకరీని ఈయజూపినందున నేను వెళిపోవుచున్నాను" అని 'ఏ' తో చెప్పెను. ఈ కథనము వివాదాంశ సంగతిగా సంబద్ధమయినట్టి 'సీ' యొక్క ప్రవర్తనను విశదపరచునదిగా సంబద్ధమైన సంగతి అగును.

(ఈ) దొంగతనపు నేరము మోపబడిన, 'ఏ' అనునతడు దొంగిలింపబడిన ఆస్తిని 'బీ'కి ఇచ్చుటయును 'బీ' ఆ ఆస్తిని 'ఏ' భార్యకు ఇచ్చుటయును చూడబడినవి. 'బీ' ఆ ఆస్తిని అందజేయుచు "'ఏ' దీనిని నిన్ను

దాచమన్నాడు'' అని చెప్పును. 'బీ' యొక్క కథనము, ఆ వ్యవహారములో భాగమైనట్టి సంగతిని విశదపరచునదిగా సంబద్ధమైన సంగతి అగును.

(ఎఫ్) 'ఏ' దొమ్మి చేసెనని విచారణ చేయబడుచుండెను. అతడు నాయకుడుగా ఒక గుంపును నడిపించినట్లు రుజువు చేయబడినది. గుంపుయొక్క కేకలు, ఆ వ్యవహార స్వభావమును విశదపరచునవిగా సంబద్ధములగును.

ఉమ్మడి పన్నుగడనుచే గురించి కుట్రదారు చెప్పబడినవి లేక చేయబడినవి.

10. ఇద్దరు లేక అంతకెక్కువ మంది వ్యక్తులు కలసి ఒక అపరాధమును లేక ఒక చర్యాయోగ్య దోషమును చేయుటకు కుట్ర పన్నినారని తలచుటకు సహేతుకమైన ఆధారము ఉన్న ఎడల, ఆ వ్యక్తులలో ఏ ఒక్కరికైనను ఆ ఉమ్మడి ఉద్దేశము తొలుతగా కలిగిన పిమ్మట అట్టి ఉద్దేశమును గురించి వారిలో ఏ ఒక్కరిచేనైనను చెప్పబడినది, చేయబడినది, లేక వ్రాయబడినది యేదైనను అట్లు కుట్ర పన్నుచున్నట్లుగా తలచబడు వ్యక్తులలో ప్రతి ఒక్కరినిగూర్చియు, ఆ కుట్ర ఉన్నట్లు రుజువు చేయుటకును, అట్టి ఎవరేని వ్యక్తి ఆ కుట్రలో పాల్గొనెనని చూపుటకును సంబద్ధమైన సంగతి అగును.

ఉదాహరణము

భారత ప్రభుత్వముపై యుద్ధము చేయుటకై జరిగిన ఒక కుట్రలో 'ఏ' చేరినాడని విశ్వసించుటకు సహేతుకమైన ఆధారము కలదు.

ఆ కుట్ర నిమిత్తము యూరపు దేశములో 'బీ' ఆయుధములు సేకరించుట, 'సీ' అదేమాదిరి లక్ష్యమునకై కలకత్తాలో డబ్బును వసూలు చేయుట, 'డీ' ఆ కుట్రలో చేరవలసినదిగా బొంబాయిలో వ్యక్తులను ప్రేరేపించుట, 'ఈ' ఆలక్ష్యమును సమర్థించు వ్రాతలను ఆగ్రాలో ప్రచురించుట, 'ఎఫ్' కాబూల్‌లో ఉన్న 'జీ' కి 'సీ' కలకత్తాలో వసూలు చేసిన డబ్బును ఢిల్లీనుండి పంపుట, మరియు 'హెచ్' ఆ కుట్రయొక్క వృత్తాంతమునుతెలుపుచు వ్రాసిన జాబులో గల విషయములు—వీటిలో ప్రతి యొకటియు 'ఏ' కు వాటిలోని అన్నిటినీ గురించి తెలియకుండినను, వాటిని చేసిన వ్యక్తులు అతడెరుగని వారైనను, అతడు ఆకుట్రలో చేరుటకు పూర్వము లేక ఆ కుట్రనుండి విడిపోయిన తరువాత అవి జరిగినవైనప్పటికిని, ఆ కుట్ర జరిగినదని రుజువు చేయుటకును అందు 'ఏ' సహాపరాధియని రుజువు చేయుటకును కూడ, సంబద్ధములైన సంగతులగును.

అన్యథాసంబద్ధములు కానివి ఎపుడు సంబద్ధ సంగతులగును.

11. అన్యథా సంబద్ధములు కాని సంగతులు,—

(1) అవి ఏదేని వివాదాంశ సంగతికి, లేక సంబద్ధ సంగతికి విరుద్ధముగా ఉన్నచో,

(2) స్వతః గాని ఇతర సంగతులతో కలసిగాని అవి ఏదేని వివాదాంశ సంగతి లేక సంబద్ధ సంగతిఉండుటనైనను లేకుండుటనైనను అత్యంత సంభావ్యము లేక అసంభావ్యము చేయుచో,—

సంబద్ధములైన సంగతులు అగును.

ఉదాహరణములు

(ఏ) 'ఏ' ఒకానొక దినమున కలకత్తాలో ఒక నేరమును చేసెనా అనునది ప్రశ్న.

'ఏ' ఆ దినమున లాహోరు లో ఉండుట సంబద్ధమైన సంగతి అగును.

ఆ నేరము చేయబడినప్పుడు దాదాపు ఆ సమయములో 'ఏ' ఆ నేరము జరిగిన స్థలమునకు సుదూరమున ఉండుట, అతడు ఆ నేరమును అచటి నుండి చేయుట అసాధ్యము గాకున్నను అత్యంత అసంభావ్యమగునపుడు, సంబద్ధ సంగతి అగును.

(బీ) 'ఏ' ఒక నేరము చేసెనా అనునది ప్రశ్న.

పరిస్థితులను బట్టి ఆ నేరము తప్పక 'ఏ', 'బీ', 'సీ', 'డీ' లలో ఒకరు చేసి యుండవలెను. ఆ నేరమును చేయ ఇతరులెవరికినివీలులేదనియు, దానిని 'బీ', 'సీ' లేక 'డీ' చేయలేదనియు చూపు ప్రతి సంగతియు సంబద్ధ సంగతి అగును.

నష్టపరిహారముకై వేసిన దావాలలో, మొత్తమును నిర్ధారణ చేయుటకు న్యాయస్థానమునకు తోడ్పడ గల సంగతులు సంబద్ధములు.

12. నష్టపరిహారము కోరబడిన దావాలలో ఇప్పించవలసియుండు నష్టపరిహారపు మొత్తమును నిర్ధారణ చేయుటకు న్యాయస్థానమునకు తోడ్పడు ఏ సంగతి అయినను సంబద్ధమైనదగును.

హక్కు లేకఆచారము ప్రశ్నగతమైనపుడు సంబద్ధమైన సంగతులు

13. ఏదేని హక్కు లేక ఆచారము ఉన్నదా అనునది ప్రశ్నగతమైనచో, ఈ క్రింది సంగతులు, అనగా,

(ఏ) ప్రశ్నగత హక్కు లేక ఆచారము ఏ వ్యవహారము వలన ఏర్పడెనో, క్లెయిము చేయబడెనో, మార్పు చేయబడెనో, గుర్తింపబడెనో, ఉన్నదనిగాని లేదనిగాని చెప్పబడెనో, లేక ఏ వ్యవహారము దాని ఉనికికి విరుద్ధముగా ఉన్నదో ఆ వ్యవహారము ఏదైనను,

(బీ) ఆ హక్కు లేక ఆచారము ఏయే సందర్భములందు క్లెయిము చేయబడెనో, గుర్తింపబడెనో, లేక వినియోగింపబడెనో లేక ఏయే సందర్భములందు దాని వినియోగము వివాదగ్రస్తమాయెనో, ఉన్నదని చెప్పబడెనో, లేక అనుసరింపబడకుండెనో ఆ ప్రత్యేక సందర్భములు ఏవైనను,

సంబద్ధములైన సంగతులగును.

## ఉదాహరణము

ఒక మత్స్య క్షేత్రము పై 'ఏ' కు హక్కు ఉన్నదా అనునది ప్రశ్న.

'ఏ' పూర్వీకులకు ఆ మత్స్య క్షేత్రమును ప్రదత్తము చేసిన పత్రము, 'ఏ' తండ్రి ఆ మత్స్య క్షేత్రముపైన పెట్టిన తాకట్టు. తరువాత ఆ తాకట్టుకు విరుద్ధముగా 'ఏ' తండ్రిచే ఆ మత్స్య క్షేత్ర ప్రదానము, 'ఏ' తండ్రి ఆ హక్కును వినియోగించినట్టి లేక 'ఏ' యొక్క ఇరుగుపొరుగువారు ఆ హక్కు యొక్క వినియోగము ఆపుచేసినట్టి ప్రత్యేక సందర్భములు, సంబద్ధములైన సంగతులు అగును.

మానసిక లేక శారీరక స్థితియొక్క లేక శారీరక అనుభూతి యొక్క ఉనికిని తెలుపు సంగతులు.

14. ఎవరేని ఒక ప్రత్యేక వ్యక్తిపట్ల ఉద్దేశము, ఎరుక, సద్భావము, నిర్లక్ష్యము, దుడుకుతనము, వైమనస్యము లేక సౌమనస్యము మొదలగు ఏదేని మానసిక స్థితి ఉన్నట్లు తెలుపు సంగతులుగాని, ఏదేని శారీరక స్థితి లేక శారీరక అనుభూతి ఉన్నట్లు తెలుపు సంగతులుగాని, అట్టి మానసిక లేక శారీరక స్థితి లేక శారీరక అనుభూతి ఉన్నదా యనునది వివాదాంశమైనను సంబద్ధాంశమైనను అయినపుడు, సంబద్ధములైన సంగతులు అగును.

విశదీకరణము 1—. సంబద్ధమగు మానసిక స్థితి ఉన్నట్లు తెలుపునదిగా సంబద్ధమైనదగు సంగతి అట్టి మానసిక స్థితి, సాధారణముగా ఉన్నదనిగాక, ప్రశ్నగతమైన ప్రత్యేక విషయ సంబంధమున ఉన్నదని తెలుపవలెను.

విశదీకరణము 2 —అయితే ఏదేని అపరాధము మోపబడిన వ్యక్తి విచారణలో, ఆ నిందితునిచే లోగడ ఒక అపరాధము చేయబడుట, ఈ పరిచ్ఛేద భావములో సంబద్ధమైనదైన యెడల, అట్టి వ్యక్తి దోషియను పూర్వ నిర్ణయము కూడ సంబద్ధమైన సంగతి అగును.

## ఉదాహరణములు

(ఏ) దొంగిలింపబడిన సరుకులను అవి దొంగిలింపబడినవని తెలిసియు, తీసికొనెనని 'ఏ' పై నేరము మోపబడినది.

దొంగిలింపబడిన ఒక వస్తువు అతని స్వాధీనములో గలదని రుజువు చేయబడినది. దొంగిలింపబడిన అనేక ఇతర వస్తువులు అదే సమయమున అతని స్వాధీనములో ఉండెనను సంగతి, తన స్వాధీనములో ఉన్న ప్రతివస్తువునుక అన్ని వస్తువులును దొంగిలింపబడినవేనని అతనికి తెలిసియున్నట్లు చూపు వైఖరి కలదగుటచే సంబద్ధమైన సంగతి అగును.

(బీ) నకిలీ నాణెమును అది నకిలీ నాణెమని తెలిసియుండియు మరొక వ్యక్తికి కపటముగా ఇచ్చెనను నేరము 'ఏ' పై మోపబడినది.

ఆ నాణెమును ఇచ్చినపుడు అనేక ఇతర నకిలీ నాణెములు "ఏ" స్వాధీనములో ఉండెనను సంగతి సంబద్ధమైనదగును.

అంతకు పూర్వము మరొక వ్యక్తికి నకిలీ నాణెమును, అది నకిలీ నాణెమని తెలిసి యుండియు, సిసలైన నాణెముగా ఇచ్చి దోషిగా నిర్ణీతుడాయెననునది సంబద్ధమైన సంగతి అగును.

(సీ) 'బీ' యొక్క కుక్క భీకరమైనదని 'బీ' ఎరిగి యుండెననియు ఆ కుక్కచే తనకు హాని కలిగించెననియు 'బీ' పై 'ఏ' దావా వేయును.

లోగడ ఆ కుక్క 'ఎక్స్','వై' మరియు 'జడ్' అనువారిని కరచి యుండుట, వారు 'బీ' కి ఫిర్యాదులు చేసియుండుట సంబద్ధములైన సంగతులు.

(డీ) ఒక వినిమయపత్ర స్వీకర్తయైన 'ఏ' పేయీ యొక్క పేరు కల్పితమైనదని ఎరిగి యుండెనా అనునది ప్రశ్న.

అదే రీతిగా వ్రాయబడిన ఇతర వినిమయ పత్రములను, అందలి పేయీ వాప విక వ్యక్తి అయి యుండినచో వాటిని అతడు 'ఏ' కు పంపగలిగి యుండుటకు పూర్వమే 'ఏ' వాటిని స్వీకరించి యుండుట పేయీ కల్పిత వ్యక్తి యని 'ఏ' ఎరిగి యున్నట్లు తెలియజేయునదిగా సంబద్ధమైన సంగతి అగును.

(ఈ) 'బీ' కి అపఖ్యాతి కలిగించు ఉద్దేశముతో నిందారోపణమును ప్రచురించుటద్వారా 'బీ' కి పరువు నష్టము కలిగించెనని 'ఏ' పై నేరము మోపబడినది.

'బీ' పట్ల 'ఏ'కు గల వైమనస్యమును నిరూపించు ప్రచురణలు 'బీ' ని గురించి 'ఏ' అంతకు పూర్వము చేసియుండుట, ప్రశ్నగతమైన ఆ ప్రత్యేక ప్రచురణద్వారా 'బీ' కి అపఖ్యాతి కలుగజేయుట 'ఏ' యొక్క ఉద్దేశమని రుజువు చేయునదిగా సంబద్ధమైన సంగతి అగును.

'ఏ' 'బీ' ల మధ్య అంతకు పూర్వము ఎట్టి కలహము లేకుండుట, ఫిర్యాదుకు దారితీసిన విషయమును 'ఏ' తాను వినినదానిని వినినట్లే ప్రచురించియుండుట, 'బీ' కి అపఖ్యాతి కలుగజేయు ఉద్దేశము 'ఏ' కు లేనట్లు నిరూపించు నవిగా సంబద్ధములైన సంగతులు అగును.

(ఎఫ్) దివాలాదారైన 'సీ' ఆర్థిక పరపతి గలవాడని 'ఏ' కపటముగా 'బీ'తో చెప్పెననియు అందువలన తాను 'సీ' ని నమ్మి నష్టమునకు గురి అయితిననియు 'బీ', 'ఏ' పై దావా వేయును.

'సీ' ఆర్థిక పరపతి గలవాడని 'ఏ' చెప్పినప్పుడు 'సీ' యొక్క ఇరుగు పొరుగు వారును, అతనితో వ్యవహరించు వ్యక్తులును అతడు ఆర్థిక పరపతి కలవాడేనని భావించి యుండుట, 'ఏ' చెప్పినది సద్భావముతోనే చెప్పెనని తెలుపునదిగా, సంబద్ధమైన సంగతి అగును.

(జీ) 'ఏ' యొక్క ఇంటి విషయమున 'సీ' అను కాంట్రాక్టరు యొక్క ఉత్తరువు ప్రకారము 'బీ' తాను చేసిన పనికి మూల్యము కొరకు 'ఏ' పై దావా వేయును.

'బీ' తన కాంట్రాక్టును 'సీ' తో చేసికొనెననునది 'ఏ' యొక్క ఉత్తరవాదము.

ప్రసక్తిలో నున్న పనికై 'ఏ' డబ్బును 'సీ' కి ఇచ్చియుండుట, 'ఏ' యొక్క ఏజంటుగా కాక 'సీ' తన సొంత బాపతుననే 'బీ' తో కాంట్రాక్టు చేసికొనుటకు 'సీ' కి వీలుపడునట్లు ప్రసక్తిలో యున్న పనియొక్క నిర్వహణమును సద్భావముతో 'సీ' కి 'ఏ' అప్పగించెనని రుజువు చేయునదిగా సంబద్ధమైన సంగతి అగును.

(హెచ్) తనకు దొరికిన ఆస్తిని నిజాయితీ లేకుండా దుర్వినియోగము చేసెనని 'ఏ' పై నేరము మోపబడినది. ఆ ఆస్తిని అతడు వినియోగించుకొనినపుడు దాని నిజమైన సొంతదారు దొరకడని సద్భావ పూర్వకముగా అతడు విశ్వసించెనా అనునది ప్రశ్న.

'ఏ' ఉండుచోట ఆ ఆస్తి పోవుటను గూర్చి బహిరంగ ప్రకటన జరుగుట, నిజమైన సొంతదార దొరకడని సద్భావ పూర్వకముగా 'ఏ' విశ్వసింపలేదని తెలియజేయునదిగా, సంబద్ధమైన సంగతి అగును.

ఆ ఆస్తి పోయినట్లు తెలిసి, దానికై తప్పుడు క్లెయిము పెట్టుటకు 'సీ' ఆ ప్రకటనను కపటముగా చేసినాడని 'ఏ' ఎరిగియుండుట లేక అట్లు విశ్వసించుటకు అతనికి కారణము ఉండుట, ఆ ప్రకటనను గురించి 'ఏ' ఎరిగి యుండినను 'ఏ'కు సద్భావము ఉండుటను నిజముకానట్లు రుజువు చేయులేదని తెలుపునదిగా సంబద్ధమైన సంగతి అగును.

(ఐ) 'బీ' ని చంపవలెనను ఉద్దేశముతో అతనిపై తుపాకీ కాల్చెనని 'ఏ' పై ఆరోపణగలదు. 'ఏ' యొక్క ఉద్దేశమును తెలియజేయుటకై, లోగడ 'బీ' పై 'ఏ' తుపాకీ కాల్చెనని రుజువు చేయవచ్చును.

(జే) 'బీ' కి బెదిరింపు జాబులు పంపినాడని 'ఏ' పై ఆరోపణ గలదు. లోగడ, 'ఏ' చే 'బీ' కి పంపబడిన బెదిరింపు జాబులను, ఆ జాబుల ఉద్దేశమును తెలియజేయునవిగా, రుజువు చేయవచ్చును.

(కే) 'ఏ' తన భార్యయైన 'బీ' పట్ల క్రూరముగా వ్యవహరించెనా అనునది ప్రశ్న.

అటుల చెప్పబడిన క్రూరతకు కొంచెము ముందు లేక తరువాత, ఒండొరులు వెలిబుచ్చుకొనిన వారి భావములు సంబద్ధము లైన సంగతులు అగును.

(ఎల్) 'ఏ' యొక్క మరణమునకు విషప్రయోగము కారణమా అనునది ప్రశ్న.

అస్వస్థుడుగా ఉన్న కాలములో 'ఏ' తన అనారోగ్య లక్షణములను గూర్చి చేసిన కథనములు సంబద్ధములైన సంగతులు అగును.

(ఎమ్) 'ఏ' తన జీవితమును భీమా చేసినపుడు అతని ఆరోగ్య స్థితి ఎట్లుండెను అనునది ప్రశ్న

ప్రసక్తిలో గల సమయమున లేక తత్సమీప కాలమున తన ఆరోగ్య స్థితిని గూర్చి 'ఏ' చేసిన కథనములు సంబద్ధములైన సంగతులు అగును.

(ఎన్) ఉపయోగించుటకు అమువుగాని ఒక బండిని 'ఏ'కి 'బీ' అద్దెకు ఇచ్చి తద్వారా 'ఏ' కి హాని కలిగించినట్టి నిర్లక్ష్యమునకై 'బీ' పై 'ఏ' దావా వేయును.

ఆ బండియందలి ప్రత్యేకమైన లోపము ఇతర సందర్భములలో 'బీ' దృష్టికి తేబడినదనునది సంబద్ధమైన సంగతి అగును.

తాను అద్దెకు ఇచ్చు బండ్ల విషయములో 'బీ' పరిపాటిగా నిర్లక్ష్యము చేయుచుండెను అనునది సంబద్ధమైన సంగతి కాదు.

(ఓ) ఉద్దేశ పూర్వకముగా తుపాకితో కాల్చి చంపివేయుటద్వారా 'బీ' ని హత్య చేసెనని 'ఏ' విచారణ చేయబడుచున్నాడు.

'ఏ' ఇతర సందర్భములలో 'బీ'పై తుపాకితో కాల్చి యుండుట బీ'ని కాల్చవలెనను అతని ఉద్దేశమును తెలియజేయునదిగా సంబద్ధమైన సంగతి అగును.

జనులను హత్య చేయు ఉద్దేశముతో వారిపై తుపాకి కాల్చుచుండు అలవాటు 'ఏ'కు ఉండుట సంబద్ధమైన సంగతి కాదు.

(పీ) ఒక నేరమును గురించి 'ఏ' విచారణ చేయబడుచున్నాడు.

ప్రత్యేకముగా ఆ నేరమును చేయు ఉద్దేశమును సూచించుచు అతడు చెప్పినది సంబద్ధమైన సంగతి అగును.

అటువంటి నేరములను చేయు సాధారణ చిత్తవృత్తిని సూచించుచు అతడు చెప్పినది సంబద్ధమైన సంగతి కాదు.

15. ఒక కార్యము యాదృచ్ఛికమా లేక ఉద్దేశ పూర్వకమా లేక ఒక ప్రత్యేకమైన ఎరుకతోగాని ఉద్దేశముతో గాని చేయబడినదా అను ప్రశ్న ఉత్పన్నమైనపుడు, ఆ కార్యమును చేయు వ్యక్తికి ప్రతియొకదానితో సంబంధము గల సాదృశ్య సంఘటనల పరంపరలో అట్టి కార్యము భాగముగా ఉన్నదను సంగతి సంబద్ధమైనదగును.

కార్యము యాదృచ్ఛికమా, ఉద్దేశ పూర్వకమా అను ప్రశ్నకు సంబంధించిన సంగతులు.

ఉదాహరణములు

(ఏ) భీమా చేసిన తన యింటిని భీమా డబ్బును పొందుటకై తగులబెట్టెనను నేరము 'ఏ' పై మోపబడినది.

'ఏ' వరుసగా అనేక ఇండ్లలో నివసించెను, అట్టి ప్రతి ఇంటిని అతడు భీమా చేయించెను, అట్టి ప్రతి ఇంటిలో అగ్ని ప్రమాదము సంభవించెను; మరియు అతడు ఒక్కొక్క అగ్ని ప్రమాదము తరువాత భీమా కార్యాలయములో భీమా డబ్బును తీసికొనెను, అను సంగతులు ఆ అగ్ని ప్రమాదములు యాదృచ్ఛికముగా సంభవించలేదని తెలియజేయు వైఖరి కలవిగా సంబద్ధములు అగును.

(బీ) 'బీ' తనయొక్క ఋణస్థుల నుండి డబ్బు వసూలు చేయుటకు 'ఏ'ని నియోగించినాడు. వసూలయిన మొత్తములను చూపుచూ పద్దులను ఒక పుస్తకములో నమోదు చేయుట, 'ఏ' యొక్క కర్తవ్యము. ఒకానొక సందర్భములో నిజముగా తాను వసూలు చేసిన దానికంటే తక్కువ మొత్తమును వసూలు చేసినట్లు అతడు నమోదు చేయును.

ఈ తప్పుడు నమోదు యాదృచ్ఛికమైనదా ఉద్దేశపూర్వకమైనదా అనునది ప్రశ్న.

అదే పుస్తకములో 'ఏ' చేసిన ఇతర నమోదులు తప్పుడుగా ఉండుటయు అట్టి ప్రతి సందర్భములోను ఆ తప్పుడు నమోదు 'ఏ' కు లాభదాయకముగా ఉండుటయు సంబద్ధములైన సంగతులు.

(సీ) ఒక నకిలీ రూపాయను 'బీ' కి కపటముతో ఇచ్చెనని 'ఏ' పై నేరము మోపబడినది.

ఆ రూపాయను ఇచ్చుట యాదృచ్ఛికమైనదా అనునది ప్రశ్న.

'బీ' కి ఇచ్చుటకుముందే లేక వెనువెంటనే 'ఏ' నకిలీ రూపాయలను 'సీ', 'డీ' లకు, 'ఈ' కి ఇచ్చి యుండుట 'బీ' కి ఇచ్చుట యాదృచ్ఛికము కాదని తెలియజేయునదిగా, సంబద్ధమైన సంగతి అగును.

16. ఒకానొక కార్యము చేయబడినదా అను ప్రశ్న ఉత్పన్నమైనపుడు, ఏవ్యవహారసరళి ననుసరించి స్వభావత: ఆకార్యముచేయబడి యుండెడిదో అట్టి ఏదేని వ్యవహార సరళి ఉండియుండుట సంబద్ధమైన సంగతి యగును.

వ్యవహార సరళి యుండుట ఎప్పుడు సంబద్ధమగును.

ఉదాహరణములు

(ఏ) ఒకానొకజాబు పంపబడినదా అనునది ప్రశ్న.

మామూలు వ్యవహారసరళి ప్రకారము ఒకానొకచోట ఉంచబడు జాబులన్నియు తపాలాకు పంపబడుననునదియు, జాబు ఆ చోటనే ఉంచబడినదనునదియు, సంబద్ధములైన సంగతులగును.

(బీ) ఒకానొక జాబు 'ఏ' కు చేరినదా అనునది ప్రశ్న. అది మామూలు సరళిలో తపాలా పెట్టెలో వేయబడినదను నదియు, చిరునామా తెలియరాని జాబుల కార్యాలయము ద్వారా వాపసు రాలేదనునదియు, సంబద్ధములైన సంగతులగును.

ఒప్పుకోళ్ళు.

ఒప్పుకోలుకు నిర్వచనము.

17. ఒప్పుకోలు అనగా ఏదేని వివాదాంశసంగతిని లేక సంబద్ధసంగతిని గురించి ఏదేని ఊహను సూచించునదై, ఇందు ఇటుపిమ్మట పేర్కొనబడినట్టి వ్యక్తులలో ఎవరిచేనైనను అట్లు పేర్కొనబడినట్టి పరిస్థితులలో చేయబడిన వాగ్రూపమైన లేక దస్తావేజీ రూపమైన కథనము.

చర్యా పక్షకారునిచే లేక అతని ఏజెంటుచే, ఒప్పుకోలు.

18. చర్యాపక్షకారునిచేగాని, అట్టి ఎవరేని పక్షకారుని నుండి అభివ్యక్తముగ లేక గర్భితముగ అందుకు ప్రాధికారము పొందినట్లు ఆ కేసు పరిస్థితులను బట్టి న్యాయస్థానము తలచునట్టి అతని ఏజెంటుచేగాని, చేయబడిన కథనములు ఒప్పుకోళ్ళు అగును.

ప్రాతినిధిక ప్రతిపత్తితో, దావాకక్షిదారునిచే.

ప్రాతినిధిక ప్రతిపత్తినిబట్టి దావాను తాము వేసినట్టి లేక దావా తమపై వేయబడినట్టి దావా పక్షకారులచే చేయబడిన కథనములు, వాటిని చేసినప్పుడు ఆ పక్షకారునకు ఆ ప్రాతినిధిక ప్రతిపత్తియుండియున్ననే తప్ప, ఒప్పుకోళ్ళు కావు.

విషయ వస్తువునందు హితబద్ధుడైన పక్షకారునిచే.

(1) చర్యా విషయవస్తువులో ఏదేని స్వామిత్వ లేక ధనసంబంధ హితమును కలిగియుండి అట్లు హితబద్ధ ప్రతిపత్తిగల వ్యక్తులుగా ఆ కథనము చేయు వ్యక్తులచే, లేక

హితమును సంక్రమింప జేసిన వ్యక్తులచే.

(2) దావా పక్షకారులకు ఆ దావా విషయవస్తువు నందు హితమును సంక్రమింపజేసిన వ్యక్తులచే,

చేయబడిన కథనములు, ఆ వ్యక్తులయొక్క హితము కొనసాగుచున్నప్పుడు చేయబడినచో ఒప్పుకోళ్ళు అగును.

దావా పక్షకారునకు వ్యతిరేకముగా ఏ వ్యక్తుల యొక్క స్థితిని రుజువుపరచవలెనో వారిచే ఒప్పుకోళ్ళు.

19. ఏ వ్యక్తులస్థితిని లేక బాధ్యతను దావాయందలి పక్షకారులలో ఎవరికైనను వ్యతిరేకముగా రుజువుపరచుట ఆవశ్యకమైఉండునో, అట్టివ్యక్తులచే చేయబడిన కథనములు, వారిచే వేయబడిన దావాలోగాని, వారిపై తేబడిన దావాలో గాని అట్టి స్థితికి లేక బాధ్యతకు సంబంధించి వారికి వ్యతిరేకముగా సంబద్ధమయ్యేడివగుచో మరియు అవి వాటిని చేయువ్యక్తులు అట్టి స్థితియందుండగా లేక అట్టి బాధ్యతకు లోనైయుండగా చేయబడినవైనచో, ఒప్పుకోళ్ళు అగును.

ఉదాహరణములు

'బీ' తరపున అద్దెలు వసూలుచేయు బాధ్యతను 'ఏ'వహించును.

'సీ' నుండి 'బీ'కి రావలసిన అద్దెను వసూలు చేయనందుకు 'ఏ' పై 'బీ' దావావేయును.

'బీ'కి 'సీ' అద్దె బాకీలేదని 'ఏ' అనును. తాను 'బీ' కి అద్దె బాకీ యుండినట్లు 'సీ' చే చేయబడిన కథనము ఒప్పుకోలు అయి 'బీ' కి 'సీ' అద్దెబాకీలేదని'ఏ'అన్నచో 'ఏ' కు వ్యతిరేకముగా సంబద్ధమైన సంగతి అగును.

దావా పక్షకారుడు అభివ్యక్తముగా నిర్దేశించు వ్యక్తులచే ఒప్పుకోళ్ళు.

20. ఒక వివాదగ్రస్త విషయమును గురించిన సమాచారమును తెలియజేయుటకు దావా పక్షకారుడు అభివ్యక్తముగా నిర్దేశించు వ్యక్తులు చేయు కథనములు ఒప్పుకోళ్ళు అగును.

ఉదాహరణములు

'బీ'కి 'ఏ' విక్రయించిన గుర్రము జబ్బులేనిదేనా అనునది ప్రశ్న.

'బీ' తో 'ఏ':"వెళ్లి 'సీ' ని అడుగుము, దానిని గురించి 'సీ'కి అంతా తెలియును," అనును. 'సీ' యొక్క కథనము ఒప్పుకోలు అగును.

21. ఒప్పుకోళ్ళు, సంబద్ధములగుసు; మరియు వాటిని చేయు వ్యక్తికి లేక అతని హితప్రతినిధికి వ్యతిరేకముగా వాటిని రుజువు చేయవచ్చును, కాని వాటిని ఈ క్రింది సందర్భములలో తప్ప, వాటిని చేసిన వ్యక్తి గాని అతని తరపున గాని, అతని హితప్రతినిధి గాని రుజువు చేయరాదు :—

ఒప్పుకోళ్లను చేయు వ్యక్తులకు వ్యతిరేకముగా మరియు వారిచే లేక వారితరపున వాటిని రుజువుచేయుట.

(1) ఒప్పుకోలు స్వభావమునుబట్టి, దానిని చేసిన వ్యక్తి మరణించియుండినచో అన్య వ్యక్తుల మధ్య 32వ పరిచ్ఛేదము క్రింద అది సంబద్ధమై యుండెడిదైనప్పుడు, ఆ ఒప్పుకోలును దానిని చేసిన వ్యక్తిగాని అతని తరపునగాని రుజువు చేయవచ్చును.

(2) ఒప్పుకోలు, సంబద్ధమైనదిగా లేక వివాదాంశముగా ఉన్న ఏదేని మానసిక లేక శారీరక స్థితిని గూర్చిన కథనమైనదిగా ఉండి ఆ కథనము అట్టి మానసిక లేక శారీరక స్థితి ఉన్న సమయమున లేక తత్సమీపకాలమునచేయు బడినదై ప్రవర్తనను బట్టి అబద్ధమగుటకు ఆస్కారము లేనిదైనపుడు, ఆ ఒప్పుకోలును చేసిన వ్యక్తి గాని అతని తరపున గాని రుజువు చేయవచ్చును.

(3) ఒప్పుకోలు, ఒక ఒప్పుకోలుగా గాక అన్యథా సంబద్ధమైన దైనచో, ఆ ఒప్పుకోలు దానిని చేసిన వ్యక్తిచేగాని అతని తరపునగాని రుజువు చేయబడవచ్చును.

## ఉదాహరణములు

(ఏ) ఒకానొక పత్రము కూట రచితమా కాదా అనునది 'ఏ', 'బీ' ల మధ్య గల ప్రశ్న. 'ఏ' అది కూట రచితము కాదనియు 'బీ' అది కూట రచితమనియు ధ్రువముగా చెప్పుదురు.

పత్రము కూట రచితము కాదని 'బీ' చేసిన కథనమును 'ఏ' రుజువు చేయవచ్చును, మరియు పత్రము కూట రచితమని 'ఏ' చేసిన కథనమును 'బీ' రుజువు చేయవచ్చును. కాని పత్రము కూట రచితము కాదని 'ఏ' తాను చేసిన కథనమును తానే రుజువు చేయరాదు; మరియు పత్రము కూట రచితమని 'బీ' తాను చేసిన కథనమును తానే రుజువు చేయరాదు.

(బీ) ఒక నౌక యొక్క కెప్టెను అయిన 'ఏ' ఆ నౌకాభంగము విషయమున విచారణ చేయబడుచుండెను.

సరియైన మార్గమునుండి నౌక మళ్ళింపబడిన దనుటకు సాక్ష్యము ఈయబడినది.

మామూలు వ్యవహార సరళిలో తనచే ఉంచబడి దినదినము తనచే వ్రాసికొనబడినవనే గమనికలను జూపుచు ఆ నౌకను సరియైన మార్గము నుండి మరలించలేదని తెలియజేయునట్టి పుస్తకమును 'ఏ' దాఖలు చేయును. 'ఏ' గనుక మరణించి యుండినచో, 32వ పరిచ్ఛేదపు ఖండము (2) క్రింద అన్య వ్యక్తుల మధ్య ఈ కథనములు స్వీకార యోగ్యమై యుండెడివి, అందుచే అతడు వాటిని రుజువు చేయవచ్చును.

(సీ) కలకత్తాలో 'ఏ' ఒక నేరముజేసెనని అతనిపై నేరము మోపబడినది.

తనచే అదే దినమున లాహోరునందు వ్రాయబడి, తేదీ వేయబడి ఆ దినపు లాహోరు తపాలా ముద్రగలిగిన ఒక జాబును అతడు దాఖలు చేయును.

ఆ జాబు యొక్క తేదీలోని కథనము, 'ఏ' గనుక మరణించి యుండినచో 32వ పరిచ్ఛేదపు ఖండము (2) క్రింద స్వీకార యోగ్యమై యుండెడిది. అందుచే అది స్వీకార యోగ్యమగును.

(డీ) దొంగిలింపబడిన సరుకులను దొంగిలింపబడినవని ఎరిగియుండియు తీసికొనెనని 'ఏ' పై నేరము మోపబడినది.

వాటి విలువకంటె తక్కువకు వాటిని విక్రయించుటకు నిరాకరించితినని అతడు రుజువు చేయగోరును.

ఈ కథనములు ఒప్పుకోళ్ళే అయినప్పటికిని, వివాదాంశ సంగతుల ప్రభావమునకు గురియైన ప్రవర్తనను అవి విశదీకరించునవిగా ఉన్నవి. అందుచే 'ఏ' వాటిని రుజువు చేయవచ్చును.

(ఈ) నకిలీ నాణెమని తెలిసియు నకిలీ నాణెమును, కపటముగా తన స్వాధీనమునందు ఉంచుకొనెనని 'ఏ' పై నేరము మోపబడినది.

అది నకిలీ నాణెమా అని తాను సందేహించి, ఒక నిపుణునిచే పరీక్షింపజేసితిననియు, ఆ నిపుణుడు దానిని పరీక్షించి అది నకిలీ నాణెము కాదని తనకు చెప్పెననియు, అతడు రుజువు చేయగోరును.

పై కడపటి ఉదాహరణములో చెప్పబడిన కారణములను బట్టి 'ఏ' ఈ సంగతులను రుజువు చేయవచ్చును.

దస్తావేజులోని విషయములనుగూర్చి వాగ్రూపమైన ఒప్పుకోళ్లు ఎప్పుడు సంబద్ధములు.

22. దస్తావేజులోని విషయములనుగూర్చి వాగ్రూపమైన ఒప్పుకోళ్లను రుజువు చేయ పూనుకొను పక్షకారుడు ఇందు ఇటు పిమ్మటగల నియమముల క్రింద అట్టి దస్తావేజులోని విషయములకు ద్వితీయక సాక్ష్యమును ఇచ్చుటకు తనకు హక్కు కలదని చూపిననేతప్ప మరియు అంతవరకు, లేక దాఖలు చేయబడిన దస్తావేజు కూట రచితమా కాదా అనునది ప్రశ్నగతమైననే తప్ప, ఆ వాగ్రూపమైన ఒప్పుకోళ్లు సంబద్ధములు కావు.

సివిలు కేసులలో ఒప్పుకోళ్లు ఎప్పుడు సంబద్ధములు.

23. ఒక ఒప్పుకోలు, దానిని గూర్చి సాక్ష్యము ఈయకూడదను అభివ్యక్తమైన షరతుపైగాని, దానిని గూర్చి సాక్ష్యము ఈయకూడదని పక్షకారులు పరస్పరము అంగీకరించినట్లు న్యాయస్థానము ఊహించదగిన పరిస్థితులలో గాని, చేయబడినచో, సివిలు కేసులలో ఆ ఒప్పుకోలు సంబద్ధమైనది కాదు.

విశదీకరణము:— ఈ పరిచ్ఛేదము లోని దేదియు ఎవరేని బారిస్టరును, ప్లీడరును, అటార్నీని లేక వకీలును, అతడు 126వ పరిచ్ఛేదము క్రింద తప్పనిసరిగా సాక్ష్యము ఈయవలసిన ఏదేని విషయమును గూర్చి సాక్ష్యము ఇచ్చుటనుండి తప్పుకొననిచ్చునదిగ భావింపబడరాదు.

ప్రేరేపణ, బెదరింపు లేక వాగ్దానము వలన చేయబడిన నేరపు ఒప్పుకోలు ఎప్పుడు క్రిమినలు చర్యలో అసంబద్ధము.

24. నేరము మోపబడిన వ్యక్తిపైగల చర్యలకు సంబంధించి ఐహికరూపమైన ఏదేని ఆనుకూల్యమును పొందవచ్చుననిగాని ఏదేని కీడును తప్పించుకొనవచ్చుననిగాని తాను సహేతుకముగా భావించుటకు ఆధారములు గలవని నేరము మోపబడిన వ్యక్తికి తోచియుండవచ్చునని న్యాయస్థానము అభిప్రాయ పడునంత ప్రబలమైన ప్రేరేపణ, బెదిరింపు లేక వాగ్దానము ప్రాధికారము గల వ్యక్తి నేరారోపణ విషయమున చేసినందున నేరము మోపబడిన వ్యక్తి నేరపు ఒప్పుకోలును చేసెనని న్యాయస్థానమునకు తోచినచో, ఆ నేరపు ఒప్పుకోలు క్రిమినలు చర్యలో అసంబద్ధమైనదగును.

పోలీసు అధికారికి చేసిననేరపు ఒప్పుకోలును రుజువు చేయరాదు.

25. పోలీసు అధికారికి చేసిన ఏ నేరపు ఒప్పుకోలునైనను ఏదేని అపరాధము మోపబడిన వ్యక్తికి వ్యతిరేకముగ రుజువు చేయరాదు.

నిందితుడు పోలీసు అభిరక్షయందున్నప్పుడు చేసిన నేరపు ఒప్పుకోలును అతనికి వ్యతిరేకముగా రుజువు చేయరాదు.

26. పోలీసు అధికారి యొక్క అభిరక్షయందున్నపుడు ఏ వ్యక్తియైనను చేసిన ఏ నేరపు ఒప్పుకోలునైనను, ఒక మేజిస్ట్రేటు యొక్క సన్నిహిత సమక్షమున చేయబడిననేతప్ప, అట్టి వ్యక్తికి వ్యతిరేకముగ రుజువు చేయరాదు.

విశదీకరణము:— ఫోర్టు సెంటు జార్జి ప్రెసిడెన్సీలోగాని మరొకచోటగాని, మేజిస్ట్రేటు కృత్యములను నిర్వహించుచున్న గ్రామపెద్ద, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1882 క్రింది మేజిస్ట్రేటు అధికారములను వినియోగించుచున్న మేజిస్ట్రేటు అయిననేతప్ప, ఈ పరిచ్ఛేదములోని "మేజిస్ట్రేటు" అను పద పరిధియందు చేరడు.

నిందితుని నుండి పొందిన సమాచారములో ఎంత భాగమును రుజువు చేయవచ్చును.

27. అయితే, ఏదేని అపరాధము మోపబడి పోలీసు అధికారి యొక్క అభిరక్షయందున్నట్టి వ్యక్తి తెల్పిన సమాచార పరిణామముగా ఏదేని సంగతిని కనుగొన్నట్లు సాక్ష్యము ఈయబడినపుడు అట్లు కనుగొనబడిన సంగతికి సుస్పష్టముగ సంబంధించినంతమేరకు అట్టి సమాచారమును, అది నేరపు ఒప్పుకోలు అయినను కాకున్నను, రుజువు చేయవచ్చును.

ప్రేరేపణ, బెదరింపు లేక వాగ్దానముద్వారా కలిగిన మనోభావము తొలగిన పిమ్మట చేయబడిన నేరపు ఒప్పుకోలు సంబద్ధము.

28. 24వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడినట్టి నేరపు ఒప్పుకోలు, అట్టి ఏదేని ప్రేరేపణ, బెదిరింపు లేక వాగ్దానము ద్వారా కలిగింపబడిన మనోభావము పూర్తిగా తొలగిన పిమ్మట చేయబడినదని న్యాయస్థానము అభిప్రాయ పడినచో, సంబద్ధమైనదగును.

అన్యథా సంబద్ధమగు నేరపు ఒప్పుకోలు, రహస్యముగా నుంచుటకు ఇచ్చిన వాగ్దానము మొదలగు కారణముల వలన అసంబద్ధము కాకుండుట.

29. అట్టి నేరపు ఒప్పుకోలు అన్యథా సంబద్ధమైనదగుచో, రహస్యముగా ఉంతుమను వాగ్దానమును బట్టియైనను, నేరము మోపబడిన వ్యక్తిని దానిని రాబట్టుటకై వంచన చేసిన పరిణామముగానైనను, అతడు కైపులో ఉన్నపుడైనను అది చేయబడినదను కారణ మాత్రముననే గాని, ఏ రూపములో అడుగబడినవైనను అతడు జవాబు చెప్పనక్కర లేని ప్రశ్నలకు జవాబుగా అది చేయబడినదను కారణమాత్రముననేగాని, ఆ నేరమును ఒప్పుకొను అగత్యము అతనికి లేదనియు, ఆ విషయమును గూర్చి అతనికి వ్యతిరేక సాక్ష్యముగా ఆ నేరపు ఒప్పుకోలు ఈయబడవచ్చుననియు అతనిని హెచ్చరించలేదను కారణ మాత్రముననేగాని, అది అసంబద్ధము కాదు.

రుజువైన నేరపు ఒప్పుకోలు చేసిన వ్యక్తిని, ఒకే అపరాధమునకు అతనితో సంయుక్తముగా విచారణ చేయబడుచున్న ఇతరులను బాధించెడుదైన ఆ ఒప్పుకోలును పర్యాలోచించుట.

30. ఒకరి కంటె ఎక్కువ మంది వ్యక్తులు ఒకే అపరాధమునకు సంయుక్తముగా విచారింపబడుచుండి, అట్టి వ్యక్తులలో ఒకరిచే చేయబడినదై, అతనిని, అట్టి వ్యక్తులలో ఎవరేని ఇతర వ్యక్తిని బాధించెడుదైన నేరపు ఒప్పుకోలు రుజువు చేయబడినపుడు, అట్టి ఇతర వ్యక్తికిని అట్టి నేరపు ఒప్పుకోలు చేసినట్టి వ్యక్తికిని కూడ వ్యతిరేకముగా న్యాయస్థానము, అట్టి నేరపు ఒప్పుకోలును పర్యాలోచనలోనికి తీసికొనవచ్చును.

విశదీకరణము:— ఈ పరిచ్ఛేదములో ప్రయుక్తమైన "అపరాధము" అను పదపరిధి యందు అపరాధ దుష్ప్రేరణము లేక అపరాధ ప్రయత్నము చేరియుండును.

## ఉదాహరణములు

(ఏ) 'ఏ' "'బీ'లు 'సీ' ని హత్య చేసినందుకై సంయుక్తముగా విచారణ చేయబడుచున్నారు. "'బీ' యు నేనును 'సీ' ని హత్య చేసినాము" అని 'ఏ' చెప్పెనని రుజువు అయినది. ఈ నేరపు ఒప్పుకోలునకు బీ'కి వ్యతిరేకముగా గల ప్రభావమును న్యాయస్థానము పర్యాలోచించవచ్చును.

(బీ) 'సీ'ని హత్య చేసినందుకు 'ఏ' విచారణ చేయబడు చున్నాడు. 'ఏ', 'బీ'లచే 'సీ' హత్య చేయబడినట్లును, "'ఏ' యు, నేనును 'సీ'ని హత్య చేసినాము" అని 'బీ' చెప్పినట్లును సాక్ష్యము కలదు.

'బీ' ని సంయుక్తముగా విచారణ చేయుట లేదు కావున, ఈ కథనమును 'ఏ'కు వ్యతిరేకముగా న్యాయస్థానము పర్యాలోచనలోనికి తీసికొనరాదు.

31. ఒప్పుకోళ్ళు, ఒప్పుకొన్న విషయములకు నిశ్చాయక రుజువు కావు. కాని, ఇందు ఇటు పిమ్మట గల నిబంధనల క్రింద అవి వాదనిరోధకములు కావచ్చును.

ఒప్పుకోళ్లు నిశ్చాయక రుజువుకావు, కాని వాదనిరోధకములు కావచ్చును.

## సాక్షులుగా పిలుచుటకు వీలులేని వ్యక్తుల కథనములు

32. మరణించినట్టి లేక జాడతెలియరానట్టి లేక సాక్ష్యము ఇచ్చుటకు అశక్తుడైనట్టి వ్యక్తి గాని కేసు పరిస్థితుల దృష్ట్యా న్యాయ స్థానము అయుక్తమని తలచునంత జాప్యమైనను వ్యయమైనను లేకుండ హాజరు పరచబడజాలనట్టి వ్యక్తి గాని సంబద్ధ సంగతులను గురించి చేసియుండిన వ్రాతమూలక లేక వాగ్రూపక కథనములు వాటికవే ఈ క్రింది సందర్భములలో సంబద్ధమైన సంగతులగును :—

మరణించిన లేక జాడతెలియరాని వ్యక్తి మొదలగువారిచే సంబద్ధమైన సంగతి యొక్క కథనము సంబద్ధమగునట్టి సందర్భములు.

(1) ఎవరేని వ్యక్తి యొక్క మరణ కారణము వివాదాస్పదమగు సందర్భములలో, అతనిచే తన మరణ కారణమును గూర్చి లేక తనకు మరణము సంభవించిన వ్యవహారపు పరిస్థితులలో వేటినైనను గూర్చి ఆ కథనములు చేయబడినపుడు.

అది మరణకారణమునకు సంబంధించి యున్నప్పుడు.

అట్టి కథనములు చేయు వ్యక్తి, వాటిని చేయు సమయమున, తాను మరణింతునేమో అని తలచుచున్నను తలచకున్నను, మరియు అతని మరణ కారణము వివాదాస్పదమైనట్టి చర్య, స్వభావమును బట్టి ఎట్టిదైనను, ఆ కథనములు సంబద్ధములగును.

(2) ఆ కథనము, అట్టి వ్యక్తిచే మామూలు వ్యవహారసరళిలో చేయబడినదైనపుడు, మరియు ప్రత్యేకించి—అది మామూలు వ్యవహార సరళిలో గాని, వృత్తి సంబంధమైన కర్తవ్య నిర్వహణములో గాని ఉంచబడిన పుస్తకములలో అతనిచే చేయబడిన ఏదేని నమోదు లేక జ్ఞాపనయైనపుడు; ధనము, సరుకులు, సెక్యూరిటీలు లేక ఏ రకపుదైనను ఆస్తి ముట్టినట్లు అతనిచే వ్రాయబడిన లేక సంతకము చేయబడిన రసీదైనపుడు; అతనిచే వ్రాయబడి లేక సంతకము చేయబడి, వాణిజ్యములో ఉపయోగింపబడెడు ఏదేని దస్తావేజైనపుడు; సాధారణముగా అతనిచే తేదీ వేయబడు, వ్రాయబడు, లేక సంతకము చేయబడు జాబు యొక్క లేక ఇతర దస్తావేజు యొక్క తేదీయైనపుడు.

లేక వ్యవహార సరళిలో చేయబడినప్పుడు.

(3) ఆ కథనము చేయు వ్యక్తి యొక్క ధన సంబంధ లేక స్వామిత్వ సంబంధ హితమునకు ఆకథనము వ్యతిరేకముగా ఉన్నపుడు, లేక నిజమగుచో, అది అతనిని క్రిమినలు అభియోగమునకు గాని నష్టపరిహారపు దావాకుగాని గురిచేయునది లేక గురిచేసియుండెడిది అయినపుడు.

లేక చేయువాని హితమునకు వ్యతిరేకముగ నున్నప్పుడు.

(4) ఆ కథనము, ప్రజల హక్కు, ఆచారము, లేక ప్రజలకు గాని సాధారణముగా గాని ఆసక్తిదాయకమైన విషయము, ఏదేని ఉండియున్నచో, అట్టి వ్యక్తికి అది బహుశః తెలిసియుండెడిదై, దాని ఉనికిని గూర్చి అతని అభిప్రాయమును ఇచ్చునదై, మరియు ఆ హక్కు, ఆచారము, లేక విషయమును గూర్చి ఏవేని సంవివాదములు ఉత్పన్నమగుటకు పూర్వమే అట్టి కథనము చేయబడినదైనపుడు.

లేక ప్రజల హక్కును గాని ఆచారమునుగాని గూర్చియైనను సాధారణముగా ఆసక్తిదాయకమగు విషయమును గూర్చియైనను అభిప్రాయము ఇచ్చినప్పుడు.

లేక, బంధుత్వము యొక్క ఉనికికి సంబంధించినదైనప్పుడు

(5) ఆ కథనము చేయు వ్యక్తి ఏ వ్యక్తుల మధ్యగల ఏదేని రక్త సంబంధమైన, వివాహ లేక దత్తత సంబంధమైన, బంధుత్వమును గురించి ఎరిగియుండుటకు విశేష అవకాశములు కలిగి యుండెనో, ఆ వ్యక్తుల మధ్యగల ఆ రక్తసంబంధమైన, వివాహ లేక దత్తత సంబంధమైన బంధుత్వము యొక్క ఉనికిని గురించి, ఆకథనము చేయ బడినదైనపుడు మరియు ఆ వివాదగ్రస్తమైన ప్రశ్న ఉత్పన్నమగుటకు పూర్వమే అట్టి కథనము చేయబడినదైనపుడు.

లేక, కుటుంబ వ్యవహారములకు సంబంధించిన వీలునామా యందుగాని పత్రము నందుగాని చేయబడినప్పుడు.

(6) ఆ కథనము, మరణించిన వ్యక్తుల మధ్యగల ఏదేని రక్త సంబంధమైన, వివాహ లేక దత్తత సంబంధమైన బంధుత్వము యొక్క ఉనికిని గురించినదై, అట్టి ఎవరేని మరణించిన వ్యక్తి చెందియుండిన కుటుంబపు వ్యవహారములకు సంబంధించిన ఏదేని వీలునామాయందు గాని, పత్రమునందు గాని, కుటుంబ వంశావళి యందు గాని, సమాధి రాయిపై, కుటుంబ చిత్తరువుపై, సాధారణముగా అట్టి కథనములు చేయబడెడు ఇతర వస్తువుపై గాని చేయబడినదైనపుడు మరియు ఆ వివాదగ్రస్తమైన ప్రశ్న ఉత్పన్నమగుటకు పూర్వమే అట్టి కథనము చేయబడినదైనపుడు.

లేక, 13వ పరిచ్ఛేదపు ఖండము (ఏ) లో పేర్కొనబడిన వ్యవహారమునకు సంబంధించిన దస్తావేజులో చేయబడినప్పుడు.

(7) ఆ కథనము, 13వ పరిచ్ఛేదపు, ఖండము (ఏ)లో పేర్కొనబడిన ఏదేని వ్యవహారమునకు సంబంధించినట్టి ఏదేని పత్రములో, వీలునామాలో, లేక ఇతర దస్తావేజులో చేయబడియున్నపుడు.

లేక, ప్రశ్నగతమైన విషయమునకు సంబద్ధమైన అనుభూతులను వ్యక్తము చేయునదై అనేకమంది వ్యక్తులచే చేయబడినప్పుడు.

(8) ఆ కథనము అనేక మంది వ్యక్తులచే చేయబడి ప్రశ్నగతమైన విషయమునకు సంబద్ధమైనట్టి వారి అనుభూతులను లేక మనోభావములను వ్యక్తము చేసినదైనపుడు.

ఉదాహరణములు

(ఏ) 'ఏ', 'బీ' చే హత్య చేయబడినదా అనునది ప్రశ్న; లేక

మానభంగము జరిగిన సంఘటనలో ఆమెకు కలిగిన గాయముల వలన 'ఏ' మరణించును. ఆమెను 'బీ' మానభంగము చెసెనా అనునది ప్రశ్న; లేక

'ఏ' ని 'బీ' చంపిన పరిస్థితులను బట్టి 'ఏ' యొక్క వితంతువు 'బీ' పై దావా వేయవచ్చునా అనునది ప్రశ్న.

పర్యాలోచనలో నున్న హత్య, మానభంగము, చర్యాయోగ్య దోషముల గురించి క్రమశః నిర్దేశించుచు 'ఏ' తన మరణ కారణమును గూర్చి చేసిన కథనములు సంబద్ధమైన సంగతులు అగును.

(బీ) ఏ తేదీన 'ఏ' జన్మించినాడనునది ప్రశ్న.

మరణించిన ఒక శస్త్రచికిత్సకుడు, వ్యవహారసరళిలో సక్రమముగా ఉంచినట్టి తన డైరీలో, ఒకానొక దినమున 'ఏ' యొక్క తల్లికి తాను ప్రసూతి పరిచర్య చేసినట్లును, ఆమె ఒక పుత్రుని ప్రసవించి నట్లును వ్రాసికొనిన నమోదు సంబద్ధమైన సంగతి అగును.

(సీ) ఒకానొక దినమున 'ఏ' కలకత్తాలో ఉండెనా అనునది ప్రశ్న.

మరణించిన ఒక సొలిసిటరు, వ్యవహారసరళిలో సక్రమముగా ఉంచబడినట్టి తన డైరీలో ఒకానొకదినమున నిర్దిష్ట వ్యవహారముపై సమాలోచన జరుపు నిమిత్తము పేర్కొనబడిన ఒక చోట కలకత్తాలో ఆ సొలిసిటరు 'ఏ' ను కలిసికొన్నట్లు వ్రాసికొనిన కథనము సంబద్ధమైన సంగతి అగును.

(డీ) ఒకానొక దినమున బొంబాయి రేవు నుండి ఒక నౌక బయలుదేరేనా అనునది ప్రశ్న.

ఆ నౌకను అద్దెకు తీసికొనిన వాణిజ్య ఫర్ములో భాగస్థుడుగా ఉండి మరణించిన ఒకరు, ఆ నౌక ఒకానొకదినమున బొంబాయి రేవు నుండి బయలుదేరెనని తెలుపుచు, సరుకులు రవాణా చేయబడిన వారలగు, తమ లండన్ విలేఖరులకు వ్రాసిన జాబు సంబద్ధమైన సంగతి అగును.

(ఈ) ఒకానొక భూమికై మక్తా 'ఏ' కు చెల్లింప బడెనా, అనునది ప్రశ్న.

'ఏ' యొక్క ఏజెంటుగా యుండి మరణించిన ఒకరు ఆ మక్తాను 'ఏ' యొక్క లెక్క బాపతుకు తాను తీసికొని 'ఏ' తరఫున ఉంచుకొంటినని తెలుపుచు 'ఏ' కు వ్రాసిన జాబు సంబద్ధమైన సంగతి అగును.

(ఎఫ్) 'ఏ', 'బీ', లు శాసన బద్ధముగా వివాహితులైనారా అనునది ప్రశ్న.

వారికి వివాహముజరుపుట నేరమగు పరిస్థితులలో తాను ఆ వివాహమును జరిపించితినని మరణించిన ఒక ఫాదరీ చేసిన కథనము సంబద్ధమైన దగును.

(జీ) జాడతెలియరాని 'ఏ'అను వ్యక్తి ఒకానొక దినమున ఒక జాబు వ్రాసెనా, అనునది ప్రశ్న ఆతనిచే వ్రాయబడిన ఒక జాబుపై ఆ తేదీగలదను సంగతి సంబద్ధమైనదగును.

(హెచ్) ఒక నౌక ధ్వంసమగుటకు ఏది కారణమనునది ప్రశ్న.

హాజరు పరచుటకు వీలుగాని కెప్టెన్ యొక్క "ప్రొటెస్టు" సంబద్ధమైన సంగతి అగును.

(ఐ) ఒకానొకరోడ్డు పబ్లికు మార్గమా అనువది ప్రశ్న.

గ్రామాధికారిగా ఉండి మరణించిన 'ఏ' అను నతడు అది పబ్లికు రోడ్డు అని చేసిన కథనము, సంబద్ధమైన సంగతి అగును.

(జే) ఫలానా మార్కెటులో ఒకానొక దినమున ధాన్యపు ధర ఎంత ఉండెను అనునది ప్రశ్న.

వ్యాపారిగా యుండి మరణించిన ఒకరు, తన మామూలు వ్యాపార సరళిలో ఆ ధర యింతయని చేసిన కథనము సంబద్ధమైన సంగతి అగును.

(కే) మరణించిన 'ఏ', 'బీ' యొక్క తండ్రియేనా అనునది ప్రశ్న.

'బీ' తన కొడుకు అని 'ఏ' చే చేయబడిన కథనము సంబద్ధమైన సంగతి అగును.

(ఎల్) ఏ తేదీన 'ఏ' జన్మించెను అనునది ప్రశ్న.

'ఏ' ఒకానొక దినమున జన్మించినట్లు తెలుపుచు, 'ఏ' యొక్క మరణించిన తండ్రి తన మిత్రునికి వ్రాసిన జాబు సంబద్ధమైన సంగతి అగును.

(ఎమ్) 'ఏ' తో 'బీ' కి వివాహము జరిగెనా, జరిగినచో ఎప్పుడు జరిగెను అనునది ప్రశ్న.

'బీ' యొక్క మరణించిన తండ్రి అగు 'సీ'చే ఒక జ్ఞాపిక—పుస్తకములో తన పుత్రికకు ఒకానొక తేదీన 'ఏ'తో వివాహము జరిగినదని చేయబడిన నమోదు సంబద్ధమైన సంగతి అగును.

(ఎన్), ఒక దుకాణపు కిటికీలో ప్రదర్శింపబడిన వ్యంగ్యచిత్రము ద్వారా అభివ్యక్తమైన నిందా లేఖన విషయమున 'బీ' పై 'ఏ' దావా వేయును. ఆ వ్యంగ్య చిత్రములో 'ఏ' పోలికలు గలవా, అది నిందా లేఖన మగునా అనునవి ప్రశ్నలు. ఈ అంశములపై అచట గుమికూడిన ప్రేక్షకుల మాటలను రుజువు చేయవచ్చును.

33. ఒక న్యాయిక చర్యలో గాని సాక్ష్యము తీసికొనుటకు శాసనము ద్వారా ప్రాధికారము పొందిన ఎవరేని వ్యక్తి సమక్షమున గాని ఒక సాక్షిచే ఈయబడిన సాక్ష్యము, ఆ సాక్షి మరణించిన పిదప లేక అతని జాడ తెలియ నప్పుడు లేక అతడు సాక్ష్యము ఇచ్చుటకు అశక్తుడైనపుడు లేక ఎదిరి—పక్షము అతనిని రాకుండ చేసినపుడు, లేక ఆ కేసు పరిస్థితుల దృష్ట్యా అతనిని హాజరు పరచుటకు అయ్యే జాప్యముగాని వ్యయము గాని న్యాయస్థానము అయుక్త మని తలచు నంతగా ఉన్నపుడు, ఆ సాక్ష్యములో చెప్పబడిన సంగతుల యథార్థతను తరువాతి న్యాయిక చర్యలో లేక అదే న్యాయిక చర్య యొక్క తరువాతి దశలో రుజువు చేయు నిమిత్తము సంబద్ధమైనదగును : **ఒక నిర్దిష్ట సాక్ష్యము వందు చెప్పబడిన సంగతుల యథార్థతను తరువాతి చర్యలో రుజువు చేయుటకు ఆ సాక్ష్యపు సంబద్ధత.**

అయితే—

చర్య ఆ పక్షకారుల మధ్యదిగా లేక వారి హితప్రతినిధుల మధ్యదిగా ఉండవలెను;

మొదటి చర్యలోని ఎదిరిపక్షకారునకు అడ్డు—పరీక్ష చేయుటకు హక్కుమరియు అవకాశము ఉండి యుండవలెను;

వివాదాంశ ప్రశ్నలు మొదటి చర్యలో సారతః రెండవ చర్యలో నున్నవే అయి ఉండవలెను.

విశదీకరణము :— ఈ పరిచ్ఛేదపు భావములో, క్రిమినలు విచారణ లేక పరిశీలన, అభియోజకునికి నిందితునికి మధ్య జరిగిన చర్యగా భావించవలెను.

## ప్రత్యేక పరిస్థితులలో చేసిన కథనములు

34. వ్యవహార సరళిలో సక్రమముగా ఉంచబడిన ఖాతా పుస్తకములలోని నమోదులు, న్యాయస్థానము పరి శీలన చేయవలసిన విషయమునకు సంబంధించినపుడెల్ల సంబద్ధమైనవగును; కాని, ఏ వ్యక్తిపైనను ఋణ బాధ్యత నారోపించుటకు కేవలము అట్టి కథనములు సరిపోయెడు సాక్ష్యము కాదు. **ఖాతా పుస్తకములలోని నమోదులు ఎప్పుడు సంబద్ధములు.**

### ఉదాహరణము.

'ఏ' రూ. 1,000—లకు, 'బీ' పై దావావేసి, ఆమొత్తము 'బీ' తనకు ఋణపడియున్నట్లు తెలుపు తన ఖాతా పుస్తకములలోని నమోదులను చూపును. ఈ నమోదులు సంబద్ధములే కాని, ఇతర సాక్ష్యము లేకుండ అవి ఆ ఋణమును రుజువు చేయుటకు సరిపోవునవి కావు.

కర్తవ్య నిర్వర్తనము నందు పబ్లికు రికార్డులో చేయబడిన నమోదు యొక్క సంబద్ధత.

35. వివాదాంశమైన సంగతిని, లేక సంబద్ధమైన సంగతిని తెలుపుచు ఏదేని పబ్లికు లేక ఇతరమగు ఆధికారిక పుస్తకము, రిజిస్టరు, లేక రికార్డులో తన పదవీ కర్తవ్య నిర్వహణమునందు పబ్లికు సేవకునిచే చేయబడిన నమోదుగాని, అట్టి పుస్తకము, రిజిస్టరు లేక రికార్డు ఉంచబడిన దేశపు శాసనము ద్వారా ప్రత్యేకముగా విహితమైన తనకర్తవ్య నిర్వర్తనము నందు ఎవరేని ఇతర వ్యక్తిచే చేయబడిన నమోదు గాని, దానికదే ఒక సంబద్ధమైన సంగతి యగును.

మ్యాపుల, చార్టుల మరియు ప్లానులలోని కథనముల సంబద్ధత.

36. వివాదాంశములైన సంగతులను లేక సంబద్ధములైన సంగతులను తెలుపుచు, ప్రచురింపబడి, సాధారణముగా ఎల్లరకు విక్రయింపబడు మ్యాపులలో లేక చార్టులలోగాని, కేంద్రప్రభుత్వము లేక ఏదేని రాజ్యప్రభుత్వము యొక్క ప్రాధికారము క్రింద తయారు చేయబడిన మ్యాపులు లేక ప్లానులలోగాని, అట్టి మ్యాపులు, చార్టులు లేక ప్లానులలో మామూలుగ ఉదాహృతమగు లేక తెలుపబడు విషయములను గూర్చి చేయబడిన కథనములు వాటికవే సంబద్ధములైన సంగతులగును.

సార్వజనిక ప్రవృత్తిగల సంగతిని గూర్చి కొన్ని చట్టములలో లేక అధిసూచనలలోగల కథనము యొక్క సంబద్ధత.

37. సార్వజనిక ప్రవృత్తి గల ఏదేని సంగతిని గూర్చి న్యాయస్థానము ఒక అభిప్రాయమును ఏర్పరచుకొనవలసి యున్నపుడు, దానిని గురించి యునైటెడు కింగ్‌డమ్ పార్లమెంటు యొక్క ఏదేని చట్టములోగాని, కేంద్ర చట్టములో గాని, ప్రావిన్షల్ చట్టములో గాని, రాజ్య చట్టములో గాని, ప్రభుత్వముచే లేక క్రౌన్ రిప్రజెంటేటివుచే ఆధికారిక గజెటులో లేక లండన్ గజెటు అనియైనను సామ్రాజ్ఞి యొక్క అధినివేశరాజ్యపు, వలసదేశపు, ఆధీనదేశపు ప్రభుత్వ గజెటు అనియైనను తాత్పర్యమునిచ్చు ఏదేని ముద్రిత పత్రికలో చేయబడిన అధిసూచనలో గాని, ప్రకటితమైన ఏదేని కథనము సంబద్ధమైన సంగతి అగును.

ఏదేని శాసనమును గూర్చి శాసన గ్రంథములలోగల కథనముల సంబద్ధత.

38. ఏదేని దేశపు శాసనము నొకదానిని గూర్చి న్యాయస్థానము అభిప్రాయమును ఏర్పరుచుకొనవలసి యున్నపుడు, అట్టి శాసనమును గూర్చి ఆ దేశపు ప్రభుత్వ ప్రాధికారము క్రింద ముద్రింపబడి లేక ప్రచురింపబడి నట్లును ఆ శాసనమును పొందుపరచినట్లును తాత్పర్యమిచ్చు గ్రంథము నందలి ఏదేని కథనము మరియు అట్టి దేశము నందలి న్యాయ స్థానముల తీర్పుల రిపోర్టు అని తాత్పర్య మిచ్చు గ్రంథము నందలి అట్టి తీర్పు యొక్క రిపోర్టు సంబద్ధములైన వగును.

### కథనములో ఎంత భాగమును రుజువు చేయవలెను.

ఒక సంభాషణలోగాని దస్తావేజులోగాని పుస్తకములోగాని జాబుల లేక కాగితముల శ్రేణిలోగాని భాగముగా కథనము ఉన్నపుడు, ఎట్టి సాక్ష్యమును ఈయవలసి యుండును.

39. సాక్ష్యము ఈయబడిన కథనము, ఒక పెద్ద కథనములోని, లేక సంభాషణములోని భాగమైనపుడుగాని, విడి దస్తావేజులోని భాగమైనపుడుగాని ఒక పుస్తకము నందు లేక ఒక దానితో ఒక దానికి సంబంధము గలిగి వరుసగా వచ్చిన జాబుల లేక కాగితము లందలి భాగమైన దస్తావేజులో ఉన్నపుడుగాని, న్యాయస్థానము ఆ కథనము ఎట్టి స్వభావ ప్రభావములు గలదో, ఏ పరిస్థితులలో చేయబడినదో ఆ ప్రత్యేక కేసులో పూర్తిగా అవగాహనము చేసికొనుటకు అవసరమని తలచునంత మేరకే ఆ కథనము, సంభాషణము, దస్తావేజు, పుస్తకము, జాబుల శ్రేణి, లేక కాగితముల శ్రేణిని గూర్చి సాక్ష్యము ఈయవలెను.

### న్యాయస్థానముల తీర్పులు ఎప్పుడు సంబద్ధములు.

రెండవ దావాను లేక విచారణను అడ్డుటకు పూర్వపు తీర్పులు సంబద్ధములు.

40. ఒక దావాను సంజ్ఞానము చేయుట నుండి లేక ఒక విచారణను జరుపుట నుండి శాసనరీత్యా ఏదేని న్యాయస్థానమును నివారించు ఏదేని తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ ఉన్నదను విషయము, అట్టి న్యాయస్థానము అట్టి దావాను సంజ్ఞానము చేయ వచ్చునా, లేక అట్టి విచారణను జరుప వచ్చునా అను ప్రశ్న వచ్చినపుడు, సంబద్ధమైన సంగతి అగును.

ప్రొబేటు మున్నగు అధికారితలలో ఈయబడిన కొన్ని తీర్పుల సంబద్ధత.

41. ఏదేని శాసనిక ప్రతిపత్తిని ఎవరేని వ్యక్తికి ప్రదత్తము చేయుచు లేక వాని నుండి తీసివేయుచు లేక అట్టి ప్రతిపత్తికి ఎవరేని వ్యక్తి హక్కు కలిగియున్నట్లు లేదా ఏదేనొక నిర్దిష్ట వస్తువుకు అతడు హక్కు కలిగియున్నట్లు ప్రఖ్యానించుచు, ఒక సమర్థ న్యాయస్థానము ప్రొబేటు విషయక, వివాహ విషయక, నౌకాయాన విషయక లేక దివాలా విషయక అధికారితను వినియోగించుటలో, ఎవరేని ఒక నిర్దిష్ట వ్యక్తిపై గాక అందరిపై వర్తించునట్లు యిచ్చిన అంతిమ తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ, అట్టి ఏదేని శాసనిక ప్రతిపత్తి ఉన్నట్లే విషయము గాని అట్టి ఎవరేని వ్యక్తికి అట్టి ఏదేని వస్తువుకు హక్కుమూలము ఉన్నట్లే విషయము గాని సంబద్ధమైనది అయినపుడు, సంబద్ధమైన దగును.

అట్టి తీర్పు, ఉత్తరువు, లేక డిక్రీ—

అది ప్రదత్తము చేయు ఏదేని శాసనిక ప్రతిపత్తి, అట్టి తీర్పు, ఉత్తరువు, లేక డిక్రీ అమలులోనికి వచ్చిన సమయమున ప్రాప్తించెననియు,

అది ప్రఖ్యానించు ఏదేని శాసనిక ప్రతిపత్తి, ఎవరేని అట్టి హక్కు కలిగియున్న వ్యక్తికి ఎప్పుడు ప్రాప్తించెనని అట్టి తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ ప్రఖ్యానించునో, ఆ సమయమున ఆ వ్యక్తికి ప్రాప్తించెననియు,

అది ఎవరేని అట్టి వ్యక్తి నుండి తీసివేయు ఏదేని శాసనిక ప్రతిపత్తి, ఎప్పటి నుండి ముగిసినదనిగాని, ముగియ వలెననిగాని అట్టి తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ ప్రఖ్యానించునో, ఆసమయమునుండి ముగిసినదనియు, మరియు

అది ఏ వస్తువుకు, ఎవరేని వ్యక్తి అట్లు హక్కు కలిగియుండెనని ప్రఖ్యానించునో, ఆ వస్తువు ఏ సమయమునుండి అతని ఆస్తిగా నుండెననిగాని ఉండవలెననిగాని అట్టి తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ ప్రఖ్యానించునో, ఆ సమయము నుండి అట్టి వ్యక్తి యొక్క ఆస్తియై యుండెననియు,

నిశ్చాయకమైన రుజువు అగును.

42. 41వ పరిచ్ఛేదములో పేర్కొనబడినవికానట్టి ఇతర తీర్పులు, ఉత్తరువులు లేక డిక్రీలు, పరిశీలన సంబద్ధమైనట్టి సార్వజనిక ప్రవృత్తిగల విషయములకు సంబంధించినవైనచో, సంబద్ధములగును, కాని అట్టి తీర్పులు, ఉత్తరువులు, లేక డిక్రీలు అందలి కథనమునకు నిశ్చాయకమైన రుజువులు కావు. 41వ పరిచ్ఛేదములో పేర్కొనబడినవి కానట్టి ఇతర తీర్పుల, ఉత్తరువుల లేక డిక్రీల సంబద్ధత, మరియు ప్రభావము.

ఉదాహరణము.

'ఏ' తన భూమిపై 'బీ' ఆక్రమ ప్రవేశము చేసెనని దావా వేయును. ఆ భూమిపై సార్వజనికమైన దారి హక్కు ఉన్నదని 'బీ' చెప్పగా, 'ఏ' కాదనును.

అదే భూమిపై 'సీ' ఆక్రమ ప్రవేశము చేసెనని 'ఏ' వేసిన దావాలో అదే దారిహక్కు ఉన్నట్లు 'సీ' చెప్పగా ఆ దావాలో ప్రతివాది పక్షముగా డిక్రీ ఈయబడుట సంబద్ధమైనదగును, కాని, ఆ దారి హక్కు ఉన్నదనుటకు అది నిశ్చాయకమైన రుజువు కాదు.

43. 40, 41, మరియు 42వ పరిచ్ఛేదములలో పేర్కొనబడినవి కానట్టి ఇతర తీర్పులు, ఉత్తరువులు, లేక డిక్రీలు అట్టి తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ ఉన్నదను విషయము ఒక వివాదాంశ సంగతి అయిననే తప్ప, లేక ఈ చట్టము లోని ఏదేని ఇతర నిబంధన క్రింద సంబద్ధమైననే తప్ప, అసంబద్ధములైనవగును. 40 నుండి 42 వరకుగల పరిచ్ఛేదము లలో పేర్కొనబడినవి కానట్టి యితర తీర్పులు మొదలైనవి ఎప్పుడు సంబద్ధములు.

ఉదాహరణములు.

(ఏ) 'ఏ' మరియు 'బీ' తమలో ప్రతి యొకరు గురియైన నిందా లేఖనవిషయమున 'సీ' పై వేరు వేరుగా దావాలు వేయుదురు. 'సీ' ప్రతి యొక కేసులోను, నిందా లేఖనమని చెప్పబడిన విషయము యథార్థమైనదని చెప్పును. పరిస్థితులను బట్టి బహుశః, అది రెండు కేసులలోను యథార్థమైనదిగనో రెండింటిలోను యథార్థము కానిదిగనో ఉన్నది.

'సీ' యొక్క సమర్థన వ్యర్థమైనదను ఆధారము మీద 'సీ' పై నష్టపరిహారమునకై డిక్రీని 'ఏ' పొందును. ఈ సంగతి 'బీ' 'సీ' ల మధ్య సంబద్ధమైనది కాదు.

(బీ) 'ఏ' తన భార్యయైన 'సీ' తో 'బీ' వ్యభిచరించెనని అతనిపై అభియోగము తెచ్చును.

'సీ' 'ఏ' యొక్క భార్య కాదని 'బీ' వాదించును, కాని న్యాయస్థానము 'బీ' ని వ్యభిచార దోషిగా నేర నిర్ణయము చేయును.

ఆ తరువాత, 'ఏ' జీవించియుండగా 'బీ' ని వివాహమాడినందుకు 'సీ' పై ద్వివివాహ అభియోగము తేబడును. 'సీ' తానెప్పుడును 'ఏ'కు భార్యనై ఉండలేదని వాదించును.

'బీ' కి వ్యతిరేకముగా ఈయబడిన తీర్పు 'సీ' పై సంబద్ధమైనదికాదు.

(సీ) తన ఆవును దొంగిలించినందుకు 'బీ' పై 'ఏ' అభియోగము తెచ్చును. 'బీ' దోషియని నేర నిర్ణయము చేయబడును.

నేర నిర్ణయమునకు పూర్వము 'బీ' చే 'సీ'కి ఆ ఆవు విక్రయింపబడగా ఆ ఆవునకై 'సీ' పై 'ఏ' దావా వేయును. 'బీ'కి వ్యతిరేకముగా ఉన్న తీర్పు 'ఏ' 'సీ' ల మధ్య సంబద్ధమైనది కాదు.

(డి) భూమి స్వాధీనమునకై 'బీ' పై 'ఏ' డిక్రీ పొందును. దాని పరిణామముగా 'బీ' పుత్రుడైన 'సీ' 'ఏ' ను హత్య చేయును.

ఆ తీర్పు జరిగియుండుట నేరమునకు ప్రేరక హేతువును చూపునదిగా సంబద్ధమగును.

(ఈ) దొంగతనము చేసినట్లు మరియు అంతకుపూర్వము దొంగగా నిర్ణీతుడైనట్లు 'ఏ' పై ఆరోపణ చేయబడినది. దోషియనుపూర్వ నిర్ణయము వివాదాంశ సంగతిగా సంబద్ధమగును.

(ఎఫ్) 'బీ' ని హత్య చేసెనని 'ఏ' విచారణ చేయబడుచుండెను. ఒక నిందాలేఖన విషయమున 'ఏ' పై 'బీ' అభియోగము తేగా 'ఏ' దోషిగా నేర నిర్ణీతుడై దండితుడాయెను అను సంగతి వివాదాంశ సంగతి విషయమున హేతువు చూపునదిగా 8వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమైనదగును.

తీర్పును పొందుటలోని కపటము లేక లాలూచీని గాని న్యాయస్థానము సమర్థము కానిదనిగాని రుజువు చేయవచ్చును.

44. ఏదేని దావా లేక ఇతర చర్యలోని ఎవరేని పక్షకారుడు, 40, 41 లేక 42వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమైనట్టియు ఎదిరిపక్షకారునిచే రుజువు చేయబడినట్టియు ఏదేని తీర్పు, ఉత్తరువు లేక డిక్రీ సమర్థము కాని న్యాయస్థానముచే ఈయబడినదనిగాని కపటము లేక లాలూచీతో పొందబడినదనిగాని చూపవచ్చును.

## అన్య వ్యక్తుల అభిప్రాయములు ఎప్పుడు సంబద్ధములు

నిపుణుల అభిప్రాయములు

45. విదేశీ శాసనమును లేక విజ్ఞాన శాస్త్రమును లేక కళను గూర్చిన ఒక అంశముపై గాని, దస్తూరీ లేక వేలిముద్రల ఆనవాలును గూర్చిన ఒక అంశముపైగాని న్యాయస్థానము ఒక అభిప్రాయమును ఏర్పరచుకొనవలసి యున్నపుడు, ఆ అంశముపై అట్టి విదేశీ శాసనమునందు, విజ్ఞాన శాస్త్రము నందు లేక కళ యందుగాని దస్తూరి లేక వేలిముద్రల ఆనవాళ్లను గూర్చిన విషయములందు గాని ప్రత్యేక నైపుణ్యముగల వ్యక్తుల అభిప్రాయములు సంబద్ధములైన సంగతులగును.

అట్టి వ్యక్తులు నిపుణులనబడుదురు.

### ఉదాహరణములు

(ఏ) 'ఏ' యొక్క మరణమునకు విషప్రయోగము కారణమా అనునది ప్రశ్న.

ఎట్టి విషము వలన 'ఏ' మరణించెనని ఊహింపబడెనో ఆ విషము వలన కలుగు లక్షణములను గూర్చి నిపుణుల అభిప్రాయములు సంబద్ధములు.

(బీ) ఒకానొక కార్యమును తాను జేయు సమయమున 'ఏ' మతిస్థిమితము లేని కారణమున, ఆ కార్య స్వభావమునుగాని తాను జేయుచున్నది తప్పు లేక శాసన విరుద్ధమైనదని గాని తెలిసికొనుటకు అశక్తుడై యుండెనా అనునది ప్రశ్న.

'ఏ' లో కాన్పించు లక్షణములు సామాన్యముగా మతిస్థిమితము లేకుండుటను నిరూపించునా, మరియు అట్టి అస్థిమితత్వము సాధారణముగా వ్యక్తులను తాము చేయు కార్యముల స్వభావమును తెలిసికొనుటకు గాని, తాము చేయునది తప్పు లేక శాసన విరుద్ధమని తెలిసికొనుటకుగాని అశక్తులను చేయునా అను ప్రశ్నపై నిపుణుల అభిప్రాయములు సంబద్ధములు.

(సీ) ఒకానొక దస్తావేజు 'ఏ' చే వ్రాయబడెనా అనునది ప్రశ్న.

'ఏ' చే వ్రాయబడినట్లు రుజువు చేయబడిన లేక ఒప్పుకొనబడిన మరియొక దస్తావేజు దాఖలు చేయబడినది.

ఆ రెండు దస్తావేజులు ఒకే వ్యక్తిచే వ్రాయబడినవా లేక భిన్నవ్యక్తులచే వ్రాయబడినవా అను ప్రశ్నపై నిపుణుల అభిప్రాయములు సంబద్ధములు.

నిపుణుల అభిప్రాయములకు సంబంధించిన సంగతులు.

46. అన్యథా సంబద్ధములు కాని సంగతులు, నిపుణుల అభిప్రాయములు సంబద్ధములైనప్పుడు, అట్టి అభిప్రాయములను బలపరచునవి, లేక వాటికి విరుద్ధమైనవి అయినప్పుడు, సంబద్ధములగును.

### ఉదాహరణములు

(ఏ) ఒకానొక విషముతో 'ఏ' కు విషప్రయోగము జరిగినదా అనునది ప్రశ్న.

ఆ విషపు లక్షణములే అనిగాని కావనిగాని నిపుణులు తలచు కొన్ని లక్షణములు ఆ విషముతో విషప్రయోగమునకు గురియైన యితర వ్యక్తులకు కాన్పించినవను సంగతి సంబద్ధమైన దగును.

(బీ) ఒక నౌకాశయమునకు ఒకానొక సముద్ర–అడ్డుగోడవలన ఆటంకము కలిగినదా అనునది ప్రశ్న.

ఇతర విషయములలో అటువంటి స్థితిలోనే ఉన్న ఇతర నౌకాశ్రయములకు అట్టి సముద్ర– అడ్డుగోడలు ఏవియు లేకున్నను దాదాపు అదే సమయమున ఆటంకము మొదలాయెను అను సంగతి సంబద్ధమైనదగును.

47. ఏదేని దస్తావేజు ఏ వ్యక్తిచే వ్రాయబడినది లేక సంతకము చేయబడినది అను విషయమును గూర్చి న్యాయస్థానము అభిప్రాయమును ఏర్పరచుకొన వలసి యున్నపుడు, అది ఏ వ్యక్తిచే వ్రాయబడినదని లేక సంతకము చేయబడినదని చెప్పబడునో ఆ వ్యక్తిచే వ్రాయబడినదని లేక సంతకము చేయబడినదనిగాని, వ్రాయబడలేదని లేక సంతకము చేయబడలేదనిగాని ఆ వ్యక్తియొక్క దస్తూరీతో పరిచయముగల ఎవరేని వ్యక్తి యొక్క అభిప్రాయము సంబద్ధమైన సంగతి అగును.

దస్తూరీని గురించిన అభిప్రాయము ఎప్పుడు సంబద్ధము.

విశదీకరణము.—ఒక వ్యక్తి మరొక వ్యక్తి వ్రాయుచుండగా తాను చూచియున్నపుడుగాని, తనచే లేక తన అనుమతితో వ్రాయబడి ఆ వ్యక్తి చిరునామాకు పంపబడిన దస్తావేజులకు ఆ వ్యక్తిచే జవాబుగా వ్రాయబడినట్లుండు దస్తావేజులు తనకు ముట్టినపుడుగాని, మామూలు వ్యవహారసరళిలో ఆ వ్యక్తిచే వ్రాయబడినట్లుండు దస్తావేజులు తనకు అలవాటుగా పంపబడుచుండినపుడుగాని, ఆ వ్యక్తి ఆ మరొక వ్యక్తియొక్క దస్తూరీతో పరిచయము కలిగియున్నట్లుగా చెప్పబడును.

ఉదాహరణము

ఒకానొక జాబు లండన్‌లోని 'ఏ' అను ఒక వ్యాపారి దస్తూరీలో ఉన్నదా అనునది ప్రశ్న.

'బీ' కలకత్తాలో ఒక వ్యాపారి. అతడు 'ఏ' చిరునామాకు జాబులు వ్రాసియుండెను, మరియు 'ఏ' చే వ్రాయబడినట్లుండు జాబులు అందుకొనెను. 'సీ' 'బీ' యొక్క గుమాస్తా. 'బీ' యొక్క ఉత్తర ప్రత్యుత్తరములను పరీక్షించి వాటిని ఫైలులో పెట్టుట అతని కర్తవ్యము. 'డీ', 'బీ' కి దలాలీ. అతనికి, అతని సలహాపొందుటకై 'బీ'చే వ్రాయబడినట్లుండే జాబులను 'బీ' అలవాటుగా ఇచ్చుచుండెను.

'ఏ' వ్రాయుచుండగా 'బీ' గాని, 'సీ' గాని, 'డీ' గాని ఎన్నడూ చూచియుండకుండిననూ, ఆ జాబు 'ఏ' యొక్క దస్తూరీలో ఉన్నదా అను ప్రశ్నపై 'బీ', 'సీ' మరియు 'డీ' లకు గల అభిప్రాయములు సంబద్ధములు.

48. ఏదేని సార్వజనికమైన ఆచారము లేక సార్వజనికమైన హక్కు ఉన్నదాయను విషయమును గురించి న్యాయస్థానము ఒక అభిప్రాయమును ఏర్పరచుకొన వలసియున్నపుడు, అట్టి ఆచారము లేక హక్కు ఉండియున్నచో, అది ఉన్నదను విషయమును గూర్చి బహుశః ఎరిగియుండే వ్యక్తుల అభిప్రాయములు సంబద్ధములగును.

హక్కు లేక ఆచారము ఉండుటనుగూర్చిన అభిప్రాయము ఎప్పుడు సంబద్ధము.

విశదీకరణము :— "సార్వజనికమైన ఆచారము లేక హక్కు" అను పదబంధపరిధియందు, విస్తారమైన ఏదేని వర్గపు వ్యక్తులకు సర్వసామాన్యముగా వర్తించు ఆచారములు లేక హక్కులు చేరియుండును.

ఉదాహరణము

ఒకానొక గ్రామపు గ్రామస్థులకు ఒకానొక బావి నీటిని ఉపయోగించుటకు గల హక్కు ఈ పరిచ్ఛేదపు భావములో ఒక సార్వజనికమైన హక్కు అగును.

49. ఈ క్రింది విషయములనుగురించి, అనగా—

ఏదేని జననికాయము లేక కుటుంబము యొక్క వాడుకలను మరియుసిద్ధాంతములను గురించి,

ఏదేని మత లేదా ధార్మిక సంస్థ యొక్క వ్యవస్థను, నిర్వహణమును గురించి, లేక

కొన్ని జిల్లాలలో లేదా కొన్ని వర్గముల ప్రజలచే ఉపయోగింపబడెడి పదముల లేదా పరిభాష అర్థమును గురించి

న్యాయస్థానము ఒక అభిప్రాయమును ఏర్పరచుకొనవలసియున్నప్పుడు, వాటిని గూర్చి ఎరిగియుండుటకు ప్రత్యేక అవకాశములు గల వ్యక్తుల అభిప్రాయములు సంబద్ధములైన సంగతులగును.

వాడుకలు, సిద్ధాంతములు, మొదలగు వాటిని గూర్చిన అభిప్రాయము, ఎప్పుడు సంబద్ధము.

**బంధుత్వమును గురించిన అభిప్రాయము చెప్పడు సంబద్ధము.**

50. ఒక వ్యక్తితో మరొకరికి గల బంధుత్వమును గురించి న్యాయస్థానము ఒక అభిప్రాయమును ఏర్పరచుకొనవలసియున్నప్పుడు, అట్టి బంధుత్వము ఉండుటను గురించి ఎరిగియుండుటకు ఆ కుటుంబపు సభ్యుడుగా లేక అన్యథా ప్రత్యేక అవకాశములు గల వ్యక్తి, ఆ విషయముపై నడవడిద్వారా వ్యక్తము చేసిన అభిప్రాయము సంబద్ధమైన సంగతియగును:

**1869లోని 4వ చట్టము 1860లోని 45వ చట్టము,**

అయితే, అట్టి అభిప్రాయము, భారత విడాకుల చట్టము, 1869 క్రింది చర్యలలో గాని, భారత శిక్షాస్మృతి, 1860 యొక్క 494, 495, 497 లేక 498 పరిచ్ఛేదముల క్రింది అభియోగములలో గాని ఒక వివాహమును రుజువు చేయుటకు సరిపోవునది కాదు.

## ఉదాహరణములు

(ఏ) 'ఏ' కు 'బీ' తో వివాహము జరిగెనా అనునది ప్రశ్న.

మామూలుగా వారి మిత్రులు వారిని భార్యాభర్తలుగా భావించి వారిపట్ల వ్యవహరించుచుండిరను సంగతి సంబంధమైనదగును.

(బీ) 'ఏ' 'బీ' కి ఔరస పుత్రుడా అనునది ప్రశ్న.

ఆ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడును 'ఏ' పట్ల అతడు ఔరసుడనే వ్యవహరించుచుండెడివారు అను సంగతి సంబద్ధమైనదగును.

**అభిప్రాయమునకుగల ఆధారములు ఎప్పుడు సంబద్ధములు.**

51. జీవించియున్న ఎవరేని వ్యక్తి అభిప్రాయము సంబంధమైనపుడెల్లను, ఆ అభిప్రాయమునకు గల ఆధారములు గూడ సంబద్ధములైనవగును.

## ఉదాహరణము

ఒక నిపుణుడు, తన అభిప్రాయమును ఏర్పరచుకొను నిమిత్తము తాను చేసిన ప్రయోగములను వివరించవచ్చును.

## శీలము ఎప్పుడు సంబద్ధము

**ఆరోపించిన నడవడిని రుజువుచేయుటకు శీలము సివిలు కేసులలో అసంబద్ధము.**

52. ప్రసక్తిలో ఉన్న ఎవరేని వ్యక్తిపై ఆరోపింపబడిన నడవడిని, సంభావ్యము లేక అసంభావ్యము చేయునదిగా అతని శీలము ఉన్నదను సంగతి, ఇతర విధముగా సంబద్ధమైన సంగతులవల్ల అట్టి శీలము బహిర్గతమైనంత మేరకు తప్ప, సివిలు కేసులలో అసంబద్ధమగును.

**మునుపటి సచ్ఛీలము క్రిమినలు కేసులలో సంబద్ధము.**

53. నేరముమోపబడిన వ్యక్తి సచ్ఛీలుడను సంగతి క్రిమినలు చర్యలలో సంబద్ధమగును.

**మునుపటి దుశ్శీలము ప్రత్యుత్తరముగా తప్ప సంబద్ధము కాదు.**

54. నేరము మోపబడిన వ్యక్తి దుశ్శీలుడు అను సంగతి, అతడు సచ్ఛీలుడని సాక్ష్యము ఈయబడినే తప్ప క్రిమినలు చర్యలలో అసంబద్ధమగును, అట్లు సాక్యము ఈయబడిన సందర్భమునందది సంబద్ధమైనదగును.

విశదీకరణము 1.— ఎవరేని వ్యక్తియొక్క దుశ్శీలమే ఒక వివాదాంశ సంగతిగానున్నట్టి కేసులకు ఈ పరిచ్ఛేదము వర్తించదు.

విశదీకరణము 2.— దోషియను పూర్వ నిర్ణయము దుశ్శీలతకు సాక్ష్యముగా సంబద్ధమగును.

**శీలము నష్టపరిహారముపై ప్రభావము చూపుట.**

55. ఏ వ్యక్తియొక్క శీలమైనను, అతనికి రావలసిన నష్టపరిహారపు మొత్తముపై ప్రభావము చూపునదిగా ఉన్నదను సంగతి సివిలు కేసులలో సంబద్ధమగును.

విశదీకరణము:— పరిచ్ఛేదములు 52, 53, 54 మరియు 55 లలో "శీలము" అను పదపరిధిలో ఖ్యాతి, స్వభావము — రెండును చేరియుండును, అయితే 54వ పరిచ్ఛేదములోని నిబంధనానుసారముగా తప్ప, సాధారణ ఖ్యాతిని, సాధారణ స్వభావమును గూర్చిమటుకే సాక్ష్యము ఈయవచ్చును కాని, ఖ్యాతినైనను స్వభావమునైనను తెలియజేయు ప్రత్యేక కార్యములను గూర్చి సాక్ష్యము ఈయరాదు.

# భాగము—II

## రుజువును గురించి

## అధ్యాయము—3

## రుజువు చేయనక్కర లేని సంగతులు

56. న్యాయస్థానము న్యాయికావలోకనము చేయు సంగతిని దేనినైనను రుజువు చేయనక్కరలేదు. న్యాయికావలోకనము చేయదగిన సంగతిని రుజువుచేయనక్కరలేదు

57. న్యాయస్థానము ఈ క్రింది సంగతులను న్యాయికావలోకనము చేయవలెను: — న్యాయస్థానము, న్యాయికావలోకనము చేయవలసిన సంగతులు

(1) భారత రాజ్యక్షేత్రమునందు అమలులోనున్న అన్ని శాసనములు;

(2) యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటుచే చేయబడిన లేక ఇక మీదట చేయబడు అన్ని పబ్లికు చట్టములు, మరియు న్యాయికావలోకనము చేయవలెనని యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటు ఆదేశించిన అన్ని స్థానిక చట్టములు, వైయక్తిక చట్టములు;

(3) భారతీయ సేన, నౌకాబలము, లేక వైమానిక బలము పాటించు యుద్ధ నియమావళి;

(4) యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటు యొక్క, భారత దేశ సంవిధానసభయొక్క, పార్లమెంటు యొక్క, మరియు తత్సమయమున అమలునందున్న ఏవేని శాసనముల క్రింద ఒక రాజ్యమునందు, లేక భారతదేశమునందు స్థాపించబడిన శాసన మండలుల యొక్క కార్యకలాప సరళి;

(5) యునైటెడ్ కింగ్‌డమ్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ అండ్ ఐర్లండులో, తత్సమయమున నున్న సార్వభౌముని, సింహాసనారోహణము, మరియు రాజహస్తాక్షరము;

(6) ఆంగ్లేయ న్యాయ స్థానములు న్యాయికావలోకనము జేయు అన్ని మొహరులు, భారత దేశములోని అన్ని న్యాయస్థానముల మరియు కేంద్ర ప్రభుత్వము లేక క్రౌన్ రిప్రజెంటేటివు యొక్క ప్రాధికారము ద్వారా స్థాపింపబడి భారతదేశము వెలుపలనున్న అన్ని న్యాయస్థానముల మొహరులు మరియు నౌకాధికరణ సముద్రీయ అధికారిత గల న్యాయస్థానముల మొహరులు మరియు పబ్లికు నోటరీల మొహరులు, మరియు సంవిధానముద్వారాగాని, యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటు యొక్క చట్టము ద్వారా గాని, భారతదేశములో శాసనమువలె అమలుకలిగియున్న చట్టము లేక వినియమము ద్వారాగాని, ఏ వ్యక్తికైనను ఉపయోగించుటకు ప్రాధికారమీయబడినట్టి అన్ని మొహరులు;

(7) ఏదేని రాజ్యములో ఏదేని పబ్లికు పదవియందున్న వ్యక్తులు అట్టి పదవికి నియమితులైన విషయము ఏదేని రాజపత్రములో అధిసూచింపబడినచో, వారి పదారోహణము, పేరు, బిరుదములు, కృత్యములు మరియు సంతకములు;

(8) భారత ప్రభుత్వముచే గుర్తింపబడిన ప్రతి రాజ్యము యొక్క లేక ప్రతి సార్వభౌముని యొక్క ఉనికి, బిరుదము మరియు జాతీయ పతాకము;

(9) కాల విభాగములు, ప్రపంచ భౌగోళిక విభాగములు, ప్రజా ఉత్సవములు, ఉపవాస దినములు మరియు, రాజపత్రములో అధిసూచింపబడిన సెలవుదినములు.

(10) భారత ప్రభుత్వ ఆధిపత్యము క్రింద ఉన్న రాజ్యక్షేత్రములు.

(11) భారత ప్రభుత్వమునకును ఏదేని ఇతర రాజ్యము లేక వ్యక్తుల సముదాయమునకును మధ్య యుద్ధ ప్రారంభము, కొనసాగింపు మరియు విరమణము;

(12) న్యాయస్థానపు సభ్యుల మరియు అధికారుల యొక్కయు, వారి డిప్యూటీల, అధీనస్థ అధికారుల సహాయకుల యొక్కయు, న్యాయస్థానపు ఆదేశికలను అమలు పరచువని చేయుచున్న అధికారులందరి యొక్కయు, మరియు న్యాయస్థాన సమక్షమున హాజరగుటకు లేక పనిచేయుటకు శాసనము ద్వారా ప్రాధికారమీయబడిన అడ్వకేట్లు, అటార్నీలు, ప్రోక్టార్లు, వకీళ్లు, ప్లీడర్లు, తదితర వ్యక్తుల యొక్కయు పేర్లు.

(13) భూమిపై లేక సముద్రముపై మార్గ నియమము.

ఈ సందర్భములన్నింటిలోను మరియు లోక చరిత్ర, సాహిత్యము, విజ్ఞానశాస్త్రము లేక కళకు సంబంధించిన అన్ని విషయములలోను సముచితమైన సంప్రదింపు గ్రంథములను లేక దస్తావేజులను న్యాయస్థానము అనుసరించవచ్చును.

ఏ వ్యక్తియైనను ఏదేని సంగతి న్యాయికావలోకనము చేయుమని న్యాయస్థానమును కోరినచో, న్యాయస్థానము అట్లు చేయుటకై తనకు వీలు కలిగించుటకు ఆవశ్యకమని తాను తలచునట్టి ఏదేని గ్రంథమును, లేక దస్తావేజును అట్టి వ్యక్తి దాఖలు చేసిననే తప్ప, మరియు దాఖలు చేయునంతవరకు, అట్లు చేయుటకు నిరాకరించవచ్చును.

ఒప్పుకొన్న సంగతులను రుజువు చేయనక్కర లేదు.

58. ఏ చర్యలోనైనను, అందలి పక్షకారులు లేక వారి ఏజెంట్లు ఆకర్ణన సమయమున ఒప్పుకొనుటకు అంగీకరించినట్టి, లేక ఆకర్ణన సమయమునకు పూర్వము తాము చేవ్రాలు చేసిన ఏదైన వ్రాత ద్వారా ఒప్పుకొనుటకు వారు అంగీకరించినట్టి, లేక తత్సమయమున అమలునందుండు వాదపత్ర నియమానుసారము వారు తమ వాద పత్రముల ద్వారా ఒప్పుకొన్నట్లు భావింపబడునట్టి, ఏ సంగతినైనను రుజువు చేయనక్కరలేదు. అయితే ఒప్పుకొనబడిన సంగతులను అట్టి ఒప్పుకోలుద్వారా కాక అన్యథా రుజువు చేయవలెనని న్యాయస్థానము, తన వివేచనానుసారము, కోరవచ్చును.

## అధ్యాయము—4

## వాగ్రూప సాక్ష్యమును గురించి

వాగ్రూప సాక్ష్యముచే సంగతులను రుజువు చేయుట.

59. దస్తావేజులలోని విషయములను తప్ప, అన్ని సంగతులను వాగ్రూప సాక్ష్యముచే రుజువు చేయవచ్చును.

వాగ్రూప సాక్ష్యము ప్రత్యక్షమైనదై యుండవలెను.

60. అన్ని సందర్భములలోను, అవి ఎట్టివైనను, వాగ్రూప సాక్ష్యము ప్రత్యక్షసాక్ష్యముగా యుండవలెను, అనగా,—

అది, చూడగలిగిన సంగతిని గురించినదైనచో, దానిని తాను చూచినానని చెప్పునట్టి సాక్షియొక్క సాక్ష్యమై యుండవలెను;

అది, వినగలిగిన సంగతిని గురించినదైనచో, దానిని తాను వినినానని చెప్పునట్టి సాక్షియొక్క సాక్ష్యమై యుండవలెను;

అది, మరేదేని ఇంద్రియము ద్వారా లేక మరేదేని రీతిగా గ్రహింపదగిన సంగతిని గురించినదైనచో, దానిని తాను ఆ ఇంద్రియము ద్వారా గాని ఆ రీతిగాగాని గ్రహించినానని చెప్పునట్టి, సాక్షియొక్క సాక్ష్యమై యుండవలెను;

అది, ఒక అభిప్రాయమును, లేక ఆ అభిప్రాయము కలుగుటకుగల ఆధారములను గురించినదైనచో, ఆ ఆధారములపై ఆ అభిప్రాయమును కలిగియున్న వ్యక్తి యొక్క సాక్ష్యమై యుండవలెను:

అయితే, సామాన్యముగా విక్రయింపబడెడు ఏదేని గ్రంథమునందు వ్యక్తపరచబడిన నిపుణుల అభిప్రాయములను మరియు అట్టి అభిప్రాయములు కలుగుటకుగల ఆధారములను, ఆ గ్రంథకర్త మరణించినచో లేక అతని జాడతెలియక పోయినచో, లేక సాక్ష్యము ఇచ్చుటకు అతడు అశక్తుడైనచో లేక న్యాయస్థానము అయుక్తమని తలచునంతటి జాప్యము గాని, వ్యయముగాని లేకుండ అతనిని సాక్షిగా పిలువజాలనిచో, అట్టి గ్రంథములను దాఖలు చేయుటద్వారా రుజువు చేయవచ్చును.

అంతేగాక ఇంకను, వాగ్రూప సాక్ష్యము, ఒక దస్తావేజును గురించికాక ఏదేని ఇతర భౌతిక వస్తువు ఉన్నదాయను లేక దాని పరిస్థితియెట్టిదను విషయమును గురించినదైనచో న్యాయస్థానము, సబబని తలచినచో, అట్టి భౌతిక వస్తువును తమ తనిఖీ నిమిత్తము తేవలెనని కోరవచ్చును.

## అధ్యాయము—5

## దస్తావేజీ సాక్ష్యమును గురించి

దస్తావేజులలోని విషయములను రుజువు చేయుట.

61. దస్తావేజులలోని విషయములను ప్రాథమిక లేక ద్వితీయక సాక్ష్యముచే రుజువు చేయవచ్చును.

ప్రాథమిక సాక్ష్యము.

62. ప్రాథమిక సాక్ష్యము అనగా, న్యాయస్థానము యొక్క తనిఖీ కొరకు దాఖలు చేయబడిన దస్తావేజు అని అర్థము.

విశదీకరణము 1.— దస్తావేజు అనేక భాగములుగ నిష్పాదింపబడినచో ప్రతియొక భాగము, ఆ దస్తావేజుకు ప్రాథమిక సాక్ష్యమగును.

ఒక దస్తావేజు ఎదురు-ప్రతితోనిష్పాదింపబడి, పక కారులలో ఒకరిచే లేక కొందరిచే మాత్రమే ఒక్కొక్క ఎదురు-ప్రతి నిష్పాదింపబడినపుడు, అట్టి ఒక్కొక్క ఎదురు-ప్రతి దానిని నిష్పాదించిన పక్షకారులపై ప్రాథమిక సాక్ష్యమగును.

విశదీకరణము 2.— ముద్రణము, శిలాముద్రణము, ఛాయాచిత్రణములకు వలె ఒక ఏకరూప ప్రక్రియ ద్వారా అనేక దస్తావేజులు చేయబడినప్పుడు, ప్రతియొకటియు మిగతావాటిలోని విషయములకు ప్రాథమిక సాక్ష్యమగును, కాని మాతృకయైన ఒకే దస్తావేజునకు అవి అన్నియు నకళ్ళు అయినప్పుడు, అవి ఆ మాతృకలోని విషయములకు ప్రాథమిక సాక్ష్యము కావు.

ఉదాహరణము

ఒకే మాతృక నుండి ఒకే సమయమున ముద్రింపబడిన అనేక ప్రకటనపత్రములు ఒక వ్యక్తి స్వాధీనములో ఉన్నట్లు నిరూపింపబడినది. ఆ ప్రకటనపత్రములలో ఏ ఒకటియైనను తక్కిన వాటిలో దేని యందలి విషయములకైనను ప్రాథమిక సాక్ష్యమగును, కాని, వాటిలో ఏ ఒకటియు మాతృకలోని విషయములకు ప్రాథమిక సాక్ష్యము కాదు.

63. ద్వితీయక సాక్ష్యము అనగా, మరియు అందు చేరియుండునవి,— ద్వితీయక సాక్ష్యము.

(1) ఇందు ఇటు పిమ్మట గల నిబంధనల క్రింద ఈయబడిన ధ్రువీకృతమైన నకళ్ళు ;

(2) నకలు నిర్దుష్టమైనదిగాఉండునట్లు స్వతః అవే సమకూర్చగల యాంత్రిక ప్రక్రియల ద్వారా మాతృక నుండి చేయబడిన నకళ్లు మరియు అట్టి నకళ్లతో సరిపోల్చబడిన నకళ్లు;

(3) మాతృక నుండి చేయబడినట్టి లేక దానితో సరిపోల్చబడినట్టి నకలు ;

(4) దస్తావేజు ఎదురు-ప్రతులను వాటిని నిష్పాదించని పక్షకారులకు వ్యతిరేకముగా ఉపయోగించినప్పుడు. ఆ ఎదురు-ప్రతులు;

(5) ఒక దస్తావేజును స్వయముగా చూచిన ఎవరేని వ్యక్తి అందలి విషయములను గూర్చి చెప్పిన వాగ్రూప వృత్తాంతములు.

ఉదాహరణములు

(ఏ) ఒక మాతృక యందలి విషయములకు దాని ఛాయా చిత్రము, వాటి రెంటిని సరిపోల్చక పోయినను, ఛాయాచిత్రిత వస్తువు మాతృకయేయని రుజువు చేయబడినచో, ద్వితీయక సాక్ష్యమగును.

(బీ) నకళ్లు తీయుయంత్రముతో ఒక జాబుయొక్క నకలు తయారు చేయబడినప్పుడు, ఆనకలుతో సరిపోల్చబడిన నకలు, నకళ్ల యంత్రముతో తీసినట్టి నకలు మాతృకయైన జాబునుండి తయారు చేయబడినదని నిరూపింపబడినచో, ఆ జాబులోని విషయములకు ద్వితీయక సాక్ష్యమగును.

(సీ) ఒక నకలు నుండి ఎత్తివ్రాయబడి, ఆ పిమ్మట మాతృకతో సరిపోల్చబడిన నకలు ద్వితీయక సాక్ష్యమగును, కాని అట్లు మాతృకతో సరిపోల్చబడని నకలు, అది దేనినుండి ఎత్తి వ్రాయబడినదో ఆ నకలు మాతృకతో సరిపోల్చబడినప్పటికినీ, మాతృకకు ద్వితీయక సాక్ష్యము కాదు.

(డీ) మాతృకతో సరిపోల్చబడిన ఒక నకలును గూర్చిన వాగ్రూప వృత్తాంతముగాని, మాతృకయొక్క ఛాయాచిత్రమును గూర్చిన లేక యంత్రకృతమైన నకలును గూర్చిన వాగ్రూప వృత్తాంతముగాని, మాతృకకు ద్వితీయక సాక్ష్యము కాదు.

64. ఇందు ఇటు పిమ్మట పేర్కొనబడిన సందర్భములలో తప్ప, దస్తావేజులను ప్రాథమిక సాక్ష్యముతో రుజువు చేయవలెను. ప్రాథమిక సాక్ష్యముచే దస్తావేజుల రుజువు.

65. ఈ క్రింది సందర్భములలో, ఒక దస్తావేజు యొక్క ఉనికిని గూర్చి గాని, స్థితినిగూర్చిగాని, అందలి విషయములను గూర్చి గాని ద్వితీయక సాక్ష్యము ఈయవచ్చును: దస్తావేజులకు సంబంధించిన ద్వితీయక సాక్ష్యమును ఈయునగు సందర్భములు.

(ఏ) మాతృక—

ఆ దస్తావేజు ఎవరికి వ్యతిరేకముగా రుజువు చేయవలసియున్నదో ఆ వ్యక్తి యొక్క, లేక న్యాయస్థానపు ఆదేశికకు అందుబాటులో లేనట్టి, లేదా లోబడియుండనట్టి ఎవరేని వ్యక్తి యొక్క, లేక

ఆ దస్తావేజును దాఖలు చేయుటకు శాసనరీత్యాబాధ్యుడై యున్న ఎవరేని వ్యక్తి యొక్క

స్వాధీనములోనైనను అధికారాధీనములోనైనను ఉన్నట్లు నిరూపింపబడి లేక కాన్పించి, 66వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన నోటీసు ఈయబడిన పిమ్మట అట్టి వ్యక్తి దానిని దాఖలు చేయనప్పుడు :

(బీ) ఆ దస్తావేజు ఎవరికి వ్యతిరేకముగా రుజువు చేయబడినదో ఆ వ్యక్తిచేగాని అతని హితప్రతినిధిచే గాని మాతృక యొక్క ఉనికి, స్థితి, లేక అందలి విషయములు వ్రాతమూలముగా ఒప్పుకొనబడినట్లు రుజువు చేయబడినపుడు;

(సీ) మాతృక నాశనమయినపుడు, లేక లభ్యముకాక పోయినప్పుడు, లేక దానిలోని విషయములను గురించి సాక్ష్యము నొసగ జూపు పక్షకారుడు, తన తప్పిదము లేక నిర్లక్ష్యము వలననే ఉత్పన్నమైనది కావట్టి ఏదేని ఇతర కారణమువలన, మాతృకను యుక్తమైన గడువులోగా దాఖలు చేయలేనప్పుడు,

(డీ) స్వభావమును బట్టి మాతృక, సులభముగా కదలించుటకు వీలులేనిదె వపుడు,

(ఈ) మాతృక, 74వ పరిచ్ఛేద భావములో ఒక పబ్లికు దస్తావేజు అయినప్పుడు,

(ఎఫ్) ధ్రువపరచబడిన నకలువు సాక్ష్యముగా ఒసగుటకు ఈ చట్టము ద్వారాగాని భారతదేశమునందు అమలులోనున్న ఏదేని ఇతర శాసనము ద్వారాగాని, అనుమతింపబడిన దస్తావేజుగ మాతృకయున్నప్పుడు,

(జీ) న్యాయస్థానములో సుకరముగా పరీక్షింప వీలులేనివగు అనేక ఖాతాల, లేక ఇతర దస్తావేజుల రూపములో మాతృకయుండి, రుజువు చేయవలసిన సంగతి స్థూలముగా వాటి అన్నిటి ఫలితమయినప్పుడు,

(ఏ) (సీ) మరియు (డీ) సందర్భములలో, దస్తావేజులలోని విషయములకు ఏ ద్వితీయక సాక్ష్యమైనను స్వీకారయోగ్య మగును.

సందర్భము (బీ) లో వ్రాతమూలమైన ఒప్పుకోలు స్వీకార యోగ్యమగును.

సందర్భము (ఈ) లేక (ఎఫ్) లో దస్తావేజు యొక్క ధ్రువపరచబడిన నకలు స్వీకారయోగ్యమగును, కాని, ఇతరరకపు ద్వితీయక సాక్ష్యము ఏదియు స్వీకార యోగ్యము కాదు.

సందర్భము (జీ) లో దస్తావేజుల స్థూల ఫలితమును గురించి వాటిని పరీక్షించి నట్టియు, అట్టి దస్తావేజులను పరీక్షించుటయందు ప్రవీణుడైనట్టియు ఎవరేని వ్యక్తి సాక్ష్యము ఈయవచ్చును.

దాఖలు చేయుటకు ఇచ్చు నోటీసును గురించిన నియమములు.

66. 65వ పరిచ్ఛేదపు ఖండము (ఏ) లో నిర్దేశింపబడిన దస్తావేజులలోని విషయములకు ద్వితీయక సాక్ష్యము నొసగదలచు పక్షకారుడు ఆ దస్తావేజు ఎవరి స్వాధీనము లేక అధికారాధీనములో ఉన్నదో ఆ పక్షకారునకు గాని అతని ఆటార్నీకి లేక ప్లీడరుకు గాని ఆ దస్తావేజును దాఖలు చేయవలసినదిగా శాసనము ద్వారా విహితము చేయబడిన నోటీసును ముందుగా ఇచ్చిననే తప్ప, మరియు శాసనము ద్వారా నోటీసు ఏదియు విహితము చేయబడనిచో, అప్పుడు, ఆ కేసుయొక్క పరిస్థితుల దృష్ట్యా న్యాయస్థానము యుక్తమని తలచు నట్టి నోటీసును ముందుగా ఇచ్చియున్ననే తప్ప, అట్టి ద్వితీయక సాక్ష్యమును ఒసగరాదు.

అయితే, ఈ క్రింది సందర్భములందు దేనిలోనైనను, న్యాయస్థానము అట్టి నోటీసును ఈయ వక్కర లేదని తలచు ఏ ఇతర సందర్భములో నైనను, ద్వితీయక సాక్ష్యమును స్వీకారయోగ్యమొనర్చుటకై అట్టి నోటీసును ఈయనక్కర లేదు :

(1) రుజువు చేయవలసిన దస్తావేజే ఒక నోటీసు అయినపుడు:

(2) కేసు స్వభావమును బట్టి, ఆదస్తావేజును దాఖలు చేయవలసినదిగా తనను కోరుదురని ఎదిరి—పక్షకారుడు తప్పక ఎరిగి యుండునప్పుడు;

(3) కపటముతో లేక బలప్రయోగముతో మాతృకను ఎదిరి — పక్షకారుడు తన స్వాధీనము జేసి కొనినట్లు కాన్పించినప్పుడు, లేక అట్లు రుజువు చేయబడినప్పుడు:

(4) న్యాయస్థానములో, ఎదిరి—పక్షకారుని వద్ద గాని అతని ఏజెంటు వద్ద గాని మాతృక ఉన్నప్పుడు:

(5) ఆ దస్తావేజు పోయినదని ఎదిరి—పక్షకారుడు, లేక అతని ఏజెంటు ఒప్పుకొనినప్పుడు:

(6) దస్తావేజు యొక్క స్వాధీనము కలిగియున్న వ్యక్తి, న్యాయస్థానపు ఆదేశికకు అందుబాటులో లేనప్పుడు, లేక అట్టి ఆదేశికకు లోబడియుండనప్పుడు.

దాఖలుచేయబడిన దస్తావేజుపై సంతకము చేసినట్లు లేక దానిని వ్రాసినట్లు చెప్పబడిన వ్యక్తి యొక్క సంతకము లేక దస్తూరీని రుజువు చేయుట.

67. ఏ వ్యక్తియైనను ఒక దస్తావేజుపై సంతకము చేసినాడని లేక దానిని పూర్ణత: గాని భాగతః గాని వ్రాసినాడని చెప్పబడినచో, ఆ సంతకము గాని, ఎంతమేరకు ఆ వ్యక్తియొక్క దస్తూరీలో ఉన్నట్లుగ చెప్పబడినదో అంతమేరకు ఆ దస్తావేజులోని దస్తూరీ గాని అతని దస్తూరీ లో ఉన్నటు గా రుజువు చేయవలెను.

68. శాసనప్రకారము ఒక దస్తావేజు సాక్ష్యాంకము చేయబడ వలసియున్నచో, సాక్ష్యాంక మొనర్చిన ఏ సాక్షియైనను జీవించియుండి, న్యాయస్థానపు ఆదేశికకు లోబడినవాడై సాక్ష్యము ఈయగలిగి ఉన్నప్పుడు, దస్తావేజు నిష్పాదనమును రుజువు పరచుటకు సాక్ష్యాంక మొనర్చిన సాక్షులలో కనీసము ఒకరిని రప్పించు వంతవరకు, ఆ దస్తావేజును సాక్ష్యముగా ఉపయోగించరాదు : (శాసన ప్రకారము సాక్ష్యాంకము చేయబడ వలసిన దస్తావేజు యొక్క నిష్పాదనమును రుజువు చేయుట.)

అయితే, వీలునామా కాక భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1908, (1908 లోని 16వ చట్టము) యొక్క నిబంధనల ప్రకారము రిజిస్టరు కాబడిన ఏ దస్తావేజు యొక్క నిష్పాదనమునైనను రుజువు చేయుటకు, అది ఏ వ్యక్తిచే నిష్పాదింపబడినట్లు తాత్పర్య మిచ్చుచున్నదో ఆ వ్యక్తి తాను నిష్పాదనము చేయలేదని సవిశేషముగా తెల్పిననే తప్ప సాక్ష్యాంకమొనర్చిన సాక్షిని రప్పించుట ఆవశ్యకముకాదు.

69. సాక్ష్యాంకమొనర్చిన సాక్షులెవరును దొరకనిచో లేక దస్తావేజు యునైటెడ్‌కింగ్‌డమ్‌లో నిష్పాదింపబడినట్లున్నచో సాక్ష్యాంకమొనర్చిన సాక్షులలో కనీసము ఒక సాక్షి యొక్క సాక్ష్యాంకమైనను అతని దస్తూరిలో ఉన్నట్లును, ఆ దస్తావేజును నిష్పాదించిన వ్యక్తి సంతకము ఆ వ్యక్తి దస్తూరిలో ఉన్నట్లును రుజువుచేయవలెను. (సాక్ష్యాంకమొనర్చిన సాక్షి దొరకనిచో రుజువు.)

70. సాక్ష్యాంక మొనర్పబడిన ఒక దస్తావేజును తానే నిష్పాదించినట్లు పక్షకారుడు ఒప్పుకొనినచో, శాసన ప్రకారము ఆ దస్తావేజు సాక్ష్యాంక మొనర్పబడ వలసినదైయున్నను, ఆ దస్తావేజును అతడే నిష్పాదనము చేసినాడని అతనికి వ్యతిరేకముగా రుజువు చేయుటకు ఆ ఒప్పుకోలు సరిపోవును. (సాక్ష్యాంక మొనర్పబడిన దస్తావేజును నిష్పాదించినట్లు పక్షకారుని ఒప్పుకోలు.)

71. సాక్ష్యాంక మొనర్చిన సాక్షి దస్తావేజు యొక్క నిష్పాదనము జరుగలేదనినను లేక జ్ఞాపకములేదనినను దస్తావేజుయొక్క నిష్పాదనమును ఇతర సాక్ష్యముచే రుజువు చేయవచ్చును. (సాక్ష్యాంక మొనర్చిన సాక్షి నిష్పాదనము జరుగలేదన్నప్పుడు రుజువు.)

72. శాసన ప్రకారము సాక్ష్యాంక మొనర్పవలసిన అక్కర లేకున్నను సాక్ష్యాంక మొనర్పబడిన దస్తావేజును సాక్ష్యాంకమొనర్పబడకుండినఎట్లో అట్లే రుజువుచేయవచ్చును. (శాసనప్రకారము, సాక్ష్యాంకమొనర్ప నక్కర లేని దస్తావేజును రుజువు చేయుట.)

73. ఒక సంతకముగాని, వ్రాతగాని మొహరుగాని ఏవ్యక్తిచే వ్రాయబడినట్లు లేక వేయబడినట్లు తాత్పర్య మిచ్చుచున్నదో ఆ వ్యక్తిదేనా అను విషయము నిశ్చయించుటకు ఆ వ్యక్తిచే వ్రాయబడినట్లు లేక వేయబడినట్లు ఒప్పుకొనబడిన, లేక న్యాయస్థానమునకు తృప్తికరముగా రుజువుచేయబడిన ఏదేని సంతకము, వ్రాత లేక మొహరును, ఏదేని ఇతర ప్రయోజనమునకై అది దాఖలు చేయబడకున్నను లేక రుజువుచేయబడకున్నను, రుజువు చేయవలసిన దానితో సరిపోల్చవచ్చును. (సంతకము, వ్రాత లేక మొహరును, ఒప్పుకొనబడిన లేక రుజువు చేయబడిన ఇతర వాటితో సరిపోల్చుట.)

న్యాయస్థానములో హాజరైఉన్న ఏవ్యక్తినైనను, అట్టి వ్యక్తి వ్రాసినట్లు చెప్పబడిన ఏవేని పదములతో లేక అంకెలతో న్యాయస్థానమునకు సరిపోల్చి చూచుటకు వీలు కలిగించుటకై, ఏవేని పదములను లేక అంకెలను వ్రాయవలసినదిగా న్యాయస్థానము ఆదేశించవచ్చును.

ఈ పరిచ్ఛేదము, ఆవశ్యకమగు ఏవేని మార్పులతో. వేలిముద్రలకు కూడ వర్తించును.

## పబ్లికు దస్తావేజులు

74. ఈ క్రింది దస్తావేజులు పబ్లికు దస్తావేజులు: (పబ్లికు దస్తావేజులు.)

(1) (i) సార్వభౌమిక ప్రాధికారి కార్యములుగా లేక కార్యముల రికార్డులుగా ఉన్న దస్తావేజులు;

(ii) ఆధికారిక సంస్థల మరియు ట్రిబ్యూనళ్ళ యొక్క కార్యములుగా లేక కార్యముల రికార్డులుగా ఉన్న దస్తావేజులు; మరియు

(iii) భారతదేశములోని ఏదేని భాగము యొక్క లేక కామన్‌వెల్తు యొక్క లేక ఒక విదేశముయొక్క శాసన, న్యాయిక, కార్యపాలక వర్గముల పబ్లికు అధికారుల కార్యములుగా లేక కార్యముల రికార్డులుగా ఉన్న దస్తావేజులు;

(2) ఏ రాజ్యము నందైనను ఉంచబడిన ప్రైవేటు దస్తావేజుల పబ్లికు రికార్డులు.

75. ఇతర దస్తావేజులన్నియు ప్రైవేటు దస్తావేజులు అగును. (ప్రైవేటు దస్తావేజులు.)

పబ్లికు దస్తావేజులకు ధ్రువీకృతమైన నకళ్లు.

76. పబ్లికు దస్తావేజుయొక్క అభిరక్ష కలిగియున్న ప్రతిపబ్లికు అధికారియు ఆ దస్తావేజును తనిఖీచేయు హక్కు ఉన్నటి ఏ వ్యక్తియైనను తనను అడిగినమీదటఅందుకై శాసన బద్ధమైన ఫీజు చెల్లించిన పిదప ఆ వ్యక్తికి, ఆదస్తావేజు యొక్క నకలును అది అట్టి దస్తావేజునకైనను, సందర్భానుసారముగా,అందలి భాగమునకైనను సరియైన నకలు అని దానిఅడుగుభాగమున ధ్రువపత్రమును వ్రాసి ఈయవలెను, మరియు ఆ ధ్రువపత్రముమీద తేదీ వేసి అట్టి అధికారి తనపేరు, పదవిపేరు, వ్రాసి సంతకము చేయవలెను, మరియు మొహరును ఉపయోగించుటకు అట్టి అధికారికి శాసవరీత్యా ప్రాధికారమీయబడినపుడెల్లను, మొహరును వేయవలెను: ఇట్లు ధ్రువపరచబడిన నకళ్ళు ధ్రువీకృతమైన నకళ్ళు అనబడును.

విశదీకరణము:—పదవీ కర్తవ్యపు మామూలు సరళిలో అట్టి నకళ్ళను ఇచ్చుటకు ప్రాధికారము గల ఏ అధికారినైనను, ఈ పరిచ్ఛేదము యొక్క భావములో అట్టి దస్తావేజుల అభిరక్షను కలిగియున్నట్లు భావించవలెను.

ధ్రువీకృతమైన నకళ్లను దాఖలుచేయుటద్వారా దస్తావేజులను రుజువు చేయుట.

77. పబ్లికు దస్తావేజులలోని లేక అందలి భాగములలోని విషయములను రుజువు చేయుటకై వాటి నకళ్ళు అని తాత్పర్యమునిచ్చు ధ్రువీకృతమైన నకళ్ళను దాఖలు చేయవచ్చును.

అధికారికములగు ఇతర దస్తావేజులను రుజువు చేయుట.

78. ఈ క్రింది పబ్లికు దస్తావేజులను ఈ క్రింది విధముగా రుజువు చేయవచ్చును :—

(1) కేంద్ర ప్రభుత్వపు ఏదేని శాఖయొక్క లేక క్రౌన్ రెప్రజెంటెటివ్ యొక్క లేక ఏదేని రాజ్య ప్రభుత్వము యొక్క లేక ఏదేని రాజ్యప్రభుత్వపు ఏదేని శాఖయొక్క కార్యములు, ఉత్తరువులు లేదా అధిసూచనలు —

ఆయా శాఖల అధిపతులచే ధ్రువీకృతమైన ఆయా శాఖల రికార్డుల ద్వారా : లేక

అట్టి ఏదేని ప్రభుత్వముయొక్క లేక, సందర్భానుసారముగ, క్రౌన్ రెప్రజెంటెటివ్ యొక్క ఉత్తరువును బట్టి ముద్రింపబడినట్లు తాత్పర్యమునిచ్చు ఏదేని దస్తావేజు ద్వారా.

(2) శాసన మండలుల కార్యకలాపములు —

క్రమశ: ఆయా సంస్థల జర్నళ్ళ ద్వారా లేక ప్రచురించబడినట్టి చట్టముల లేదా వివరణముల ద్వారా లేక సంబంధిత ప్రభుత్వము యొక్క ఉత్తరువును బట్టి ముద్రింపబడినట్లు తాత్పర్యమునిచ్చు నకళ్ళ ద్వారా.

(3) సామ్రాట్టుచే లేక ప్రివీకౌన్సిలుచే లేక సామ్రాట్టుయొక్క ప్రభుత్వములోని ఏదేని శాఖచే జారీచేయబడిన అధిప్రఖ్యానములు, ఉత్తరువులు, లేదా నియమములు —

లండన్ గజెటునందలి విషయములకు నకళ్ల లేక సంగ్రహముల ద్వారా, లేక రాణిగారి ముద్రణాధికారిచే ముద్రింపబడినట్లు తాత్పర్యమునిచ్చు నకళ్ల, లేదా సంగ్రహముల ద్వారా.

(4) ఏదేని విదేశీయ కార్యపాలకవర్గపు చర్యలు లేక శాసనమండలి కార్యకలాపములు.—

ఆ కార్యపాలకవర్గము లేక శాసనమండలి యొక్క ప్రాధికారము క్రింద ప్రచురింపబడిన లేక ఆ దేశమునందు అట్లు ప్రచురింపబడినవిగా సామాన్యముగా గ్రహింపబడెడి జర్నళ్ల ద్వారా లేక ఆ దేశపు మొహరుతో గాని సార్వభౌముని మొహరుతో గాని ధ్రువీకృతమైన నకళ్ల ద్వారా లేక ఏదేని కేంద్ర చట్టములో అవిగుర్తింపబడుట ద్వారా.

(5) ఒక రాజ్యమునందలి ఏదేని పురపాలక సంస్థ కార్యకలాపములు,—
ఆ కార్యకలాపముల శాసనిక అభిరక్షకునిచే ధ్రువీకృతమైన వాటి నకలు ద్వారా లేక అటి సంస్థ ప్రాధికారమును బట్టి ప్రచురింపబడినట్లు తాత్పర్యమునిచ్చుచున్న ముద్రిత గ్రంథముద్వారా.

(6) ఒక విదేశమునందలి ఏదేని ఇతర రకపు పబ్లికు దస్తావేజులు,—
ఆ దస్తావేజు స్వభావము ఆ విదేశ శాసనానుసారము ఎట్టిదో రుజువుచేయబడిన మీదట, మాతృక ద్వారా లేక మాతృకయొక్క శాసనిక అభిరక్ష కలిగి యున్న అధికారిచే తగు రీతిగా ధ్రువీకృతమైన నకలుగా నోటరీ పబ్లికు యొక్క లేదా భారతీయకాన్సలు యొక్క లేదా భారతీయ దౌత్య ఏజెంటు యొక్క మొహరు గల ధ్రువపత్రముతో కూడినట్టియు, శాసన రీత్యా మాతృక యొక్క అభిరక్షకునిచే ధ్రువీకృతమైనట్టియు నకలు ద్వారా.

## దస్తావేజులను గూర్చి పురోభావనలు.

ధ్రువీకృతమైన నకళ్ళు యథార్థమైనవని పురోభావన

79. ఏదేని నిర్దిష్ట సంగతిని గూర్చి సాక్ష్యముగా స్వీకారయోగ్యమగునని శాసనము ద్వారా ప్రఖ్యానింపబడి ధ్రువపరచుటకు కేంద్రప్రభుత్వ ప్రాధికారము పొందినట్టి ఎవరేని కేంద్ర ప్రభుత్వ లేక రాజ్య ప్రభుత్వ అధికారిచేనైనను, ఎవరేని జమ్మూ—కాశ్మీరు రాజ్య అధికారిచేనైనను, తగురీతిగా ధ్రువీకరింపబడినట్లు తాత్పర్యమునిచ్చు ధ్రువ పత్రముగా, ధ్రువీకృత నకలుగా, లేక ఇతర దస్తావేజు గా తాత్పర్యము నిచ్చు ప్రతి దస్తావేజు యథార్థమైన దని న్యాయస్థానము పురోభావన చేయవలెను :

అయితే, అట్టి దస్తావేజు ఆ విషయమున శాసనము ద్వారా ఆదేశింపబడిన ప్రరూపమును సారతః కలిగియుండి శాసనము ద్వారా ఆదేశింపబడిన రీతిలో నిష్పాదింపబడినట్లు తాత్పర్యము నిచ్చుచున్నదిగా ఉండవలెను.

ఏదేని అట్టి దస్తావేజు ఏ అధికారిచే సంతకము చేయబడినట్లు లేక ధ్రువీకరింపబడినట్లు తాత్పర్యము నిచ్చుచున్నదో, ఆ అధికారి ఆ దస్తావేజు పై సంతకము చేసినపుడు అందు అతడుక్లెయిము చేసిన అధికారికప్రతిపత్తిని కలిగియుండెనని కూడ న్యాయస్థానము పురోభావన చేయవలెను.

80. ఒక న్యాయిక చర్యలోనైనను, సాక్ష్యము తీసికొనుటకు శాసనము ద్వారా ప్రాధికారము పొందిన ఎవరేని అధికారి సమక్షమున నైనను ఒక సాక్షిచే ఈయబడిన సాక్ష్యము యొక్క లేక ఆ సాక్ష్యపు ఏదేని భాగము యొక్క రికార్డుగా లేక జ్ఞాపనగాగాని, శాసనానుసారము తీసికొనబడిన ఎవరేని ఖైదీ యొక్క లేక నిందితుని యొక్క కథనముగా లేక నేరపు ఒప్పుకోలుగా గాని తాత్పర్యమునిచ్చుచూ, ఎవరేని న్యాయాధీశునిచే, లేక మేజిస్ట్రేటుచే లేక పైన చెప్పబడినట్టి ఎవరేని అధికారిచే సంతకము చేయబడినట్లు తాత్పర్యము నిచ్చు ఏదేని దస్తావేజు ఏదేని న్యాయస్థాన సమక్షమున దాఖలు చేయబడినపుడెల్లను, ఆ న్యాయస్థానము— సాక్ష్యపు రికార్డుగా దాఖలుచేయబడిన దస్తావేజులనుగూర్చి పురోభావన.

ఆ దస్తావేజు యథార్థమైనదనియు ఆ దస్తావేజు ఫలాని పరిస్థితులలో తీసికొనబడినదని దానిపై సంతకము చేసిన వ్యక్తి చేసినవిగా తాత్పర్యమునిచ్చుచూ చేయబడిన ఏవేని కథనములు నిజమైన వనియు, మరియు అట్టి సాక్ష్యము, కథనము, నేరపు ఒప్పుకోలు తగురీతిగా తీసికొనబడెననియు పురోభావన చేయవలెను.

81. లండన్ గజెటు, లేక ఏదేని అధికారిక గజెటు లేక బ్రిటిషు క్రౌన్ క్రింది ఏదేని కాలనీ, ఆశ్రిత దేశము, లేదా అధీన క్షేత్రమునకు చెందిన ప్రభుత్వ గజెటు అని గాని, ఒక వార్తాపత్రిక లేక జర్నలని గాని, రాణిగారి ముద్రణాధికారిచే ముద్రింపబడిన యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంటు యొక్క ప్రైవేటు చట్టపు నకలనిగాని తాత్పర్యమునిచ్చు ప్రతి దస్తావేజు, మరియు ఏదేని శాసన ప్రకారము ఉంచవలసిన ప్రరూపములో సారతః ఉంచబడి సముచిత అభిరక్ష నుండి దాఖలు చేయబడినచో, ఆ శాసన ఆదేశానుసారముగా ఎవరేని వ్యక్తి భద్రపరచవలసిన దస్తావేజు అని తాత్పర్యమునిచ్చు ప్రతి దస్తావేజు యథార్థమైనదని న్యాయస్థానము పురోభావన చేయవలెను. గజెట్లను, వార్తాపత్రికలను, పార్లమెంటు యొక్క ప్రైవేటు చట్టములను మరియు ఇతర దస్తావేజులను గూర్చి పురోభావన.

82. ఇంగ్లండు లేక ఐర్లండులో తత్సమయమున అమలు నందుండు శాసనమునుబట్టి ఇంగ్లండు లేక ఐర్లండునందలి ఏదేని న్యాయస్థానములో ఏవిషయమునైనను రుజువు చేయుటకై దస్తావేజును అధిప్రమాణిత మొనర్చు మొహరు లేక స్టాంపు, లేక సంతకమును గూర్చిగాని దస్తావేజుపై ఎవరి సంతకమున్నట్లున్నదో ఆ వ్యక్తిచే క్లెయిము చేయబడిన న్యాయిక లేక అధికారిక ప్రతిపత్తిని గూర్చి గాని రుజువుతో నిమిత్తము లేకుండా స్వీకార యోగ్యమైనదిగా తాత్పర్యము నిచ్చు దస్తావేజు ఏదైనను ఏదేని న్యాయస్థానసమక్షమున దాఖలు చేయబడినపుడు ఆన్యాయస్థానము అట్టి మొహరు లేక స్టాంపు లేక సంతకము యథార్థమైనదనియు ఆ దస్తావేజుపై సంతకము చేసినవ్యక్తి అతడు క్లెయిము చేసిన న్యాయిక లేక అధికారిక ప్రతిపత్తిని అతడు సంతకముచేసినపుడు కల్గియుండెననియు పురోభావన చేయవలెను. మొహరుయొక్క లేక సంతకము యొక్క రుజువులేకుండనే ఇంగ్లండులో స్వీకార యోగ్యమగు దస్తావేజును గూర్చి పురోభావన.

మరియు ఆ దస్తావేజు, ఇంగ్లండు నందుగాని, ఐర్లండునందుగాని, ఏప్రయోజనము కొరకు స్వీకారయోగ్యమగునో, ఆ ప్రయోజనము కొరకే స్వీకారయోగ్యమై యుండును.

83. కేంద్ర ప్రభుత్వము లేక ఏదేని రాజ్య ప్రభుత్వము యొక్క ప్రాధికారమునుబట్టి తయారు చేయబడినట్లు తాత్పర్యమునిచ్చు మ్యాపులు, లేక ప్లానులు అట్లు తయారుచేయబడినవనియు, నిర్దుష్టమైనవనియు న్యాయస్థానము పురోభావన చేయవలెను; కాని ఏదేని వ్యాజ్యము నిమిత్తము తయారుచేయబడిన మ్యాపులను లేక ప్లానులను నిర్దుష్టమైనవని రుజువుచేయవలెను. ప్రభుత్వ ప్రాధికారముచే తయారు చేయబడిన మ్యాపులను లేక ప్లానులను గూర్చి పురోభావన.

84. ఏదేని దేశపు ప్రభుత్వ ప్రాధికారము క్రింద ముద్రితమైనట్లు లేక ప్రచురితమైనట్లును, ఆ దేశపు శాసనములనువేటినైనను పొందుపరచినట్లును తాత్పర్యమునిచ్చు ప్రతి గ్రంథము, మరియు అట్టిదేశపు న్యాయస్థానపు నిర్ణయముల రిపోర్టులను పొందుపరచినట్లుతాత్పర్యము నిచ్చు ప్రతి గ్రంథము, యథార్థమైనదని న్యాయస్థానము పురోభావన చేయవలెను. శాసన సంచయములను మరియు, నిర్ణయముల రిపోర్టులను గూర్చి పురోభావన.

85. ఒకనోటరీపబ్లికు లేక ఏదేని న్యాయస్థానము, ఎవరేని న్యాయాధీశుడు, మేజిస్ట్రేటు, భారతకాన్సలు లేక వైస్-కాన్సలు లేక కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి యొక్క సమక్షమున నిష్పాదింపబడి అతనిచే అధిప్రమాణితము చేయబడిన ముఖ్త్యారునామాగా తాత్పర్యమునిచ్చు ప్రతి దస్తావేజు అట్లు నిష్పాదింపబడినట్లును, అధిప్రమాణిత మొనర్పబడినట్లును న్యాయస్థానము పురోభావన చేయవలెను. ముఖ్త్యారునామాలను గూర్చి పురోభావన.

విదేశపు న్యాయిక రికార్డుల యొక్క ధ్రువీకృతమైన నకళ్లను గూర్చి పురోభావన.

86. భారతదేశమునకు గాని, స్వామ్రాట్టు యొక్క అధినివేశములకు గాని చెందని ఏదేని దేశపు న్యాయిక రికార్డు దేనికైనను ధ్రువీకృతమైన నకలుగా తాత్పర్యమిచ్చు ఏదేని దస్తావేజు, అట్టి దేశమునందు న్యాయిక రికార్డుల నకళ్లను ధ్రువపరచుటకు సామాన్యముగా వాడుకలో నున్నరీతి ఇది అని, అట్టి దేశమునందు లేక అట్టి దేశము కొరకై ఉన్నట్టి ఎవరేని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిచే ధ్రువీకరింప బడినట్టిదగు ఏరీతిగానైనను ధ్రువపరచబడినదిగా తాత్పర్యమిచ్చుచో, ఆదస్తావేజు యథార్థమైన దనియు నిర్దుష్టమైనదనియు న్యాయస్థానము పురోభావన చేయ వచ్చును.

భారతదేశమునకుగాని లేక సామ్రాజ్ఞి యొక్క అధినివేశములకుగాని చెందని ఏదేని రాజ్య క్షేత్రమునకు లేక స్థలమునకు సంబంధించి సాధారణ ఖండముల చట్టము, 1897 (1897 లోని 10వ చట్టము) యొక్క 3వ పరిచ్ఛేదపు ఖండము (43) లోని నిర్వచనము ప్రకారము రాజకీయఏజెంటు అగు అధికారిని, ఆ రాజ్యక్షేత్రము లేక స్థలము చేరియున్నట్టి దేశమునందు, మరియు ఆదేశము కొరకు ఉన్నట్టి కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఈ పరిచ్ఛేదము నిమిత్తము భావించవలెను.

గ్రంథములను, మ్యాపులను, చార్టులనుగూర్చి పురోభావన.

87: ప్రజలకు గాని సర్వ సాధారణముగా గాని ఆసక్తికరమైన విషయముల సంబంధమున సమాచారము కొరకు న్యాయస్థానము సంప్రదించెడు ఏదేని గ్రంథము, మరియు తన తనిఖీకై దాఖలు చేయబడి సంబద్ధసంగతులైన కథనములు కలిగి ప్రచురింపబడిన ఏదేని మ్యాపు లేక చార్టు, అది ఏవ్యక్తిచే ఎప్పుడు, ఎచ్చట వ్రాయబడినదిగ లేక ప్రచురింపబడినదిగ తాత్పర్యమిచ్చుచున్నదో, అతనిచే అప్పుడు మరియు అచ్చట అది వ్రాయబడినదనియు, ప్రచురింపబడినదనియు న్యాయస్థానము పురోభావన చేయవచ్చును.

తంతి సందేశములను గూర్చి పురోభావన.

88. ఒక తంతి కార్యాలయమునుండి ఏవ్యక్తి చిరునామాకు పంపవలసినదిగ తాత్పర్యమిచ్చునో అతనికి పంపబడిన సందేశము, అది ఏ కార్యాలయమునుండి పంపబడినదిగ తాత్పర్యమునిచ్చునో ఆకార్యాలయమునుండి పంపబడుటకై ఒసగబడిన సందేశమునకు అనురూపముగా ఉన్నదని న్యాయస్థానము పురోభావన చేయవచ్చును. కాని, ఆ సందేశమును పంపుటకై అందించిన వ్యక్తిని గూర్చి న్యాయస్థానము ఎట్టి పురోభావనయు చేయరాదు.

దాఖలు చేయబడని దస్తావేజుల తగురీతి నిష్పాదన మున్నగు వాటిని గూర్చి పురోభావన.

89. దాఖలు చేయుమని కోరి, నోటీసు ఈయబడినపిమ్మట దాఖలు చేయని ప్రతి దస్తావేజును గూర్చి అది శాసన ప్రకారము సాక్ష్యాంకమైనదనియు, స్టాంపు అంటించబడి నిష్పాదింపబడెననియు న్యాయస్థానము పురోభావన చేయవలెను.

ముప్పది సంవత్సరముల క్రితపు దస్తావేజులను గూర్చి పురోభావన.

90. ముప్పది సంవత్సరముల క్రితపు దస్తావేజుగా తాత్పర్యమునిచ్చు లేక రుజువు చేయబడిన ఏదేని దస్తావేజు, ఆ ప్రత్యేకమైన కేసులో న్యాయస్థానము సముచితమైనదని తలచు ఏదేని అభిరక్షనుండి దాఖలు చేయబడినయెడల, అట్టి దస్తావేజులోని సంతకము మరియు ఇతర భాగము ఏదైనను ఏ ప్రత్యేక వ్యక్తి యొక్క దస్తూరిలో ఉన్నదిగ తాత్పర్యమిచ్చునో, ఆ వ్యక్తియొక్క దస్తూరిలో ఉన్నట్లును, మరియు నిష్పాదితమైన లేక, సాక్ష్యాంకమైన దస్తావేజు విషయములో, అది ఎవరిచే నిష్పాదితమైనదిగ మరియు సాక్ష్యాంకమైనదిగ తాత్పర్యమిచ్చునో ఆ వ్యక్తులచే తగురీతిగ నిష్పాదితమైనట్లును, సాక్ష్యాంకమైనట్లును న్యాయస్థానము పురోభావన చేయవచ్చును.

విశదీకరణము:— దస్తావేజులు సహజముగా ఏ స్థలమున, ఏ వ్యక్తి అభిరక్షలో ఉండవలెనో, అచటను అతని అభిరక్షలోను ఉన్నచో, అవి సముచిత అభిరక్ష యందున్నట్లు చెప్పబడును; అయితే అభిరక్ష సక్రమముగా మొదలైనదని రుజువు చేయబడినచో, లేక ఆ ప్రత్యేక కేసు పరిస్థితులను బట్టి అది అట్లు మొదలై యుండుట సంభావ్యమని తోచుచో అట్టి ఏ అభిరక్షయు అనుచితమైనది కాదు.

ఈ విశదీకరణము 81వ పరిచ్ఛేదమునకు కూడ వర్తించును.

ఉదాహరణములు

(ఏ) భూరూప ఆస్తి చాలకాలమునుండి 'ఏ' స్వాధీనములో ఉన్నది. ఆ భూమికి సంబంధించిన తన హక్కు మూలములను చూపునట్టి పత్రములను తన అభిరక్ష నుండి అతడు దాఖలు చేయును. ఆ అభిరక్ష సముచితమైనది.

(బీ) 'ఏ' తాను తాకట్టుదారైయున్న భూరూప ఆస్తికి సంబంధించిన పత్రములను దాఖలు చేయును ఆ ఆస్తి తాకట్టుకర్త స్వాధీనములో ఉన్నది. ఆ అభిరక్ష సముచితమైనది.

(సీ) 'బీ' తో సంబంధముగల 'ఏ', 'బీ' స్వాధీనమందున్న భూములకు సంబంధించినవై తనవద్ద 'బీ' చే భద్రతకై ఉంచబడిన పత్రములను దాఖలు చేయును. ఆ అభిరక్ష సముచితమైనది.

## అ ధ్యా య ము - 6

## దస్తావేజీ సాక్ష్యము ఉన్నప్పుడు వాగ్రూపసాక్ష్య వర్జనమునుగురించి

91. ఒక కాంట్రాక్టు, లేక అనుదానము, లేక ఏదేని ఆస్తి సంబంధమైన ఇతర వ్యయనము యొక్క నిబంధనలు దస్తావేజు రూపము దాల్చినప్పుడును, ఏదేని విషయము శాసన ప్రకారము దస్తావేజు రూపములో ఉండవలసిన అన్ని సందర్భములలోను, అట్టి కాంట్రాక్టు యొక్క, అనుదానము యొక్క లేక ఆస్తి సంబంధమైన ఇతర వ్యయనము యొక్క నిబంధనలను గాని అట్టి విషయమును గాని రుజువు చేయుటకై ఆ దస్తావేజు తప్ప, లేక, ఇందలి పూర్వ నిబంధనల క్రింద ద్వితీయక సాక్ష్యము స్వీకారయోగ్యమగు సందర్భములలో ఆ దస్తావేజు నందలి అంశములను గురించి ద్వితీయక సాక్ష్యము తప్ప, ఏ ఇతర సాక్ష్యమును ఈయరాదు.

దస్తావేజు రూపమున ఉన్న కాంట్రాక్టుల, అనుదానముల మరియు ఆస్తిసంబంధమైన ఇతర వ్యయనముల యొక్క నిబంధనలను గూర్చి సాక్ష్యము.

మినహాయింపు 1.— శాసన ప్రకారము ఒక పబ్లికు అధికారిని వ్రాతమూలముగా నియమించవలసి యున్నప్పుడు, ఒకానొక వ్యక్తి అట్టి అధికారిగా వ్యవహరించినాడని నిరూపించినచో అతనిని నియమించినవ్రాతను రుజువుచేయ నక్కరలేదు.

మినహాయింపు 2.—భారత దేశములో ప్రొబేటు ఒసగబడిన వీలునామాలను ఆ ప్రొబేటు ద్వారా రుజువు చేయవచ్చును.

విశదీకరణము 1.—పైన తెలిపిన కాంట్రాక్టులు, అనుదానములు, లేక ఆస్తి వ్యయనములు ఒకే దస్తావేజులో ఉన్నట్టి సందర్భములకును, ఒకటికంటె ఎక్కువ దస్తావేజులలో ఉన్నట్టి సందర్భములకును, ఈ పరిచ్ఛేదము సమానముగ వర్తించును.

విశదీకరణము 2.—ఒకటికంటె ఎక్కువ మాతృకలు ఉన్న యెడల ఒక మాతృకను మాత్రమే రుజువు చేయవలసి యుండును.

విశదీకరణము 3.—ఈ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన సంగతులు కాక ఇతరమైనట్టి సంగతిని గూర్చిన కథనము, ఎటువంటి దస్తావేజులో ఉన్నను, ఆ సంగతిని గూర్చి వాగ్రూప సాక్ష్య స్వీకారమును వారించదు.

### ఉదాహరణములు

(ఏ) ఒక కాంట్రాక్టు అనేక జాబులచే ఏర్పడినచో, దానిని ఏర్పరచిన జాబు లన్నిటినీ రుజువు చేయవలెను.

(బీ) ఒక కాంట్రాక్టు వినిమయపత్రముచే ఏర్పడినచో ఆ వినిమయపత్రమును రుజువు చేయవలెను.

(సీ) ఒక వినిమయపత్రము మూడు ప్రతుల సెట్టుగా వ్రాయబడినచో, ఒకదానిని మాత్రమే రుజువు చేయవలసి యుండును.

(డీ) 'ఏ' కొన్ని నిబంధనల ప్రకారము నీలి మందును అంద జేయుటకు 'బీ' తో వ్రాతమూలముగ కాంట్రాక్టు చేసికొనును. ఆ కాంట్రాక్టులో 'బీ' మరొక సందర్భమున 'ఏ' కు వాగ్రూపమున చేసికొనిన కాంట్రాక్టు క్రింద ఇతర నీలిమందు మూల్యము చెల్లించినాడను సంగతి పేర్కొనబడినది.

ఆ ఇతర నీలిమందుకు ఏమియు చెల్లించలేదని వాగ్రూప సాక్ష్యము ఈయజూపిరి. ఆ సాక్ష్యము స్వీకారయోగ్యమై యుండును.

(ఈ) 'బీ' చెల్లించిన డబ్బుకు 'ఏ' ఒక రసీదును 'బీ' కి ఇచ్చును.

ఆ చెల్లింపును గూర్చి వాగ్రూప సాక్ష్యము ఈయజూపిరి. ఆ సాక్ష్యము స్వీకార యోగ్యమై యుండును.

92. అట్టి ఏదేని కాంట్రాక్టు, అనుదానము, లేక ఆస్తి సంబంధమైన ఇతర వ్యయనము యొక్క నిబంధనల గాని శాసన ప్రకారము దస్తావేజు రూపములో ఉండవలసిన ఏదేని విషయముగాని, కడపటి పరిచ్ఛేదము ననుసరించి రుజువు చేయబడినప్పుడు, దాని నిబంధనలను ఖండించు, లేక వాటిని మార్చు లేక వాటిలో చేర్చు లేక వాటినుండి తీసివేయు నిమిత్తము, ఏదేని వాగ్రూపమైన కరారు లేక కథనమును గూర్చి ఏ సాక్ష్యమును, అట్టి ఏదేని లిఖితమునకు చెందిన పక్షకారుల మధ్య లేక వారి హితప్రతినిధుల మధ్య, స్వీకరింపరాదు.

వాగ్రూప కరారును గూర్చిన సాక్ష్యమును వర్జించుట.

వినాయింపు (1):—ఏదేని దస్తావేజును చెల్లనిదిగా చేయునట్టి లేక దానికి సంబంధించి ఏ వ్యక్తికైనను ఏదేని డిక్రీకి, లేక ఉత్తరువునకుహక్కు కలిగించునట్టి ఏదేని సంగతిని —కపటము జడిపించుట, శాసన వైరుధ్యము తగురీతిలో నిష్పాదింపబడకుండుట, కాంట్రాక్టు చేసికొన్న ఏ పక్షకారునకైనను అసామర్థ్యము, ప్రతిఫలశూన్యత లేక నిష్ఫలత, లేక సంగతిని గురించి గాని శాసనమును గురించిగాని పొరపాటు మొదలగు వాటిని, రుజువు చేయవచ్చును.

వినాయింపు (2):— దస్తావేజులో ప్రస్తావింపబడనట్టియు అందలి నిబంధనలకు అసంగతముగా లేనట్టియు ఏదేని విషయమును గూర్చి వాగ్రూపమైన కరారు వేరే కలదని రుజువు చేయవచ్చును. ఈ వినాయింపు వర్తించునా లేదా అని పర్యాలోచించునపుడు న్యాయస్థానము, ఆ దస్తావేజు యొక్క లాంఛనయుక్తత ఏపాటిదో దృష్టి యందుంచు కొనవలెను.

వినాయింపు (3) :—అట్టి ఏదేని కాంట్రాక్టు, అనుదానము, లేక ఆస్తి వ్యయనము క్రింద ఏదేని బాధ్యత కలుగుటకు పూర్వమే నెరవేరవలసిన షరతులను గురించి ఏదేని వాగ్రూపమైన కరారు వేరే కలదని రుజువు చేయవచ్చును.

వినాయింపు (4) :—అట్టి ఏదేని కాంట్రాక్టు, అనుదానము, లేక ఆస్తి వ్యయనము, శాసన ప్రకారము వ్రాత మూలకముగా ఉండవలసిన సందర్భములలోను దస్తావేజుల రిజిస్ట్రీకరణమును గూర్చి తత్సమయమున అమలునం దుండు శాసనము ననుసరించి రిజిస్టరు చేయబడిన సందర్భములలోను తప్ప, ఏదేని అట్టి కాంట్రాక్టుకు, అనుదానము నకు, లేక ఆస్తి వ్యయనమునకు తరువాత దానిని రద్దు చేయుటకు లేక మార్పు చేయుటకు విస్పష్టమైన వాగ్రూప మైన కరారు వేరే కలదని రుజువు చేయవచ్చును.

వినాయింపు (5) :—ఏదేని కాంట్రాక్టులో అభివ్యక్తముగా పేర్కొనబడనట్టి ప్రసంగతులు మామూలుగా ఆ రకపు కాంట్రాక్టులకు ఏ వాడుక లేక ఆచారమును బట్టి చేర్చబడుచుండునో, ఆ వాడుక లేక ఆచారమును రుజువు చేయవచ్చును:

అయితే అట్టి ప్రసంగతిని చేర్చుట, ఆ కాంట్రాక్టు యొక్క అభివ్యక్త నిబంధనలకు విరుద్ధముగా గాని అసంగతముగా గాని ఉండరాదు.

వినాయింపు (6) ఉన్న సంగతులకు దస్తావేజులోని పదజాలము ఏ రీతిగా సంబంధించి యున్నదో తెలుపు నట్టి సంగతిని దేనినైనను రుజువు చేయవచ్చును.

## ఉదాహరణములు

(ఏ) కలకత్తానుండి లండన్ పోవు నౌకలలో ఉన్నట్టి సరుకులమీద ఒక భీమా పాలసీ తీసికొనబడినది. ఆ సరుకులు ఒకానొక నౌకలో పంపబడినవి. ఆ నౌక మునిగి పోయినది. వాగ్రూపముగా ఆ నౌక ఆ పాలసీనుండి మినహాయింపబడినదను సంగతిని రుజువు చేయరాదు.

(బీ) 1873 మార్చి 1వ తారీకున రూ. 1000–00లు 'బీ' కి చెల్లింతునని 'ఏ' వ్రాతమూలముగ బేషరతుగా కరారు చేసికొనును. మార్చి 31 వరకు ఆ డబ్బును చెల్లించకూడదని అదే సమయమున ఒక వాగ్రూపమైన కరారు జరిగినదను సంగతిని రుజువు చేయరాదు.

(సీ) రాంపూర్ టీ ఎస్టేట్ అనబడు ఒక ఎస్టేటు ఒక పత్రము ద్వారా విక్రయింపబడినది. విక్ర యింపబడిన ఆస్తి యొక్క మ్యాపు ఆ పత్రమునందు కలదు. ఆ మ్యాపులో చేరని కొంత భూమి ఆ ఎస్టేటు నందలి భాగముగా ఎల్లప్పుడుఎంచబడుచుండి, అదికూడా ఆ పత్రముద్వారా ఒసగ బడుటకు ఉద్దేశింపబడెనను సంగతిని రుజువు చేయరాదు.

(డీ) 'బీ' యొక్క ఆస్తియైన కొన్ని గనులలో త్రవ్వుకొనుటకు కొన్ని నిబంధనలపై 'బీ' తో వ్రాత మూలముగా 'ఏ' ఒక కాంట్రాక్టును చేసికొనును. ఆ గనుల విలువను గూర్చి 'బీ' చేసిన అసత్యవర్ణన వలన 'ఏ' అటు కాంట్రాక్టు చేసికొనుటకు ప్రేరేపింపబడెను. ఈ సంగతిని రుజువు చేయవచ్చును.

(ఈ) ఒక కాంట్రాక్టు యొక్క నిర్దిష్ట నిర్వర్తనమునకై 'బీ' పై 'ఏ' దావా వేసి ఆ కాంట్రాక్టులోని నిబంధనలలో ఒకటి పొరపాటున చొప్పింపబడినందున ఆ నిబంధన విషయమున ఆ కాంట్రాక్టును సరిచేయవలెనని కూడ ప్రార్థించును. ఆ కాంట్రాక్టును సరిచేయించుటకు హక్కు తనకు శాసన రీత్యా కలిగించజాలునట్టి పొరపాటు జరిగినదని 'ఏ' రుజువు చేయవచ్చును.

(ఎఫ్) ఒక జాబుద్వారా 'బీ' యొక్క సరుకులకై 'ఏ' ఆర్డరు ఇచ్చును. వెలను ఎప్పుడు చెల్లించవలెనను విషయమును గూర్చి ఆ జాబులో ప్రస్తావింపబడలేదు. ఆ సరుకులను అందజేయగా 'ఏ' వాటిని తీసికొనును. వాటి మూల్యమునకై 'ఏ' పై 'బీ' దావా వేయును. ఆ సరుకులు కొంత గడువు వరకు అరువుగా ఈయబడినవనియు, ఆ గడువు ఇంకను ముగియలేదనియు 'ఏ' నిరూపించవచ్చును.

(జీ) 'ఏ' ఒక గుర్రమును 'బీ' కి విక్రయించును. అది రోగము లేనిదని వ్రాతపూర్వకముగా పూచీపడును. "రూ. 500 లకు ఒక గుర్రము 'ఏ' నుండి కొనబడినది." అను మాటలుగల ఒక కాగితమును 'బీ' కి 'ఏ' ఇచ్చును. 'బీ' ఆ వ్రాతపూర్వకమైన పూచీని రుజువు చేయవచ్చును.

(హెచ్) 'బీ' వద్ద గదులను 'ఏ' బసకై అద్దెకు తీసికొని "గదులు, మాసమునకు రూ. 200-00" అని కార్డుపై వ్రాసి 'బీ' కి ఇచ్చును. ఈ నిబంధనలలో కొంతవరకు భోజనవసతి కూడ చేరియున్నదను వ్రాతపూర్వకమయిన కరారును 'ఏ' రుజువు చేయవచ్చును.

'బీ' వద్ద గదులను ఒక సంవత్సరము వరకు 'ఏ' బసకై అద్దెకు తీసికొనును, మరియు ఒక అటార్నీచే తయారు చేయబడి సక్రమముగా స్టాంపు వేయబడిన ఒక కరారు వారి మధ్య జరుగును. అందు భోజనవసతి విషయమేమియు లేదు. భోజనవసతి ఆ నిబంధనలలో వ్రాతపూర్వకముగా చేర్చబడినదని 'ఏ' రుజువు చేయరాదు.

(ఐ) 'ఏ' తనకు రావలసిన బాకీనిమ్మని కోరుచూ ఆ డబ్బుకు ఒక రసీదు పంపును. 'బీ' ఆ రసీదును ఉంచుకొని, డబ్బును పంపడు. ఆ డబ్బు కొరకు వేయబడిన దావాలో 'ఏ' దీనిని రుజువు చేయవచ్చును.

(జే) 'ఏ' మరియు 'బీ' ఒకానొక అనిశ్చిత సంఘటన జరిగినపుడే అమలులోనికి వచ్చునట్లు వ్రాతమూలకముగ ఒక కాంట్రాక్టును చేసికొందురు. ఆ వ్రాతకాంట్రాక్టు 'బీ' వద్ద ఉంచగా దానినిబట్టి అతడు 'ఏ' పై దావా వేయును. అది ఏ పరిస్థితులలో 'బీ' కి ఒసగబడెనో 'ఏ' నిరూపించవచ్చును.

93. ఒక దస్తావేజులో వాడబడిన పదజాలము స్వతః సందిగ్ధార్థముగా నైనను లోప యుక్తముగా నైనను ఉన్నయెడల, దాని అర్థము చూపు లేక లోపములను పూరించు సంగతులను గురించి సాక్ష్యము ఈయరాదు. సందిగ్ధార్థముగల దస్తావేజును విశదీకరించు లేక సవరించు సాక్ష్యమును వర్జించుట

ఉదాహరణములు

(ఏ) 'ఏ' ఒక గుర్రమును "రూ. 1000-00లకు లేక రూ. 1,500-00"లకు 'బీ' కి విక్రయించుటకు వ్రాతమూలకమైన కరారు చేసికొనును.

ఆ రెండింటిలో ఈయవలసిన మూల్యము ఏదో నిరూపించుటకు సాక్ష్యము ఈయరాదు.

(బీ) ఒక పత్రములో ఖాళీలు ఉన్నవి. వాటిని ఎట్లు పూరించవలెనని ఉద్దేశింపబడెనో నిరూపించు సంగతులను గూర్చి సాక్ష్యమును ఈయరాదు.

94. ఒక దస్తావేజులో వాడబడిన పదజాలము స్వతః స్పష్టముగా ఉండి, ఉన్న సంగతులకు నిర్దుష్టముగా వర్తించునపుడు, అది అట్టి సంగతులకు వర్తించుటకు ఉద్దేశింపబడలేదని తెలుపుటకు సాక్ష్యమును ఈయరాదు. ఉన్నట్టి సంగతులకు దస్తావేజు వర్తింపరాదను సాక్ష్యము వర్జించుట.

ఉదాహరణము

"రాంపూరులో 100 బీఘాల వైశాల్యము గల నా ఎస్టేటును" 'ఏ' పత్రము ద్వారా 'బీ' కి విక్రయించును. 'ఏ' కు రాంపూర్ నందు 100 బీఘాల వైశాల్యము గల ఎస్టేటు లేదు. విక్రయింపదలచియుండిన ఎస్టేటు వేరే చోట వేరే వైశాల్యము గలదను సంగతిని గూర్చి సాక్ష్యమును ఈయరాదు.

95. ఒక దస్తావేజులో వాడబడిన పదజాలము స్వతః స్పష్టముగా ఉండియు, ఉన్న సంగతుల దృష్ట్యా అర్థ రహితమైనదిగా ఉన్నపుడు ఒక విలక్షణమైన అర్థమునందు అది వాడబడినట్లు తెలుపుటకు సాక్ష్యము ఈయవచ్చును. ఉన్న సంగతుల దృష్ట్యా అర్థరహితమగు దస్తావేజును గూర్చి సాక్ష్యము.

ఉదాహరణము

"కలకత్తాని నా యిల్లును" 'ఏ' పత్రము ద్వారా 'బీ' కి విక్రయించును.

'ఏ' కు కలకతాలో ఇల్లు లేదు. కాని అతనికి ఒక ఇలు హౌరాలో ఉన్నట్లును ఆ పత్రము నిష్పాదింప బడినప్పటినుండి అది 'బీ' స్వాధీనములోనికి వచ్చినట్లును కాన్పించును.

ఈ సంగతులను ఆ పత్రము హౌరాలోని ఇంటికి సంబంధించినదని తెలుపుటకు రుజువు చేయవచ్చును..

పలువురు వ్యక్తులలో ఒకరికి మాత్రమే వర్తించగల పదజాలము యొక్క వర్తింపును గూర్చిన సాక్ష్యము.

96. వాడబడిన పదజాలము పలువురు వ్యక్తులలో ఏ ఒకరికైనను లేక పెక్కు వస్తువులలో ఏఒకదానికైనను వర్తించుటకు ఉద్దేశింపబడినట్లు గను, ఒకరికంటె ఎక్కువమందికి లేక ఒకదానికంటే ఎక్కువ వాటికి వర్తించుటకు ఉద్దేశింపబడనట్లుగను, సంగతులు ఉన్నప్పుడు ఆ వ్యక్తులలో ఎవరికి లేక ఆ వస్తువులలో దేనికి ఆ పదజాలము వర్తించుటకు ఉద్దేశింపబడినదో తెలుపు సంగతులను గూర్చి సాక్ష్యము ఈయవచ్చును.

ఉదాహరణములు

(ఏ) ''నా తెల్ల గుర్రము''ను 'ఏ' రూ. 1,000-00 లకు 'బీ' కి విక్రయింతునని కరారు చేసికొనును. 'ఏ' కు రెండు తెల్ల గుర్రము లున్నవి. వాటిలో ఏది విక్రయింప ఉద్దేశింపబడినదో తెలుపు సంగతులను గూర్చి సాక్ష్యమును ఈయవచ్చును.

(బీ) 'ఏ' హైదరాబాదుకు 'బీ' వెంట పోవుటకు కరారు చేసికొనును. అది దక్కనులోని హైదరాబాదా సింధులోని హైదరాబాదా అను విషయమును గురించి తెలుపు సంగతుల సాక్ష్యము ఈయవచ్చును.

రెండు వర్గముల సంగతులలో ఏ ఒక్కదానికి కూడ అంత సవ్యముగా వర్తించనపుడు పదజాలపు వర్తింపును గూర్చిన సాక్ష్యము.

97. వాడబడిన పదజాలము ఉన్నసంగతులలో కొంతవరకు ఒక వర్గమునకు, మరికొంతవరకు వేరొక వర్గమునకు వర్తించునట్లును, అంతయు ఆ రెంటిలో ఏ ఒకదానికిని సవ్యముగా వర్తించనట్లును, ఉన్నపుడు, ఆ రెంటిలో దేనికి వర్తించుటకు ఆ పదజాలము ఉద్దేశింపబడినదో తెలుపుటకు సాక్ష్యమును ఈయవచ్చును.

ఉదాహరణము

''యక్స్' అనుచోట 'వై' ఆక్రమణములో ఉన్న నా భూమిని'' 'బీ' కి విక్రయించుటకు 'ఏ' కరారు చేసికొనును. 'ఏ' కు 'యక్స్' అనుచోట భూమి ఉన్నది, కాని అది 'వై' ఆక్రమణములో లేదు; మరియు అతనికి 'వై' ఆక్రమణములో గల భూమి ఉన్నది, కాని అది 'యక్స్' అనుచోట లేదు. అతడు వాటిలో దేనిని విక్రయింప ఉద్దేశించెనో తెలుపు సంగతులను గూర్చి సాక్ష్యమును ఈయవచ్చును.

సరిగా కనిపించని లిపి మొదలగువాటి అర్థమును గురించి సాక్ష్యము.

98. సరిగా కనిపించని లేక సామాన్యముగా బోధపడని లిపియొక్క అర్థమునైనను, విదేశములకు చెందినట్టి, వాడుకలో లేనట్టి, సాంకేతికమైనట్టి, స్థానికమైనట్టి మరియు మాండలికమైనట్టి పద ప్రయోగముల యొక్క అర్థమునైనను సంక్షేపాక్షరముల యొక్కయు విలక్షణార్థములో ప్రయోగింపబడిన పదములయొక్కయు అర్థము నైనను తెలుపుటకు సాక్ష్యమును ఈయవచ్చును.

ఉదాహరణము

'ఏ' అను శిల్పకారుడు ''నా శిల్ప సామగ్రిని'' విక్రయింతును అని 'బీ' తో కరారు చేసికొనును. 'ఏ' వద్ద శిల్పపు మూర్తులు, శిల్పములను చేయు పనిముట్లు, రెండును కలవు. అతడు వేటిని విక్రయించుటకు ఉద్దేశించెనో తెలుపుటకు సాక్ష్యము ఈయవచ్చును.

దస్తావేజు యొక్క నిబంధనలను మార్పు చేయు కరారును గూర్చి ఎవరు సాక్ష్యము ఈయవచ్చును.

99. ఒక దస్తావేజునకు పక్షకారులు కానటి వ్యక్తులు, లేక వారి హితప్రతినిధులు, ఆ దస్తావేజుతో సమకాలీనముగు, దాని నిబంధనలను మార్పు చేయు కరారును నిరూపించు వైఖరిగల ఏవేని సంగతులను గూర్చి సాక్ష్యమును ఈయవచ్చును.

ఉదాహరణము

'బీ' ఒకానొక రకపు ప్రత్తిని 'ఏ' కు విక్రయించుటకును, దానిని అందజేసిన మీదట దాని మూల్యమును పొందుటకును, 'ఏ' 'బీ' లు వ్రాతమూలకమైన కాంట్రాక్టును చేసికొందురు. అదే సమయమున 'ఏ' కు మూడు మాసముల వరకు అరువు ఈయవలెనని వారు ఒక వాగ్రూపమైన కరారు చేసికొందురు. దీనిని 'ఏ' 'బీ'ల మధ్య నిరూపించుటకు వీలు లేదు, కాని అది 'సీ' హితములకు భంగకరమైనచో అతనిచే నిరూపింపబడవచ్చును.

వీలునామాలకు సంబంధించి భారత ఉత్తరాధికార చట్టములోని నిబంధనల వ్యావృత్తి.

100. ఈ అధ్యాయములో ఉన్నదేదియు, వీలునామాలను అన్వయించుటను గూర్చి భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925లోని 39వ చట్టము) యొక్క నిబంధనలలో గల దేనికైనను భంగము కలిగించునదిగా భావింపబడరాదు.

# భా గ ము – 3

సాక్ష్యమునొసగుట ; సాక్ష్య ప్రభావము

## అధ్యాయము–7

## రుజువు భారమును గురించి

101. తాను కలవనెడి సంగతులు ఉండుటపై ఆధారపడి యున్న ఏదేని శాసనిక హక్కును లేక బాధ్యతను గూర్చి తీర్పు ఈయవలెనని ఏ దేని న్యాయస్థానమును కోరు వారెవరైనను ఆ సంగతులు ఉన్నట్లు రుజువు చేయ వలెను. రుజువు భారము.

ఏదేని సంగతియొక్క ఉనికిని ఒక వ్యక్తి రుజువు చేయవలసి యున్నపుడు దాని రుజువు భారము ఆ వ్యక్తిపై ఉన్నదని చెప్పబడును.

ఉదాహరణములు

(ఏ) ఒక నేరమును 'బీ' చేసెనని 'ఏ' చెప్పి, ఆ నేరమునకు 'బీ' కి శిక్ష విధించుచూ తీర్పు నొసగుమని 'ఏ' న్యాయస్థానమును కోరును.

ఆ నేరమును 'బీ' చేసెనని 'ఏ' రుజువు చేయవలెను.

(బీ) 'ఏ' కలవనెడు, 'బీ' లేవనెడు సంగతులను బట్టి, 'బీ' స్వాధీనములో ఉన్న ఒకానొక భూమిపై తనకు హక్కు ఉన్నదని తీర్పు నొసగుమని న్యాయస్థానమును 'ఏ' కోరును.

ఆ సంగతులు ఉన్నట్లు 'ఏ' రుజువు చేయవలెను.

102. ఒక దావాలో లేక చర్యలో ఇరు పక్షముల తరఫున సాక్ష్యము లేనపుడు ఎవరికి అపజయము కలుగునో, ఆ వ్యక్తిపై రుజువు భారము ఉండును. రుజువు భారము ఎవరిపై ఉండును.

ఉదాహరణములు

(ఏ) 'బీ' స్వాధీనములో నున్న ఒకానొక భూమికై 'బీ'తండ్రి యైన 'సీ' వీలునామా ద్వారా 'ఏ కు ఆభూమిని చెందజేసెనని చెప్పుచు 'బీ' పై 'ఏ' దావా వేయును.

ఇరు పక్షముల తరఫున సాక్ష్యము ఈయబడనిచో 'బీ'కి ఆ భూమిని తన స్వాధీనములో నిల్పుకొను హక్కు ఉండును.

అందువలన రుజువు భారము 'ఏ' పై ఉన్నది.

(బీ) ఒక బాండుమీద రావలసిన డబ్బుకై 'బీ' పై 'ఏ' దావా వేయును.

ఆ బాండు యొక్క నిష్పాదనము ఒప్పుకొనబడినది. కాని అది కపటముచే పొందబడినదని 'బీ' అనగా 'ఏ' కాదనును.

ఇరు పక్షముల తరఫున సాక్ష్యము ఈయబడనిచో బాండును గూర్చి వివాదము లేనందునను, కపటము రుజువు చేయబడనందునను 'ఏ' నెగ్గును.

అందువలన రుజువు భారము 'బీ' పై ఉన్నది.

103. ఏదేని ప్రత్యేక సంగతిని గూర్చిన రుజువు భారము, ఆ సంగతిని రుజువుచేయు భారము ఎవరేని ప్రత్యేక వ్యక్తిపై ఉండునని ఏదేని శాసనముచే నిబంధన చేయబడియున్ననే తప్ప, ఆ సంగతి ఉన్నట్లు విశ్వసించ వలసినదని న్యాయస్థానమును కోరెడు వ్యక్తిపై ఉండును. ప్రత్యేక సంగతిని గూర్చి రుజువు భారము.

ఉదాహరణములు

(ఏ) 'బీ' దొంగతనము చేసెనని అతనిపై 'ఏ' అభియోగమును తెచ్చి, 'బీ' తన దొంగతనమును 'సీ' ఎద ఒప్పుకొనినట్లు, విశ్వసించవలసినదని న్యాయస్థానమును కోరును. 'ఏ' ఆ ఒప్పుకోలును రుజువు చేయవలెను

(బీ) దొంగతనము జరిగినదనిచెప్పబడు సమయమున తాను వేరొకచోట ఉన్నట్లు విశ్వసించవలసినదని న్యాయస్థానమును 'బీ' కోరును. అతడు దానిని రుజువు చేయవలెను.

సాక్ష్యమును స్వీకార యోగ్యము చేయుటకు రుజువుచేయవలసిన సంగతిని రుజువు చేయు భారము.

104. ఏదేని ఇతర సంగతిని గూర్చి ఏ వ్యక్తి కైనను సాక్ష్యము నొసగుటకు వీలు కలిగించుటకై రుజువు చేయవలసిన ఏదేని సంగతిని రుజువుచేయు భారము అట్టి ఇతర సంగతిని గూర్చి సాక్ష్యమునొసగదలచు వ్యక్తిపై ఉండును.

ఉదాహరణములు

(ఏ) 'బీ' యొక్క మరణ వాఙ్మూలమును 'ఏ' రుజువు చేయగోరును. 'బీ' మరణించెనని 'ఏ' రుజువు చేయవలెను.

(బీ) పోగొట్టుకొనిన దస్తావేజులోని విషయములను ద్వితీయక సాక్ష్యముద్వారా 'ఏ' రుజువు చేయగోరును.

ఆ దస్తావేజును పోగొట్టుకొనినట్లు 'ఏ' రుజువు చేయవలెను.

విందితుని కేసు మినహాయింపుల క్రిందికి వచ్చునని రుజువు చేయు భారము.

105. ఒక వ్యక్తిపై ఏదేని అపరాధము మోపబడినపుడు, భారత శిక్షాస్మృతి 1860, (1860 లోని 45వ చట్టము) లోని సాధారణ మినహాయింపులలో దేని క్రిందికైనను, అదే స్మృతియొక్క ఏదేని ఇతర భాగములో గాని, ఆ అపరాధమును నిర్వచించు ఏదేని శాసనములో గాని, గల ప్రత్యేక మినహాయింపు లేక వినాయింపు దేని క్రిందికైనను ఆకేసును తెచ్చునట్టి పరిస్థితులు ఉన్నట్లు రుజువు చేయు భారము అవ్యక్తిపై ఉండును; మరియు న్యాయస్థానము, అట్టి పరిస్థితులు లేవని పురోభావన చేయవలెను.

ఉదాహరణములు

(ఏ) హత్యా నేరము మోపబడిన 'ఏ' ఆ కార్యపు స్వభావము, మతి స్థిమితము లేని కారణమున, తనకు తెలియలేదని చెప్పును.

రుజువు భారము 'ఏ' పై ఉండును.

(బీ) హత్యా నేరము మోపబడిన 'ఏ' తీవ్రము, ఆకస్మికమునగు ప్రకోపనము వలన ఆత్మనిగ్రహ శక్తిని తాను కోల్పోతినని చెప్పును.

రుజువు భారము 'ఏ' పై ఉండును.

(సీ) భారత శిక్షా స్మృతి 1860 (1860లోని 45వ చట్టము) యొక్క 325వ పరిచ్ఛేదములో, స్వచ్ఛందముగా దారుణమైన ఘాతను కలిగించువారెవరైనను, 335 వ పరిచ్ఛేదము వర్తించు సందర్భములో తప్ప కొన్ని శిక్షలకు లోనగుదురని నిబంధింపబడినది.

స్వచ్ఛందముగా దారుణమైన ఘాతను కలిగించినట్లు 325వ పరిచ్ఛేదము క్రింద 'ఏ' పై ఆరోపణ చేయబడినది.

335వ పరిచ్ఛేదము క్రిందికి ఆ కేసును తెచ్చే పరిస్థితులను రుజువు చేయు భారము 'ఏ' పై ఉండును.

ప్రత్యేకముగా ఒకరికి తెలిసి యున్న సంగతిని రుజువుచేయు భారము.

106. ఏదేని సంగతి ఎవరేని వ్యక్తికి ప్రత్యేకముగా తెలిసియున్నపుడు, ఆ సంగతిని రుజువు చేయు భారము అతనిపై ఉండును.

ఉదాహరణములు

(ఏ) ఒక కార్యమును, ఆ కార్యపు స్వభావము చేతను, పరిస్థితులచే తను సూచింపబడినది కాని ఏదేని ఇతర ఉద్దేశముతో ఒక వ్యక్తి చేసినపుడు ఆ ఉద్దేశమును రుజువు చేయు భారము అతనిపై ఉండును.

(బీ) రైలులో టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేసెనని 'ఏ' పై ఆరోపణము చేయబడినది తనవద్ద టిక్కెట్టు ఉండెనని రుజువు చేయు భారము అతనిపై ఉండును.

107. ఒకమనిషి జీవించియున్నాడా లేక మరణించెనా అను ప్రశ్న ఉత్పన్నమై, అతడు ముప్పది సంవత్సరములలోపల జీవించియుండెనని నిరూపింపబడినపుడు, అతడు మరణించెనని చెప్పు వ్యక్తిపై అట్లని రుజువుచేయు భారము ఉండును.

ముప్పదిసంవత్సరముల లోపల జీవించి యున్నట్లు తెలియుచున్న వ్యక్తియొక్క మరణమును రుజువుచేయు భారము.

108. అయితే, ఒక మనిషి జీవించియున్నాడా లేక మరణించెనా అను ప్రశ్న ఉత్పన్నమై, అతడు జీవించియుండియున్నచో, సహజముగా ఎవరికి అతని జాడను గూర్చి తెలిసి యుండెడిదో వారికి ఏడు సంవత్సరములుగా అతని జాడ తెలియరాలేదని రుజువుచేయబడినపుడు, అతడు జీవించియున్నాడని చెప్పు వ్యక్తిపైకి అట్లని రుజువు చేయు భారము మారును.

ఏడు సంవత్సరముల నుండి జాడ తెలియ రాని వ్యక్తి జీవించి యున్నట్లు రుజువు చేయు భారము.

109. వ్యక్తులు, భాగస్థులా, భూస్వాములు—కౌలుదార్లా, లేక యజమానులు—ఏజెంట్లా అను ప్రశ్న ఉత్పన్నమై, వారు అట్లుగా వ్యవహరించుచుండిరని నిరూపింపబడినపుడు, వారికి క్రమశః అట్టి పరస్పర సంబంధములు లేవనిగాని అంతమైనవనిగాని చెప్పువ్యక్తిపై అట్లని రుజువుచేయు భారము ఉండును.

భాగస్థులు, భూస్వాములు కౌలుదార్లు, యజమానులు ఏజెంట్లు—వీరి సంబంధమును గూర్చి రుజువు భారము

110. ఏవ్యక్తియైనను, అతని స్వాధీనము నందున్నట్లు నిరూపింపబడిన దేనికైనను సొంతదారా అను ప్రశ్న ఉత్పన్నమైనపుడు, అతడు సొంత దారు కాడని చెప్పువ్యక్తిపై అట్లని రుజువుచేయు భారము ఉండును.

స్వామ్యమును గూర్చి రుజువు భారము.

111. పక్షకారులలో ఒకరు మరొకరిపట్ల నమ్మకస్థుడుగా వ్యవహరించవలసియుండి, ఒక వ్యవహారము సద్భావముతో జరిగెనా అను ప్రశ్న వారిమధ్య ఉత్పన్నమైనయెడల, నమ్మకస్థుడుగా వ్యవహరించవలసిన పక్షకారుని పై ఆ వ్యవహారము సద్భావముతో జరిగెనని రుజువుచేయు భారము ఉండును.

పక్షకారొకరు నమ్మకస్థుడుగా వ్యవహరించవలసిన వ్యవహారములలో సద్భావపు రుజువు.

ఉదాహరణములు

(ఏ) ఒక క్లయింటు తన అటార్నీకి చేసిన విక్రయము సద్భావసమన్వితమా అను ప్రశ్న ఆ క్లయింటుచే తేబడిన దావాలో ఉత్పన్నమైనది. ఆ వ్యవహారము సద్భావసమన్వితమని రుజువుచేయుభారము ఆ అటార్నీపై ఉండును.

(బీ) అప్పుడే యుక్తవయస్కుడు అయిన కొడుకు, తన తండ్రికి చేసిన విక్రయము సద్భావసమన్వితమా అను ప్రశ్న ఆ కొడుకుచే తేబడిన దావాలో ఉత్పన్నమైనది. ఆ వ్యవహారము సద్భావ సమన్వితమని రుజువు చేయు భారము తండ్రిపై ఉండును.

112. ఏవ్యక్తియైనను, తన తల్లికి ఎవరేని పురుషునితో శాసనమాన్యమైన వైవాహిక స్థితి కొనసాగుచున్నప్పుడు గాని, ఆ వివాహము విచ్ఛిన్నమైన పిమ్మట తల్లి అవివాహితగా నుండగా రెండువందల ఎనుబది దినముల లోపల గాని, జన్మించినాడను సంగతి, అతనికి జన్మనొసగ గలిగిన ఏ సమయమునందైనను ఆవివాహితులిరువురికి పరస్పరసమాగమము జరుగలేదని నిరూపింపబడిననే తప్ప, అతడు ఆ పురుషుని ఔరససంతానమనుటకు నిశ్చాయక రుజువైయుండును.

సంతానము దాంపత్య స్థితిలో కలుగుట ఔరసత్వమునకు నిశ్చాయక రుజువు.

113. గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టము, 1935 (26 జార్జి 5 అ.2) యొక్క భాగము III ప్రారంభమగుటకు పూర్వము బ్రిటిషు రాజ్య క్షేత్రములోని భాగము ఏదైనను ఏదేని స్వదేశీ రాజ్యమునకు, రాజునకు లేక రాజ్యాధీశునకు, అధ్యర్పితము చేయబడినట్లు చూపు ఆధికారిక గజెటులోని అధిసూచన అట్టి అధిసూచనలో పేర్కొనబడిన తేదీన అట్టి రాజ్య క్షేత్ర అధ్యర్పణము శాసన మాన్యముగా జరిగినదనుటకు నిశ్చాయక రుజువైయుండును.

రాజ్యక్షేత్రపు అధ్యర్పణ యొక్క రుజువు.

113ఏ. ఒక స్త్రీ ఆత్మహత్య చేసికొనుటకు ఆమె భర్త గాని, అతని ఎవరేని బంధువుగాని దుష్ప్రేరణ చేసినాడా అను ప్రశ్న ఉత్పన్నమైయుండి ఆమెకు వివాహము జరిగిన తేదీనుండి ఏడు సంవత్సరముల కాలావధిలోపల ఆమె ఆత్మహత్య చేసికొనినట్లును, ఆమె భర్తగాని, అతని అట్టి బంధువు గాని ఆమెపట్ల క్రూరముగా ప్రవర్తించియుండినట్లును నిరూపింపబడినప్పుడు, న్యాయస్థానము ఆ కేసుయొక్క ఇతర పరిస్థితులన్నింటిని దృష్టియందుంచుకొని, అట్టి ఆత్మహత్యకు ఆమె భర్త గాని, అతని అట్టి బంధువు గాని దుష్ప్రేరణ చేసినట్లు పురోభావన చేయవచ్చును.

వివాహిత స్త్రీ ఆత్మహత్య చేసికొనుటకై దుష్ప్రేరణచేయుటను గూర్చి పురోభావన

విశదీకరణము :— ఈ పరిచ్ఛేదము నిమిత్తము, "క్రూరముగా" అను పదము భారత శిక్షా స్మృతి యొక్క పరిచ్ఛేదము 498—ఏ లో ఆ పదమునకు ఏ అర్థము కలదో ఆ అర్థమునే కలిగియుండును.

114. ప్రాకృతిక సంఘటనల యొక్కయు, మానవ ప్రవర్తన యొక్కయు, పబ్లికు మరియు ప్రైవేటు వ్యవహారముల యొక్కయు సామాన్య సరళిని దృష్టియందుంచుకొని న్యాయస్థానము ఆ ప్రత్యేక కేసులోని సంగతుల సందర్భమున జరిగియుండవచ్చునని తలచు ఏదేని సంగతి ఉండియుండునని పురోభావన చేయవచ్చును.

న్యాయస్థానము కొన్ని సంగతులు ఉండి యుండునని పురోభావన చేయవచ్చును.

న్యాయస్థానము ఇట్లని పురోభావన చేయవచ్చును :—

(ఏ) దొంగిలింపబడిన సరుకులు తన స్వాధీనమందుండుటకు తగుకారణమును చూపగలిగిననే తప్ప, వాటిని దొంగతనము జరిగిన వెంటనే స్వాధీనమందుగల మనిషి తానే దొంగయైయుండవలెను లేక దొంగిలింపబడినవని ఎరిగి యే ఆ సరుకులను తీసికొనియుండవలెను.

(బీ) సహాపరాధి చెప్పిన ముఖ్యవివరములను ఇతరసాక్ష్యముచే ధ్రువపరచిననే తప్ప, సహాపరాధి సాక్ష్యమును నమ్మరాదు.

(సీ) స్వీకరింపబడిన లేక పీటీ వ్రాయబడిన వినిమయపత్రము సరియైన ప్రతిఫలమునకే స్వీ*కరింపబడినది. లేక పీటీ వ్రాయబడినది.

(డీ) కొన్ని వస్తువులు లేక పరిస్థితులు మామూలుగా ఏ కాలావధిలోపల అంతమగునో, అంతకన్న తక్కువ కాలావధిలోపల అట్టి వస్తువు లేక పరిస్థితి ఉన్నట్లు నిరూపింపబడినచో అది ఇంకను ఉండియున్నది.

(ఈ) న్యాయిక కార్యములు, ఆధికారిక కార్యములు క్రమబద్ధముగా నిర్వర్తింపబడినవి.

(ఎఫ్) సామాన్య వ్యవహార సరళి ప్రత్యేక కేసులలో అనుసరింపబడినది.

(జీ) ఈయపీలుండియు ఒసగబడని సాక్ష్యము ఒసగబడుచో దానిని అపియుంచిన వ్యక్తికి ప్రతి కూలముగా ఉండును.

(హెచ్) బలవంతపెట్టి జవాబు చెప్పింప శాసనప్రకారమువీలులేని ప్రశ్నకు జవాబు చెప్పుటకు ఒకమనిషి నిరాకరించినచో, జవాబుచెప్పిన యెడల, ఆ జవాబు అతనికి ప్రతికూలముగా ఉండెడిది.

(ఐ) ఒకబాధ్యతను కలుగజేయు దస్తావేజు, ఆ బాధ్యత నెరవేర్చవలసిన వ్యక్తివద్ద ఉన్నచో ఆ బాధ్యత తీరిపోయినది.

అయితే న్యాయస్థానము తన సమక్షమున గల ప్రత్యేక కేసుకు అట్టి సూత్రములు వర్తించునా అని పర్యాలోచించునపుడు, ఈ క్రింది సంగతులవంటి వాటిని గూడ దృష్టియందుంచుకొనవలెను:—

ఉదాహరణము (ఏ) నుగూర్చి :—దొంగిలింపబడినవెంటనే ఒక గుర్తుపెట్టబడిన రూపాయి ఒక దుకాణదారు గల్లాపెట్టెలో ఉన్నది. అది తన స్వాధీనములోనికి ఎట్లువచ్చెనో అతడు నిర్దిష్టముగా చెప్పలేడు. కాని వర్తక సరళిలో నిరంతరాయముగా రూపాయలను అతడు తీసికొనుచునే ఉండును.

ఉదాహరణము (బీ) ని గూర్చి :— అత్యుత్తమ శీలసంపన్నుడగు 'ఏ' అను వ్యక్తి ఒకానొక యంత్రసముదాయమును అమర్చుటలో నిర్లక్ష్యముగా చేసిన కార్యము ద్వారా, ఒకమనిషి యొక్క మరణమునకు కారకుడయ్యెనని విచారణజరుగుచుండెను. 'ఏ' వలెనే ఉత్తమ శీలసంపన్నుడై ఆ అమర్చుటలో పాల్గొనిన 'బీ' అను వ్యక్తి జరిగిన దానిని యథాతథముగా వివరించి తాను, 'ఏ'—ఇరువురును జూపిన అజాగ్రత్తను ఒప్పుకొని సంజాయిషీ ఇచ్చును.

ఉదాహరణము (బీ) ని గూర్చి :— ఒకనేరము అనేకమంది వ్యక్తులచే చేయబడినది. ఆ నేరస్థులలో ముగ్గురు 'ఏ' 'బీ' 'సీ' అనువారు నేరము జరిగిన చోటనే పట్టుకొనబడి ఒకరినుండి ఒకరు వేరువేరుగా ఉంచబడిరి. వారిలో ప్రతి ఒక్కరు ఆ నేరమునందు 'డీ'కి పాత్ర ఉన్నట్లు ఆ నేరపు వృత్తాంతమును చెప్పినారు. మరియు వారు ముందుగా కూడబలుకుకొనిరనుటను అత్యంత అసంభావ్యము చేయునంతగా ఆ వృత్తాంతములు ఒకదాని నొకటి బలపరచుచున్నవి.

ఉదాహరణము (సీ)ని గూర్చి :— ఒక వినిమయపత్రము యొక్క డ్రాయర్అగు 'ఏ' అను నతడు, వ్యవహారచతురుడు. స్వీకర యగు 'బీ' అను వ్యక్తి 'ఏ' యొక్క ప్రభావమునకు పూర్తిగా లోనైనట్టి యువకుడు, అజ్ఞుడు.

ఉదాహరణము (డీ) ని గూర్చి:— అయిదు సంవత్సరములకు పూర్వము ఒకనది ఒకానొక మార్గమున ప్రవహించుచుండెనని రుజువుచేయబడినది. కాని ఆ తరువాత వరదలు వచ్చెననియు, అవి ఆ నది యొక్క ప్రవాహ మార్గమును మార్చియుండవచ్చుననియు తెలియుచున్నది.

ఉదాహరణము (ఈ) ని గూర్చి:—ఏ న్యాయిక కార్యమును గూర్చి అది క్రమబద్ధమైనదా అనుప్రశ్న ఉత్పన్నమైనదో ఆ కార్యము అసాధారణ పరిస్థితులలో చేయబడెను.

ఉదాహరణము (ఎఫ్) ని గూర్చి:— ఒకజాబు అందినదా అనునది ప్రశ్న. అది తపాలా పెట్టెలో వేయబడినదని నిరూపింపబడినది. కాని, అల్లర వలన తపాలా బట్వాడాకు ఆటంకము కలిగినది.

---

అపరాధిక శాసన (సవరణ) చట్టము 1983 (1983 లోని 43వ చట్టము) ద్వారా చేర్చబడినది.

*అపరాధిక శాసన (రెండవ సవరణ) చట్టము 1983లోని 460 చట్టము ద్వారా చేర్చబడినది.

ఉదాహరణము (జీ) ని గూర్చి.— విశేష ప్రాముఖ్యము లేని ఒక కాంట్రాక్టు మీద ఒక వ్యక్తిపై దావా వేయబడినది. కాంట్రాక్టుతో కొద్ది సంబంధముగల ఒక దస్తావేజును దాఖలు చేయుటకు అతడు నిరాకరించును. కాని ఆ దస్తావేజు అతని కుటుంబపు వారికి మనోవేదనను, అతని కుటుంబమునకు అపఖ్యాతిని కలిగించవచ్చును.

ఉదాహరణము (హెచ్)ని గూర్చి.— బలవంతముగా జవాబు చెప్పింప శాసనప్రకారమువీలులేని ప్రశ్నక జవాబు చెప్పుటకు ఒక మనిషి నిరాకరించును. కాని దానికి ఇచ్చే జవాబు, అడిగిన విషయముతో ఎట్టి సంబంధము లేని విషయములలో అతనికి నష్టము కలిగించవచ్చును.

ఉదాహరణము (ఐ) ని గూర్చి.—బాధ్యత నెరవేర్చవలసిన వ్యక్తి స్వాధీనములో ఒక బాండు ఉన్నది కాని, అతడు దానిని దొంగిలించి యుండ వచ్చుననునటు గా ఆ కేసు పరిస్థితులున్నవి.

114ఏ.భారత శిక్షాస్మృతి యొక్క 376వ పరిచ్ఛేదములోని ఉప పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ) లేక (బి) లేక (సీ) లేక (డి) లేక (ఈ) లేక (జీ) క్రింది మానభంగం అభియోగంలో నిందితుడు సంభోగము జరిపినాడనునది రుజువై. మానభంగమునకు గురియైనట్లు చెప్పబడిన స్త్రీ యొక్క సమ్మతి లేకుండ సంభోగము జరిగెనా అను ప్రశ్న ఉత్పన్నమైనపుడు ఆమె న్యాయస్థానము సమక్షమున తన సాక్ష్యములో తను అందుకు సమ్మతించలేదని తెల్పినచో న్యాయస్థానము ఆమె సమ్మతించలేదని పురోభావన చేయవలెను.

*కొన్ని మాన భంగ అభియోగంలో సమ్మతి లేకుండుటను గూర్చి పురోభావన—*

# అధ్యాయము—8

## వాదనిరోధకము

115. ఒక వ్యక్తి తాను చేసిన ప్రఖ్యానము ద్వారా గాని, తన కార్యము లేక కార్యలోపము ద్వారా గాని ఉద్దేశపూర్వకముగా, మరొక వ్యక్తిని ఒక విషయము నిజమని విశ్వసింపజేసి లేక విశ్వసించనిచ్చి అట్టి విశ్వాసముతో వ్యవహరింపజేసినయెడల లేక వ్యవహరించ నిచ్చినయెడల, అతనికిగాని అతని ప్రతినిధికి గాని, తనకును అట్టి వ్యక్తికిని, మధ్యగల లేక తనకును అట్టివ్యక్తి యొక్క ప్రతినిధికిని మధ్యగల ఏదేని దావా లేక చర్యలో అట్టి విషయము నిజము కాదనుటకు అనుమతి నొసగరాదు.

*వాద నిరోధకము.*

ఉదాహరణము

ఒకానొక భూమి 'ఏ' తనకు చెందినదని ఉద్దేశపూర్వకముగాను, అబద్ధమాడియు 'బీ' ని విశ్వసింపజేయును. అట్లు ప్రేరేపింపబడి 'బీ' ఆ భూమిని కొని వెలను చెల్లించును.

ఆ తరువాత ఆ భూమి 'ఏ' యొక్క ఆస్తి అగును. విక్రయ సమయమున తనకు హక్కుమూలము లేకుండెనను ఆధారముపై ఆ విక్రయమును రద్దు చేయించుటకు 'ఏ' యత్నించును. హక్కుమూలము తనకు లేకుండెనని రుజువు చేయుటకు అతనికి అనుమతి నొసగరాదు.

116. స్థిరాస్తి కౌలుదారునకు గాని అట్టి కౌలుదారు ద్వారా క్లెయిము చేయు వ్యక్తికిగాని, అట్టి కౌలు దారు యొక్క భూస్వామికి ఆ కౌలు మొదలైనపుడు అట్టి స్థిరాస్తిపై హక్కుమూలము లేదనుటకు, ఆ కౌలు కొనసాగుచుండు కాలమునందు అనుమతి నొసగరాదు; మరియు ఏదేని స్థిరాస్తిని స్వాధీనమునందుగల వ్యక్తి యొక్క లైసెన్సుతో దానియందు ప్రవేశించిన ఏ వ్యక్తికైనను, అట్టి లైసెన్సు అతనికి ఇచ్చినపుడు ఆ లైసెన్సు ఇచ్చిన వ్యక్తికి అటి స్వాధీనమునకు హక్కుమూలము లేదనుటకు అనుమతి నొసగరాదు.

*కౌలుదారునకు, స్వాధీనము గల వ్యక్తి యొక్క లైసెన్సుదారునకు వాద నిరోధకము.*

117. వినిమయ పత్ర డ్రాయరు దానిని వ్రాయుటకు గాని దానిపై పీటీ వ్రాయుటకు గాని అధికారము లేనివాడనుటకు ఆ వినిమయ పత్ర స్వీకర్త కెవరికిని అనుమతి నొసగరాదు, మరియు ఉపనిధానమును చేయుటకు లేక లైసెన్సును మంజూరు చేయుటకు ఆ ఉపనిధానము లేక లైసెన్సు మొదలైనపుడు తన ఉపనిధాతకు లేక లైసెన్సుదాతకు అధికారము లేకుండెననుటకు ఉపనిహితునికి గాని లైసెన్సుదారుకుగాని అనుమతి నొసగరాదు.

*వినిమయ పత్రపు స్వీకర్తకు, ఉపనిహితునకు లేక లైసెన్సుదారునకు వాద నిరోధకము.*

విశదీకరణము(1).—వినిమయ పత్ర స్వీకర్త ఆ పత్రము ఎవరిచే వ్రాయబడినట్లు తాత్పర్యము నిచ్చుచున్నదో ఆ వ్యక్తిచే వాస్తవముగా అది వ్రాయబడలేదనవచ్చును.

విశదీకరణము (2).—ఉప నిహితమైన సరుకులను ఒక ఉపనిహితి ఉపనిధాతకు కాక వేరొక వ్యక్తికి అప్పగించివచో ఆ ఉపనిహితమైన సరుకులను అప్పగించుకొనిన వ్యక్తికి ఉపనిధాతకు వ్యతిరేకముగా వాటిపై హక్కు యుండెనని రుజువు చేయవచును.

# అధ్యాయము—9

## సాక్షులను గురించి

సాక్ష్యమును ఎవరు ఈయవచ్చును.

118. లేత వయస్సు, అతి వార్ధక్యము, శారీరక లేక మానసిక వ్యాధి, లేక అదే రకపు ఏదేని ఇతర కారణము వలన తమను అడిగిన ప్రశ్నలను అర్థము చేసికొనజాలరనిగాని ఆ ప్రశ్నలకు హేతుబద్ధమైన జవాబులు ఈయలేరనిగాని న్యాయస్థానము తలచిననే తప్ప, సాక్ష్యము నిచ్చుటకు అందరు వ్యక్తులకు అర్హత గలదు.

విశదీకరణము.—ఉన్మత్తునికి తన ఉన్మత్తత వలన, తనను అడిగిన ప్రశ్నలు అర్థము గాక, వాటికి హేతుబద్ధమైన జవాబులు ఈయలేకుండిననే తప్ప, సాక్ష్యము నిచ్చుటకు అనర్హత లేదు.

మూగ సాక్షులు.

119. సాక్షి మాట్లాడలేని వాడైనచో, అర్థవంతమగు ఏదేని ఇతర రీతిగా అనగా, వ్రాయుట లేక సంజ్ఞలు చేయుటద్వారా తన సాక్ష్యమును ఈయవచ్చును, అయితే అట్టి వ్రాతను వ్రాయుట మరియు అట్టి సంజ్ఞలను చేయుట న్యాయస్థానములో బహిరంగముగా జరుగవలెను. ఇట్లు ఇచ్చిన సాక్ష్యమును వాఙ్మూల సాక్ష్యముగా భావించవలెను.

సివిలు దావాలోని పక్షకారులు, మరియు వారి భార్యలు లేక భర్తలు. క్రిమినలు విచారణలోనున్న వ్యక్తి యొక్క భర్త లేక భార్య.

120. అన్ని సివిలు చర్యలయందును దావాలోని పక్షకారులు, మరియు ఎవరేని ఆ దావాపక్షకారుని యొక్క భర్తయైనను భార్యయైనను అర్హతగల సాక్షులగుదురు. ఎవరేని వ్యక్తిపై జరుగుచున్న క్రిమినలు చర్యలయందు అట్టి వ్యక్తియొక్క భర్తయైనను భార్యయైనను అర్హతగల సాక్షియగును.

న్యాయాధీశులు మరియు మేజిస్ట్రేట్లు.

121. న్యాయాధీశుని లేక మేజిస్ట్రేటును ఎవరినైనను అట్టి న్యాయాధీశుడుగా లేక మేజిస్ట్రేటుగా న్యాయస్థానములో అతని ప్రవర్తనను గూర్చినట్టి, లేక అట్టి న్యాయాధీశుడుగా లేక మేజిస్ట్రేటుగా న్యాయస్థానములో అతనికి తెలియవచ్చిన ఏదేని విషయమును గూర్చినట్టి, ప్రశ్నలకు వేటికైనను జవాబు చెప్పవలసినదిగా,అతడు అధీనస్థుడుగా ఉన్న పై న్యాయస్థానపు ప్రత్యేక ఉత్తరువుపై తప్ప, బలవంతపెట్టరాదు. అయితే అతడు అట్లు వ్యవహరించుచుండగా అతని సమక్షమున జరిగిన ఇతర విషయములను గూర్చి అతనిని పరీక్షించవచ్చును.

ఉదాహరణములు :

(ఏ) 'బీ' అను మేజిస్ట్రేటుచే ఒక వాఙ్మూలము అనుచితముగా తీసికొనబడినదని సెషన్సు న్యాయస్థానములో తనపై జరుగుచున్న విచారణలో 'ఏ' చెప్పును. దీనిని గురించిన ప్రశ్నలకు జవాబు చెప్పవుని, వరిష్ఠ న్యాయస్థానపు ప్రత్యేక ఉత్తరువుపై తప్ప, 'బీ' ని బలవంతపెట్టరాదు.

(బీ) 'బీ' అను మేజిస్ట్రేటు సమక్షమున తప్పుడు సాక్ష్యము ఇచ్చెనని సెషన్సు న్యాయస్థానములో 'ఏ' పై నేరము మోపబడినది. వరిష్ఠ న్యాయస్థానపు ప్రత్యేక ఉత్తరువుపై తప్ప, 'బీ' ని 'ఏ' ఏమి చెప్పినాడని అడుగరాదు.

(సీ) ''బీ'' అను సెషన్సు న్యాయాధీశుని సమక్షమున విచారణ జరుగుచుండగా ఒక పోలీసు అధికారిని హత్య చేయుటకు ప్రయత్నించెనని ''ఏ'' పై సెషన్సు న్యాయస్థానములో నేరము మోపబడినది. జరిగిన దానిని గూర్చి ''బీ'' ని పరీక్షించవచ్చును.

వివాహితుల మధ్య సంసూచనలు.

122. వివాహితుడైన లేక వివాహితుడై యుండిన వ్యక్తి నెవరినైనను, తాను వివాహము చేసికొనిన లేక వివాహము చేసికొని యుండిన ఏ వ్యక్తిచేనైనను తన వైవాహిక స్థితి కొనసాగుచున్నపుడు తనకు చేయబడిన సంసూచనలను వెల్లడి చేయుమని బలవంతపెట్టరాదు, మరియు వివాహిత వ్యక్తుల మధ్య జరుగు దావాలలోను లేక వివాహిత వ్యక్తులలో ఒకరు మరొకరి పట్ల గావించిన ఏదేని నేరమును గూర్చిన అభియోగ చర్యలలోను తప్ప, అట్టి సంసూచనలను తెలియజేసిన వ్యక్తియొక్కలేక అతని హితప్రతినిధి యొక్క సమ్మతి లేనిదే, వాటిని వెల్లడి చేయుటకు అతనికి అనుమతి నొసగరాదు.

ప్రభుత్వ వ్యవహారము లను గూర్చిసాక్ష్యము.

123. ప్రభుత్వ వ్యవహారములకు సంబంధించిన ఏవేని అప్రచురిత అధికారిక రికార్డుల నుండి లభించిన సాక్ష్యమును దేనినైనను ఇచ్చుటకు, తత్సంబంధ శాఖాధికారి అనుజ్ఞతో తప్ప,ఎవరికిని అనుమతి నొసగరాదు. ఆ శాఖాధికారి యుక్తమని తనకు తోచినట్లు అనుజ్ఞను ఈయవచ్చును లేక నిరాకరించ వచ్చును.

124. ఏ పబ్లికు అధికారియైనను తనకు ఆధికారిక ప్రత్యయముతో చేయబడిన సంసూచనలను వేటినైనను వెల్లడి చేయుటవలన ప్రజాహితమునకు భంగము వాటిల్లునని తలచినపుడు, ఆ సంసూచనలను వెల్లడి చేయుమని అతనిని బలవంతపెట్టరాదు. అధికారిక సంసూచనలు

125. ఏదేని అపరాధము జరిగినదను సమాచారము ఏదైనను ఎవరేని మేజిస్ట్రేటుకు లేక పోలీసు అధికారికి ఎచటి నుండి లభించినదో చెప్పుమని అతనిని బలవంత పెట్టరాదు, మరియు పబ్లికు రెవెన్యూకు నష్టకరమగు ఏదేని అపరాధము జరిగినదను సమాచారము ఏదైనను ఎవరేని రెవెన్యూ అధికారికి ఎచటి నుండి లభించినదో చెప్పుమని అతనిని బలవంతపెట్టరాదు. అపరాధములు చేయుటను గూర్చిన సమాచారము.

విశదీకరణము:—ఈ పరిచ్ఛేదములో "రెవెన్యూ అధికారి" అనగా పబ్లికు రెవెన్యూకు సంబంధించిన ఏదేని శాఖ యొక్క కార్యకలాపములో గాని కార్యకలాపమును గూర్చి గాని నియుక్తుడైన ఎవరేని అధికారి అని అర్థము.

126. బారిస్టరుగా, అటార్నీగా, ప్లీడరుగా, లేక వకీలుగా నియుక్తుడగుటలోను, నియుక్తుని జేయు నిమిత్తమును, అతని క్లయింటుచే గాని క్లయింటు తరఫున గాని అతనికి ఈయబడిన సంసూచనను దేనినైనను వెల్లడి చేయుటకైనను, వృత్తి రీత్యా నియుక్తుడగుటలోను, నియుక్తుని జేయు నిమిత్తమును తెలియ వచ్చిన ఏదేని దస్తావేజులోని విషయములను గాని దస్తావేజు పరిస్థితినిగాని తెలుపుటకైనను, అట్లు నియుక్తుడగుటలోను నియుక్తుని జేయు నిమిత్తమును అతనిచే అతని క్లయింటుకు ఈయబడిన ఏదేని సలహాను వెల్లడి చేయుటకైనను, అతని క్లయింటు యొక్క అభివ్యక్త సమ్మతిలేనిదే, ఎట్టి సమయమునను అట్టి ఎవరేని బారిస్టరుకు, అటార్నీకి, ప్లీడరుకు, లేక వకీలుకు అనుమతి నొసగరాదు: వృత్తి సంబంధమైన సంసూచనలు.

అయితే, ఈ పరిచ్ఛేదములో నున్నదేదియు ఈ క్రింది వాటిని వెల్లడి చేయకుండుటకు రక్షణ కల్పించదు, ——

(1) శాసన విరుద్ధమైన ఏదేని ప్రయోజన సంసిద్ధికై చేయబడిన సంసూచనలు;

(2) ఎవరేని బారిస్టరు, ప్లీడరు, అటార్నీ లేక వకీలు తాను నియుక్తుడైన పిమ్మట తన నియుక్తతా సరళిలో ఏదేని నేరము లేక కపటము జరిగినట్లు గమనించిన ఏదేని సంగతి.

అట్టి సంగతి అతని క్లయింటుచే లేక క్లయింటు తరఫున అట్టి బారిస్టరు, ప్లీడరు, అటార్నీ లేక వకీలు యొక్క దృష్టికి తేబడినదా లేదా అనునది అప్రధానము.

విశదీకరణము:— ఈ పరిచ్ఛేదములో చెప్పబడిన బాధ్యత, ఆ నియుక్తి అంతమైన పిమ్మట కూడ కొనసాగు చుండును.

## ఉదాహరణములు.

(ఏ) 'ఏ' అను క్లయింటు 'బీ' అను అటార్నీతో "నేను కూట రచన చేసితిని, మీరు నా రక్షణకై వాదించ వలెనని కోరుచున్నాను" అని అనును.

దోషియని తెలిసిన మనిషి యొక్క రక్షణకై వాదించుట అపరాధాత్మకప్రయోజనము కాదు, కావున ఈ సంసూచనకు వెల్లడిచేయరానిదిగా రక్షణ గలదు.

(బీ) "ఏ" అను క్లయింటు 'బీ'అను అటార్నీతో "నేను ఒక కూట రచిత పత్రము నుపయోగించి ఆస్తి స్వాధీనమును పొంద వలెనని తలచు చున్నాను, ఆ పత్రముపై దావా వేయుటకు మిమ్ము అర్థించుచున్నాను." అని అనును.

ఈ సంసూచన అపరాధాత్మకప్రయోజనసంసిద్ధికై చేయబడినది కావున, వెల్లడిచేయరానిదిగా రక్షణలేదు.

(సీ) "ఏ" తన పైన ద్రవ్యాపహరణ ఆరోపణము చేయబడి యుండి తన రక్షణకై ఉత్తరవాదమునకు 'బీ' అను అటార్నీని పెట్టుకొనును. ఆ చర్యలు జరుగు చుండగా తాను నియుక్తుడైనపుడు "ఏ" యొక్క ఖాతా పుస్తకములో లేనట్టియు, "ఏ" చే ద్రవ్యాపహరణము చేయబడినట్లు చెప్పబడిన ఆ సొమ్ముకు "ఏ" పేర ఆ పుస్తకములో ఖర్చు వ్రాయబడినట్టియు ఒక నమోదుచేయబడినదని "బీ" గమనించును.

ఈ సంగతి "బీ" చే అతని నియుక్తతా సరళిలో గమనింపబడినదియు, ఆ చర్యలు ప్రారంభమైన పిమ్మట కపటము జరిగినదని నిరూపించునదియు కావున ఈ సంగతిని వెల్లడిచేయకుండ ఉంచుటకు రక్షణలేదు.

127. 126వ పరిచ్ఛేదపు నిబంధనలు దుబాసీలకును, బారిస్టర, ప్లీడర్ల, అటార్నీల మరియు వకీళ్ళ యొక్క గుమాస్తాలకును లేక సేవకులకును, వర్తించును. 126వ పరిచ్ఛేదము దుబాసీలు మొదలైన వారికి వర్తించుట.

**సాక్ష్యమును ఇచ్చుటకు స్వయముగా ఉద్యుక్తుడగుట విశేషాధికారమును వదలుకొనుటకాదు.**

128. ఒక దావాకు చెందిన పక్షకారుడెవరైనను, తనకు తానుగా గాని అన్యథా గాని సాక్ష్యమునిచ్చినచో, అందు వలన 126వ పరిచ్ఛేదములో పేర్కొనబడినట్టి వెల్లడినిచేయుటకు అతడు సమ్మతించినట్లు భావించరాదు, మరియు ఒక దావా లేక చర్యలోని పక్షకారుడెవరైనను అట్టి ఎవరేని బారిస్టరును, ప్లీడరును, అటార్నీని, లేక వకీలును సాక్షిగా పిలిచినచో, తన ప్రశ్నలకు జవాబుగానే తప్ప అట్టి బారిస్టరు, అటార్నీకి లేక వకీలుకు వెల్లడి చేయుటకు స్వేచ్ఛ లేని విషయములపై వారిని అతడు ప్రశ్నలు వేసినప్పుడు మాత్రమే అట్లు వెల్లడి చేయుటకు అతడు సమ్మతించినట్లు భావించవలెను.

**న్యాయసలహాదారులకు తెలుపబడిన గోప్యమైన సంసూచనలు.**

129. ఎవరినైనను, అతనికిని న్యాయవృత్తిలోని అతని సలహాదారువకును మధ్య గోప్యముగా తెలుపబడిన సంసూచనలను వెల్లడి చేయుమని బలవంత పెట్టరాదు; కాని, అతడు తానే స్వయముగాసాక్షిగవచ్చినట్టి సందర్భములో, అతడు ఇచ్చిన ఏదేని సాక్ష్యమును విశదీకరించుటకై అట్టిఏవేని సంసూచనలను వెల్లడి చేయుట అవసరమని న్యాయస్థానము భావించిన, వాటిని వెల్లడి చేయుమని బలవంత పెట్టవచ్చును, కాని ఇతర సంసూచనల విషయములో బలవంత పెట్టరాదు.

**పక్షకారుడు కానట్టి సాక్షియొక్క హక్కు మూలపు దస్తావేజులను దాఖలు చేయుట.**

130. దావాలో పక్షకారుడు కానటి ఏ సాక్షియు, ఏదేని ఆస్తికి తన హక్కు మూలములగు దస్తావేజులను గాని, ఏదేని ఆస్తికి గిర్వీదారుగా లేక తాకటు దారుగా తాను కలిగియున్న ఏదేని దస్తావేజునుగాని. దాఖలు చేసినచో తనను నేరములో ఇరికించు వైఖరి గల ఏదేని దస్తావేజునుగాని, అట్టి దస్తావేజులనుతాను దాఖలు చేయుదునని, దాఖలు చేయుమని కోరుచున్న వ్యక్తితోనైనను అతడు ఎవరి ద్వారా క్లెయిము చేయుచున్నాడో ఆ వ్యక్తి తోనైనను వ్రాతమూలకమైన కరారును చేసికొని యున్ననే తప్ప, దాఖలు చేయవలసినదని బలవంతపెట్టబడరాదు.

**ఇతర వ్యక్తి స్వాధీనములో ఉండియున్నచో దాఖలు చేయుటకు అతడు నిరాకరించదగిన దస్తావేజులను దాఖలు చేయుట.**

131. ఏ వ్యక్తియు తన స్వాధీనమందున్న దస్తావేజులను దాఖలు చేయవలసినదని, అవి ఎవరేని ఇతర వ్యక్తి స్వాధీనము నందుండియున్నయెడల, ఆఇతరవ్యక్తికి వాటిని దాఖలు చేయ నిరాకరించు హక్కు ఉండియుండెడినైనచో, వాటిని దాఖలుచేయుటకు కడపట పేర్కొనబడిన అట్టివ్యక్తియొక్క సమ్మతిలేనిదే, బలవంత పెట్టబడరాదు.

**జవాబిచ్చినచో నేరములో ఇరికించునని జవాబు చెప్పకుండుటకు సాక్షికి అనుమతి నీయరాదు.**

132. ఏదేని దావాలోనైనను ఏదేని సివిల్ లేక క్రిమినల్ చర్యలోనైనను వివాదాంశ విషయమునకు సంబద్ధమైన ఏదేని విషయమును గూర్చిన ప్రశ్నకు దేనికైనను సాక్షి ఇచ్చు జవాబు ఆ సాక్షిని నేరములో ఇరికించునని గాని, ప్రత్యక్షముగనైనను పరోక్షముగనైనను నేరములో ఇరికించు వైఖరి కలదనిగాని, అట్టి సాక్షిని ఏదో ఒకరకపు శాస్తికి లేక సమపహరణమునకు గురిచేయుననిగాని, ప్రత్యక్షముగనైనను పరోక్షముగనైనను అట్లు గురిచేయు వైఖరి కలదనిగాని ఆ సాక్షికి జవాబు నొసగకుండుటకు అనుమతి నీయరాదు :

**వినాయింపు**

అయితే, ఒక సాక్షిచే బలవంతముగా ఇప్పింపబడిన ఏ జవాబయినను అతనిని ఎట్టి అరెస్టుకు గాని అభియోగమునకు గాని గురిచేయదు. అట్టి జవాబుద్వారా తప్పడు సాక్ష్యము ఇచ్చెనను అభియోగము నందు తప్ప, అతనికి వ్యతిరేకముగా ఏ క్రిమినలు చర్యలోనైనను ఆ జవాబును రుజువు చేయరాదు.

**సహాపరాధి.**

133. నిందితునికి వ్యతిరేకముగా సాక్ష్యము నొసగుటకు సహాపరాధికి అర్హత యుండును, మరియు బలపరచు సాక్ష్యము లేకనే సహాపరాధియొక్క సాక్ష్యముపైననే నేర నిర్ణయము జరిగినంత మాత్రమున ఆ నిర్ణయము శాసన విరుద్ధమైనది కాదు.

**సాక్షుల సంఖ్య.**

134. ఏ కేసులోనైనను ఏదేని సంగతిని రుజువు చేయుటకు, ప్రత్యేకముగా ఇంతమంది సాక్షులు ఆవశ్యకమను నియమము లేదు.

# అధ్యాయము - 10

## సాక్షులను పరీక్షించుట గురించి.

**సాక్షులను హాజరుపెట్టి పరీక్షించ వలసిన అనుక్రమము.**

135. సివిలు మరియు క్రిమినలు ప్రక్రియలకు క్రమశః సంబంధించి తత్సమయమున అమలు నందుండు శాసనమును, ఆచరణమును బట్టియు, అట్టి శాసనమేదియు లేనపుడు, న్యాయస్థాన వివేచనను బట్టియు, ఏ అనుక్రమములో సాక్షులను ప్రవేశపెట్టి పరీక్షించ వలెననునది క్రమబద్ధము చేయబడును.

**సాక్ష్యపు స్వీకార యోగ్యతనుగూర్చి న్యాయాధీశుడు నిర్ణయించవలెను.**

136. ఉభయ పక్షకారులలో ఎవరైనను ఏదేని సంగతిని గురించి సాక్ష్యమును ఈయజూపినపుడు, ఆ సంగతి రుజువు చేయబడినచో ఏ రీతిగా సంబద్ధమై నదగునని న్యాయాధీశుడు ఆ సాక్ష్యమును ఈయజూపు పక్షకారుని అడుగవచ్చును మరియు ఆ సంగతి, రుజువు చేయబడినచో, సంబద్ధమైనదగునని న్యాయాధీశుడు తలచుచో, ఆ సాక్ష్యమును స్వీకరించ, వలెను, అన్యథా స్వీకరించరాదు.

రుజువు చేయుదునన్న సంగతిని గురించిన సాక్ష్యము ఏదేని ఇతర సంగతిని రుజువు చేసిన మీదట మాత్రమే స్వీకారయోగ్యమైనదగుచో, కడపట చెప్పబడిన అట్టి సంగతిని ఆ పక్షకారుడు రుజువు చేయుదునని హామీ నిచ్చి ననే తప్ప మరియు ఆ హామీ న్యాయస్థానమునకు తృప్తికరముగనున్ననే తప్ప, అట్టిసంగతిని, మొదట చెప్పబడిన సంగతిని గురించి సాక్ష్యము నొసగుటకు పూర్వమే, రుజువు చేయవలెను.

చెప్పబడిన ఒక సంగతి యొక్క సంబద్ధత, చెప్పబడిన మరొక సంగతిని మొదట రుజువు చేయుటపై ఆధార పడియుండుచో, న్యాయాధీశుడు, తన వివేచనానుసారముగా, రెండవ సంగతిని రుజువు చేయుటకు పూర్వమే మొదటి సంగతిని గురించి సాక్ష్యము నొసగుటకు అనుమతించ వచ్చును, లేదా మొదటి సంగతిని గురించి సాక్ష్యము నొసగుటకు పూర్వమే రెండవ సంగతిని గురించి సాక్ష్యము నొసగవలెనని కోరవచ్చును.

## ఉదాహరణములు

(ఏ) సంబద్ధమైన ఒక సంగతిని గురించి, 32వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమైనట్టిదై మరణించి నట్లుచెప్పబడిన ఒక వ్యక్తిచేసిన కథనమును రుజువు చేయుదుమనిరి.

ఆ కథనమును గురించి సాక్ష్యము నొసగుటకు పూర్వమే, ఆ వ్యక్తి మరణించెనను సంగతిని, ఆ కథనమును రుజువు చేయుదునను వ్యకి రుజువుచేయవలెను.

(బీ) పోగొట్టు కొనినట్లు చెప్పబడుచున్న ఒక దస్తావేజులోని విషయములను నకలు ద్వారా రుజువు చేయుదుమనిరి.

నకలును దాఖలు చేయుటకు పూర్వమే, ఆ నకలును దాఖలు చేయుదునను వ్యకి , మాతృక పోయినదను సంగతిని రుజువు చేయవలెను.

(సీ) దొంగిలింపబడిన ఆస్తి అని ఎరిగియు, ఆ ఆసిని తీసికొనెనని 'ఏ'పై నేరము మోపబడినది ఆ ఆస్తి తన స్వాధీవములో లేదని అతడు చెప్పెనని రుజువు చేయుదుమనిరి.

ఆ లేదని చెప్పట యొక్క సంబద్ధత ఆ ఆస్తిని ఆనవాలు పట్టుటపై ఆధారపడి యుండును. న్యాయ స్థానము, తన వివేచనానుసారముగా, స్వాధీనము లేదనుటను రుజువు చేయుటకు పూర్వమే ఆ ఆస్తిని ఆనవాలు పట్టవలెనని కోర వచ్చును, లేదా ఆ ఆస్తిని ఆనవాలు పట్టుటకు పూర్వమే స్వాధీనము లేదనుటను రుజువు చేయు టకు అనుమతించ వచ్చును.

(డీ) ఒక వివాదాంశ సంగతికి కారకమైనదని లేక ఫలితమైనదని చెప్పబడు 'ఏ' అను ఒక సంగతిని రుజువు చేయుదుమనిరి. వివాదాంశ సంగతికి కారకముగా లేక ఫలితముగా 'ఏ' అను సంగతిని తలచుటకు పూర్వము, మధ్యలోనున్న అనేక సంగతులు 'బీ' 'సీ',మరియు 'డీ' ఉన్నట్లు నిరూపించ వలసియున్నది. 'బీ' 'సీ'ల అను రుజువు చేయుటకు పూర్వమే 'ఏ'ను రుజువు చేయుటకు న్యాయ స్థానము అనుమతించ వచ్చును, లేదా 'ఏ'ను గూర్చి రుజువు చేయుటకై అనుమతించుటకు పూర్వము'బీ', 'సీ', 'డీ', లను రుజువు చేయుమని న్యాయస్థానము కోరవచ్చును.

**ప్రధాన పరీక్ష.**

137. సాక్షిని పిలిచిన పక్షకారుడు అతనిని చేయు పరీక్ష ఆ సాక్షి యొక్క ప్రధాన పరీక్ష అనబడును.

**అడ్డు—పరీక్ష.**

సాక్షిని ఎదిరి—పక్షకారుడు చేయు పరీక్ష ఆ సాక్షి యొక్క అడ్డు—పరీక్ష అనబడును.

**పునః పరీక్ష**

సాక్షిని, అడ్డు—పరీక్ష చేసిన తరువాత, అతనిని పిలిచిన పక్షకారుడు చేయు పరీక్ష, సాక్షి యొక్క పునఃపరీక్ష అనబడును

**పరీక్షానుక్రమము.**

138. సాక్షిని, మొదట ప్రధాన పరీక్ష చేయవలెను, ఆ తరువాత ఎదిరి—పక్షకారుడు అట్లు వాంఛించుచో అడ్డు—పరీక్ష చేయవలెను, ఆ తరువాత సాక్షిని పిలిచిన పక్షకారుడు అట్లు వాంఛించుచో, పునఃపరీక్ష చేయవలెను.

పరీకయు, అడ్డు—పరీక్షయు, సంబద్ధ సంగతులకు సంబంధించి ఉండవలెను, అయితే సాక్షి తన ప్రధావ పరీక్షలో సాక్ష్యము నొసగిన సంగతులకే అడు—పరీక్ష పరిమితమై యుండనక్కర లేదు.

పునఃపరీక్ష చేయు మార్గము.

అడ్డు—పరీక్షలో నిర్దేశింపబడిన విషయములను విశదీకరించు మార్గములో పునఃపరీక్ష జరుపవలెను, మరియు పునఃపరీక్షలో, న్యాయస్థానపు అనుజ్ఞతో క్రొత్త విషయము ప్రవేశ పెట్టబడినచో, ఎదిరి—పక్షకారుడు ఆ విషయముపై ఇంకను అడ్డు—పరీక్ష చేయవచ్చును.

ఒక దస్తావేజును దాఖలు చేయుటకు రప్పింపబడిన వ్యక్తి యొక్క అడ్డు—పరీక్ష.

139. ఒక దస్తావేజును దాఖలు చేయుటకు సమను చేయబడిన వ్యక్తి, దస్తావేజును దాఖలు చేసినాడను సంగతి మాత్రముననే సాక్షి కాడు, అతడు సాక్షిగా రప్పింప బడిననే తప్ప, అంత వరకు అతనిని అడ్డు—పరీక్ష చేయరాదు.

శీలమునుగూర్చి సాక్ష్యము నొసగుసాక్షి.

140. శీలమును గూర్చి సాక్ష్యము నొసగు సాక్షులను, అడ్డు—పరీక్ష, మరియు పునఃపరీక్ష చేయవచ్చును.

సూచక ప్రశ్నలు.

141. ప్రశ్న వేయు వ్యక్తి తాను పొందగోరు, లేక పొందవలెనని ఆశించు జవాబును సూచించు ప్రశ్న ఏదైనను సూచక ప్రశ్న అనబడును.

వాటిని ఎప్పుడు అడుగరాదు.

142. సూచక ప్రశ్నలను, ప్రధాన పరీక్షలోనైనను పునఃపరీక్షలో నైనను, ఎదిరి—పక్షకారుడు ఆక్షేపించినచో, న్యాయస్థానము యొక్క అనుజ్ఞతో తప్ప, అడుగరాదు.

న్యాయస్థానము, పరిచయాత్మకమైన, లేక నిర్వివాదమైన, లేక తన అభిప్రాయములో అదివరకే తగినంతగా రుజువు చేయబడిన, విషయములను గురించి సూచక ప్రశ్నలను వేయుటకు అనుజ్ఞ నొసగవలెను.

వాటిని ఎప్పుడు అడుగ వచ్చును.

143. సూచక ప్రశ్నలను అడ్డు—పరీక్షలో అడుగ వచ్చును.

వ్రాతమూలకమైన విషయములనుగూర్చిన సాక్ష్యము.

144. సాక్షిని పరీక్షించుచుండగా, దేనిని గూర్చి సాక్ష్యము ఇచ్చుచున్నాడో ఆ కాంట్రాక్టు, గ్రాంటు లేక ఆస్తి సంబంధమైన ఇతర వ్యయనము ఒకదస్తావేజు నందు వ్రాయబడినదా లేదా అని ఆ సాక్షిని అడుగవచ్చును, మరియు అది అట్లు వ్రాయబడి ఉండెనని అతడు చెప్పుచో, లేక దాఖలుచేయబడవలసిన దస్తావేజని న్యాయస్థానము అభిప్రాయపడు ఏదేని దస్తావేజులోని విషయములను గూర్చి అతడు ఏదేని చెప్పబోవుచున్నచో, అట్టి దస్తావేజును దాఖలుచేయువరకు, లేక దానికి ద్వితీయక సాక్ష్యము నిచ్చు హక్కును ఆ సాక్షిని రప్పించిన పక్షకారునకు కలిగించు సంగతులు రుజువు చేయబడువరకు, అట్టి సాక్ష్యము ఈయరాదని ఎదిరి—పక్షకారుడు ఆక్షేపించవచ్చును.

విశదీకరణము :— దస్తావేజులలోని విషయములను గూర్చి ఇతర వ్యక్తులచే చేయబడిన కథనములు స్వతః సంబద్ధములైన సంగతులైనచో, అట్టి కథనములను గూర్చిన వాగ్రూప సాక్ష్యమును సాక్షి ఈయవచ్చును.

ఉదాహరణము

'బి' అనువానిపై 'ఏ' దౌర్జన్యము చేసెనా అనునది ప్రశ్న.

''బి' నాపై దొంగతనపు నేరమును మోపుచు ఒక జాబు వ్రాసినాడు. నేను అతనిపై పగ తీర్చుకొనెదను'' అని 'ఏ' 'డి'తో చెప్పగా తాను వినినట్లు, 'సీ' సాక్ష్యము నొసగును. ఆ దౌర్జన్య విషయమున 'ఏ'కు గల ప్రేరక హేతువును నిరూపించునదిగా ఈ కథనము సంబద్ధమైనదగును; ఆ జాబును గూర్చి ఇతర సాక్ష్యము ఏదియు ఈయబడనప్పటికిని, ఈ కథనమును గూర్చి సాక్ష్యము నొసగవచ్చును.

వ్రాతలోఉన్న పూర్వ కథనములను గూర్చి అడ్డు—పరీక్ష.

145. ప్రశ్నగత విషయములకు సంబద్ధమై, పూర్వము సాక్షిచే వ్రాతలో చేయబడిన లేక లిఖిత బద్ధము కాబడిన కథనములను గూర్చి అట్టి వ్రాతను అతనికి చూపకుండనే లేక రుజువు చేయకుండనే, అతనిని అడ్డు—పరీక్ష చేయవచ్చును; కాని, ఆ వ్రాత ద్వారా అతడు చెప్పినదానిని ఖండింప నుద్దేశించినచో, ఆ వ్రాతను రుజువు చేయగలుగుటకు ముందుగా, అతను చెప్పిన దానిని ఖండించు నిమిత్తము ఉపయోగించ వలసిన ఆ వ్రాతలోని భాగములను అతనిదృష్టికి తేవలెను.

అడ్డు—పరీక్షలో శాసన సమ్మత ప్రశ్నలు.

146. ఒక సాక్షిని అడ్డు—పరీక్ష చేయునపుడు, అతనిని ఇందు ఇంతకు పూర్వము నిర్దేశించిన ప్రశ్నలనే గాక, ఈ క్రింది పైఖరిగల ప్రశ్నలను కూడ అడుగవచ్చును:

(1) అతని సత్యసంధతను పరీక్షించునవి.

(2) అతను ఎవరో, అతని అంతస్తు ఎట్టిదో తెలిసికొనదగినవి,

(3) అతని శీలమునకు కళంక మాపాదించుట ద్వారా, అతడు నమ్మదగని వాడని చూపునని—ఈ ప్రశ్నలను, వాటికి ఇచ్చు అతని జవాబులు, ప్రత్యక్షముగా గాని పరోక్షముగా గాని, అతనిని నేరములో ఇరికించగలవి అయినప్పటికినీ, లేక అతనిని ఒక శాస్తికి, లేక సమపహరణకు, ప్రత్యక్షముగాగాని పరోక్షముగాగాని, గురి చేయుగలవి అయినప్పటికినీ, అడుగవచ్చును.

147. ఏదేని అట్టి ప్రశ్న, ఆ దావాకు, లేక చర్యకు సంబద్ధమైన విషయమునకు సంబంధించినదైనచో, దానికి 132వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును. జవాబు చెప్పమని సాక్షిని ఎప్పుడు బలవంతపెట్టవచ్చును

148. ఏదేని అట్టి ప్రశ్న, ఆ సాక్షి శీలమునకు కళంక మాపాదించుట ద్వారా అతడు విశ్వసింప దగని వాడని చూపునంత మేరకు తప్ప, ఆ దావాకు, లేక చర్యకు సంబద్ధము కాని విషయమునకు సంబంధించినదైనచో, ఆ ప్రశ్నకు జవాబు చెప్పమని సాక్షిని బలవంత పెట్టవలెనా లేదా అనునది న్యాయస్థానము నిర్ణయించవలెను; మరియు సబబని తలచుచో, ఆ ప్రశ్నకు జవాబు చెప్పవలసిన అగత్యము అతనికి లేదని సాక్షిని హెచ్చరించ వచ్చును. న్యాయస్థానము తన వివేచనను ఉపయోగించుటలో ఈ క్రింది విషయములను దృష్టియందుంచుకొనవలెను: ప్రశ్నను ఎప్పుడు అడుగవలెను, మరియు జవాబు చెప్పమని సాక్షిని ఎప్పుడు బలవంతపెట్టవలెను అనువాటిని న్యాయస్థానము నిర్ణయించవలెను.

(1) ప్రశ్నల స్వభావమును బట్టి అందలి ఆరోపణ నిజమే అయినచో, సాక్ష్యములో చెప్పబడిన విషయముపై ఆ సాక్షి విశ్వసనీయతను గురించి న్యాయస్థానపు అభిప్రాయములో ఎక్కువ మార్పు తెచ్చునట్టి ప్రశ్నలు సముచితమైనవగును.

(2) ప్రశ్నలయందలి ఆరోపణ సుదూరకాలమున జరిగిన విషయమునకు సంబంధించినదై లేక ఆ విషయముల స్వభావమును బట్టి ఆ ఆరోపణ నిజమే అయినను, సాక్ష్యములో చెప్పబడిన విషయముపై ఆ సాక్షి విశ్వసనీయతను గురించి న్యాయస్థానపు అభిప్రాయములో మార్పు తేలేని లేక స్వల్ప మార్పు మాత్రమే తేగలుగునట్టి ప్రశ్నలు అనుచితమైనవగును.

(3) ఆ సాక్షి సాక్ష్యపు స్వల్ప ప్రాముఖ్యముతో పోల్చిన, అతనిశీలమును గురించిన ఆరోపణ ఎక్కువ తీవ్రమైనదిగా ఉన్నచో, అట్టి ప్రశ్నలు అనుచితమైనవగును.

(4) సాక్షి జవాబు చెప్పనిరాకరించినపుడు, జవాబు చెప్పియుండినచో ఆ జవాబు ప్రతికూలముగా ఉండునని న్యాయస్థానము, సబబని తలచిన యెడల, ఊహించవచ్చును.

149. 148వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన ప్రశ్నను దేనినైనను, అందలి ఆరోపణకు సరియైన ఆధారములు గలవని తలచుటకు పృచ్ఛకునకు యుక్తమైన కారణములున్ననే తప్ప, అడుగరాదు యుక్తమైన ఆధారములు లేకుండ ప్రశ్న వేయరాదు.

ఉదాహరణములు

(ఏ) ఒక ముఖ్య సాక్షి బందిపోటుదొంగ అని ఒక అటార్నీ లేక వకీలు ఒక బారిస్టరుకు తెలుపును. ఆ సాక్షిని "నీవు బందిపోటు దొంగవా" అని అడుగుటకు ఇది యుక్తమైన కారణము.

(బీ) ఒక ముఖ్య సాక్షి బందిపోటుదొంగ అని న్యాయస్థానములో ఒక వ్యక్తి ఒక ప్లీడరుకు తెలుపును. ఆ తెలిపిన వ్యక్తిని ప్లీడరు ప్రశ్నించగా, అతడు తన కథనమునకు తృప్తికరమైన కారణములను చూపును. ఆ సాక్షిని "నీవు బందిపోటు దొంగవా?" అని అడుగుటకు ఇది యుక్తమైన కారణము.

(సీ) ఒక సాక్షిని గురించి ఏమియు తెలియకున్నను అతనిని "నీవు బందిపోటు దొంగవా?" అని ఆనాలోచితముగా అడిగినారు. ఇచట ఈ ప్రశ్నకు యుక్తమైన కారణములు లేవు.

(డీ) ఒక సాక్షిని గురించి ఏమియు తెలియకున్నను, అతని జీవన పద్ధతిని, జీవన ఆధారములనుగూర్చి ప్రశ్నించగా, అతడు తృప్తికరమైన జవాబులనివ్వడు. అతనిని "నీవు బందిపోటు దొంగవా?" అని అడుగుటకు యిది యుక్తమైన కారణముకావచ్చును.

150. ఏదేని అట్టి ప్రశ్న యుక్తమైన కారణములు లేకుండనే అడుగబడినదని న్యాయస్థానము అభిప్రాయపడినచో, ఎవరేని బారిస్టరుచే, ప్లీడరుచే, వకీలుచే, లేక అటార్నీచే ఆ ప్రశ్న అడుగబడినయెడల, అట్టి బారిస్టరు, ప్లీడరు, వకీలు లేక అటార్నీ తన వృత్తిని నెరపుటలో అధీనుడై యున్న ఉన్నత న్యాయస్థానమునకు గాని, ఇతర ప్రాధికారికిగాని ఆ కేసు పరిస్థితులను న్యాయస్థానము నివేదించవచ్చును. యుక్తమైన కారణములు లేకుండనే ప్రశ్న అడుగబడిన యెడల న్యాయస్థానపు ప్రక్రియ.

అసభ్యకర, కళంకాపాదక, ప్రశ్నలు.

151. ఏవేని ప్రశ్నలు లేక దర్యాప్తులు అసభ్యకరమైనవని లేక కళంకాపాదకమైనవని న్యాయస్థానము భావించిన అట్టి ప్రశ్నలకు లేక దర్యాప్తులకు న్యాయస్థాన సమక్షమందున్న అంశములపై కొంత ప్రభావము ఉన్నను అవి వివాదాంశ సంగతులకుగాని, వివాదాంశ సంగతులు ఉన్నవా లేవా అని నిర్ధరించుటకై తెలిసికొనవలసిన విషయములకు గాని, సంబంధించినవైననే తప్ప అట్టి ప్రశ్నలను అడుగరాదని న్యాయస్థానము నిషేధించవచ్చును.

అవమానించుటకు లేక చికాకుపరచుటకు ఉద్దేశింపబడిన ప్రశ్నలు.

152. అవమానించుటకు లేక చికాకుపరచుటకు ఉద్దేశింపబడినదని న్యాయస్థానము తలచునట్టి ప్రశ్నను గాని ప్రశ్న సముచితమైనది అయినను సందర్భము లేకుండా అసహ్యముగా ఉన్నదని న్యాయస్థానము తలచునట్టి ప్రశ్నను గాని న్యాయస్థానము నిషేధించవలెను.

సత్యసంధతను పరీక్షించు ప్రశ్నల కిచ్చిన జవాబులను ఖండించు సాక్ష్యవర్జనము.

153. ఒక సాక్షి శీలమునకు కళంకమును ఆపాదించుట ద్వారా అతని విశ్వసనీయతను సందేహాస్పదము చేయుటకు మాత్రమే ఆ విచారణలో సంబద్ధతగల ఏదేని ప్రశ్నను వేయగా దానికి సాక్షి జవాబు చెప్పినపుడు, అతడు చెప్పిన దానిని ఖండించుటకు ఎట్టి సాక్ష్యమునూ ఈయరాదు, అయితే అతడు అబద్ధపు జవాబు చెప్పుచో తప్పుడు సాక్ష్యము ఇచ్చెనని అతనిపై తరువాత అపరాధ ఆరోపణము చేయవచ్చును.

మినహాయింపు 1 :— "ఇంతకు ముందు నేరము చేసినట్లు నిర్ణీతుడవైతివా" అని ఒక సాక్షిని అడుగగా అతడు 'లేదు' అని జవాబిచ్చినచో, అతడు దోషియను పూర్వ నిర్ణయమునుగురించి సాక్ష్యము నొసగవచ్చును.

మినహాయింపు 2 :— ఒక సాక్షి యొక్క నిష్పక్షపాతమును అధిక్షేపించు వైఖరిగల ఏదేని ప్రశ్న నడుగగా సూచింపబడిన సంగతులు నిరాధారములని అతడు చెప్పినచో అతడు చెప్పిన దానిని ఖండించ వచ్చును.

ఉదాహరణములు

(ఏ) భీమా చేసిన వానిపై తేబడిన క్లెయిము, కపటపూర్వకమైనదని ప్రతిఘటింపబడెను.

"ఇంతకు ముందు ఒక వ్యవహారములో కపటపూర్వకమైన క్లెయిమును నీవు చేయలేదా" అని క్లెయిముదారును అడుగగా, అతడు లేదనెను.

అతడు అట్టి క్లెయిమును చేసియుండెనని నిరూపించుటకు సాక్ష్యము ఈయజూపిరి.

ఈ సాక్ష్యము స్వీకారయోగ్యముకాదు.

(బీ) "నిజాయితీగా లేనందున పదవినుండి నీవు తొలగింపబడలేదా" అని ఒక సాక్షిని అడుగుదురు.

అతడు లేదనును.

అతడు నిజాయితీగా లేనందున పదవినుండి తొలగింపబడెనని నిరూపించుటకు సాక్ష్యమును ఈయజూపిరి.

ఈ సాక్ష్యము స్వీకారయోగ్యము కాదు.

(సీ) "ఒకానొక దినమున నేను 'బీ' ని లాహోరులో చూచితిని" అని 'ఏ' ధ్రువముగాచెప్పెను

'ఏ' ను : "నీవే ఆ దినమున కలకత్తాలో ఉంటివిగదా" అని అడుగగా అతడు లేదనెను.

దినమున 'ఏ' కలకత్తాలో ఉండెనని చూపుటకు సాక్ష్యము ఈయజూపిరి.

'ఏ' విశ్వసింప దగినవాడను సంగతిని ఖండించునదిగాకాక, ప్రసక్తిలోనున్న దినమున 'బీ' లాహోరులో కన్పించెనని చెప్పబడిన సంగతిని ఖండించునదిగా ఈ సాక్ష్యము స్వీకార యోగ్యము.

ఈ కేసులలో ప్రతియొక దానిలోను, సాక్షి లేదని చెప్పినది అసత్యమగుచో, తప్పుడు సాక్ష్యాపరాధమును అతనిపై ఆరోపించవచ్చును.

(డీ) 'బీ' కి వ్యతిరేకముగా 'ఏ' సాక్ష్యము ఇచ్చుచున్నాడు. "నీ కుటుంబమునకు 'బీ' యొక్క కుటుంబముతో కులవైరము ఉండెనా ?" అని 'ఏ'ను అడిగిరి. అతడు లేదనెను. ఆ ప్రశ్న అతని నిష్పక్షపాతమును అధిక్షేపించు వైఖరి గలదను ఆధారముపై అతడు చెప్పిన దానిని ఖండించ వచ్చును.

తనసాక్షినే పక్షకారుడు ప్రశ్నించుట.

154. న్యాయస్థానము వివేచనానుసారముగా ఒక పక్షకారునికి, అతడు సాక్షిగా రప్పించిన వ్యక్తినే, అడ్డు—పరీక్షలో ఎదిరి—పక్షకారుడు అడుగదగునట్టి ఏవేని ప్రశ్నలను అడుగుటకు అనుజ్ఞ ఈయవచ్చును.

విశ్వసింపదగని వాడని సాక్షిని అధిక్షేపించుట.

155. ఒక సాక్షి విశ్వసింపదగనివాడని, ఎదిరి-పక్షకారుడుగాని, న్యాయస్థానపు సమ్మతితో ఆ సాక్షిని రప్పించిన పక్షకారుడుగాని, ఈ క్రింది విధముల అధిక్షేపించవచ్చును:

(1) సాక్షినిగురించి తమకు తెలిసిన దానినిబట్టి అతడు విశ్వసింపదగనివాడని తాము నమ్ముచున్నట్లు వ్యక్తులచే సాక్ష్యము చెప్పించుటద్వారా;

(2) సాక్ష్యమునిచ్చుటకు సాక్షికి లంచము ఈయబడినదని, లేక లంచము ఈయజూపబడగా అతడు తీసికొనుటకు అంగీకరించినాడని, లేక ఏదేని యితర అవినీతికర ప్రేరేపణ పొందినాడని రుజువుచేయుటద్వారా;

(3) అతని సాక్ష్యములో ఖండనకు గురిచేయదగిన ఏదేని భాగమునకు వైరుధ్యముగల వెనుకటి కథనములను రుజువుచేయుటద్వారా;

(4) మానభంగము చేసినందుకై లేక మానభంగము చేయుటకు ప్రయత్నించినందుకై పురుషునిపై అభియోగము తేబడినపుడు, అభియోక్త్రి వ్యభిచారిణి అని నిరూపించవచ్చును.

విశదీకరణము :— ఒకసాక్షి మరొకసాక్షి నమ్మదగనివాడనిచెప్పినపుడు, అతని ప్రధాన పరీక్షలో తన విశ్వాసమునకుగల కారణములను తెలియజేయక పోవచ్చును, అయితే అడ్డు—పరీక్షలో అతనికిగల ఆ కారణములేవని అడుగవచ్చును. అతడుయిచ్చు జవాబులను ఖండించరాదు, కానిఅవి అబద్ధములైనచో ఆ తరువాత తప్పుడు సాక్ష్యము యిచ్చెనని అతనిపై అపరాధారోపణము చేయవచ్చును.

## ఉదాహరణములు

(ఏ) 'బీ' కి విక్రయించి అప్పగించిన సరుకుల ధరకై 'బీ' పై 'ఏ' దావా వేయును. సరుకులను తాను 'బీ' కి అప్పగించితినని 'బీ' చెప్పును.

ఈసాక్ష్యము స్వీకారయోగ్యము.

(బీ) 'బీ' ని హత్యచేసెనని 'ఏ' పై నేరము మోపబడినది. 'బీ' మరణించునపుడు తన మరణమునకు కారణమైన గాయమును తనకు 'ఏ' కలిగించెనని ప్రఖ్యానించినట్లు 'సీ' చెప్పును.

ఇంతకు ముందు ఒక సందర్భములో ఆ గాయము 'ఏ' వలన ఏర్పడినదికాదని లేక తన సమక్షములో అది జరుగలేదని 'సీ' చెప్పెనని సాక్ష్యము ఈయజూపిరి.

ఈ సాక్ష్యము స్వీకారయోగ్యము.

156. ఎవరేని సాక్షి ఏదేని సంబద్ధ సంగతినిగూర్చి సాక్ష్యము ఈయగా అట్టి సంబద్ధ సంగతి జరిగిన సమయమునను, తత్సమీపకాలమునను, లేక అది జరిగిన స్థానమునను, తత్సమీపమునను, అతడు గమనించిన ఏవేని యితర పరిస్థితులను గురించి, ఆ పరిస్థితులను రుజువు చేసినచో సంబద్ధ సంగతిని గురించిన అతని వాఙ్మూల సాక్ష్యము బలపడగలదని న్యాయస్థానము తలచినచో, ఆ సాక్షిని అతని సాక్ష్యమును బలపరచుటకై ప్రశ్నించవచ్చును. సంబద్ధ సంగతిని గూర్చిన సాక్ష్యమును బలపరచు వైఖరి గల ప్రశ్నలు స్వీకార యోగ్యములు.

## ఉదాహరణము

'ఏ' అను ఒక సహాపరాధి తాను పాల్గొన్న ఒక దోపిడి వృత్తాంతమును తెలుపును. అతడు ఆ దోపిడితో సంబంధము లేనట్టియు, ఆదోపిడిజరిగినచోటుకు పోవుమార్గమునను, తిరిగివచ్చు మార్గమునను, జరిగినట్టియు వివిధ సంఘటనలను వర్ణించును.

ఆదోపిడివిషయమున అతని సాక్ష్యమును బలపరచుటకుగాను ఈసంగతులనుగూర్చి ప్రత్యేకముగా సాక్ష్యమును ఈయవచ్చును.

157. ఒక సాక్షియొక్క వాఙ్మూలసాక్ష్యమును బలపరచుటకు అదేసంగతికి సంబంధించి, ఆసంగతి జరిగిన సమయమున లేక తత్సమీపకాలమున లేక ఆసంగతిని దర్యాప్తుచేయుటకు శాసనరీత్యా సమర్థుడైన ఎవరేని ప్రాధికారి సమక్షమున అట్టిసాక్షిచే చేయబడిన ఏదేని వెనుకటి కథనమును రుజువుచేయవచ్చును. సాక్షిచేసిన వెనుకటి కథనములను, అదే సంగతిని గూర్చిన అతని తరువాతి వాఙ్మూల సాక్ష్యమును బలపరచుటకు, రుజువు చేయవచ్చును.

32వ లేక 33వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమై రుజువు చేయబడిన కథనమునకు సంబంధించి ఏ విషయములనురుజువు చేయవచ్చును.

158. 32వ లేక 33వ పరిచ్ఛేదము క్రింద సంబద్ధమగు ఏదేని కథనము రుజువు చేయబడినపుడెల్లను, ఆ కథనము చేసిన వ్యక్తి ఒక సాక్షిగా రప్పింపబడి యుండి, సూచింపబడిన విషయమును అడ్డు-పరీక్షలో నిజము కాదనినచో ఏ విషయములు రుజువు చేయదగియుండెడివో ఆ విషయములన్నిటినీ, ఆ కథనమును ఖండించుటకు గాని బలపరచుటకుగాని, లేక ఆ వ్యక్తి విశ్వసింపదగిన వాడను విషయమును అధిక్షేపించుటకుగాని ధృఢపరచుటకు గాని రుజువుచేయవచ్చును.

జ్ఞప్తికి తెచ్చుకొనుట.

159. ఒక సాక్షి పరీక్షింపబడుచుండగా ఏ వ్యవహారమును గూర్చి అతనిని ప్రశ్నించుట సంభవించెనో ఆ వ్యవహార సమయమున గాని, అటుతరువాత ఆ వ్యవహారము అతనికి జ్ఞప్తిలో ఉండవచ్చునని న్యాయస్థానము అభిప్రాయపడునంతటి తక్కువ వ్యవధిలో గాని, అతడు దేనినైనను వ్రాసికొనియున్నచో ఆ వ్రాతనుచూచి విషయమును అతడు జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును.

ఎవరేని యితర వ్యక్తిచే వ్రాయబడి, పైన చెప్పబడిన వ్యవధిలోపల ఆ సాక్షిచే చదువబడినటి ఏదేని వ్రాతను కూడ, అతడు దానిని చదివినపుడు అది సరియైనదని అతనికి తెలిసి యుండినట్టిదైనచో, అతడు చూచుకొనవచ్చును.

జ్ఞప్తికి తెచ్చుకొనుటకు దస్తావేజుయొక్క నకలును ఎప్పుడు సాక్షి ఉపయోగించవచ్చును.

ఒక సాక్షి, ఏదేని దస్తావేజును చూచుకొని విషయమును జ్ఞప్తికి తెచ్చుకొన దగినపుడెల్లను, అట్టి దస్తావేజు నకలును న్యాయస్థానపు అనుజ్ఞతో అతడు చూచుకొనవచ్చును:

అయితే, ఆ నకలుయొక్క మాతృకను దాఖలు చేయకుండుటకు తగు కారణము కలదని న్యాయస్థానము తృప్తి చెందవలెను.

ఒక నిపుణుడు, వృత్తి సంబంధ గ్రంథములను చూచుకొని విషయమును జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును.

159వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన దస్తావేజులో చెప్పబడిన సంగతులకు వాఙ్మూల సాక్ష్యము.

160. ఒక సాక్షి, 159వ పరిచ్ఛేదములో పేర్కొనబడినట్టి ఏదేని దస్తావేజులో పేర్కొనబడిన సంగతులను గురించి నిర్దిష్టముగా తనకు జ్ఞాపకము లేకున్నను, ఆ సంగతులు ఆ దస్తావేజులో సరిగా రికార్డు చేయబడినవని అతనికి గట్టి నమ్మకము ఉన్నచో, ఆ సంగతులను గురించి వాఙ్మూల సాక్ష్యము కూడ ఈయవచ్చును.

## ఉదాహరణము

ఖాతాలు వ్రాసిఉంచువాడు, వ్యాపార సరళిలో క్రమబద్ధముగా ఉంచబడిన పుస్తకములలో తనచే రికార్డు చేయబడిన సంగతులను గురించి నమోదు చేయబడిన ప్రత్యేక వ్యవహారములనతడు మరచి పోయినప్పటికిని, ఆ పుస్తకములు సరిగా ఉంచబడెనని అతనికి తెలిసియున్నచో, వాఙ్మూల సాక్ష్యము ఈయవచ్చును.

జ్ఞప్తికి తెచ్చుకొనుటకు ఉపయోగించిన వ్రాతనుగు ఎదిరి-పక్షకారుని హక్కు.

161. పై రెండు కట్టకడపటి పరిచ్ఛేదములలోని నిబంధనల క్రింద నిర్దేశింపబడిన ఏదేని వ్రాతను ఎదిరి-పక్షకారుడు కోరినచో, దాఖలుచేసి అతనికి చూపవలెను, ఆపైన ఎదిరి-పక్షకారుడు కోరుకొనినచో ఆ సాక్షినిఅడ్డు-పరీక్ష చేయవచ్చును.

దస్తావేజులను దాఖలు చేయుట.

162. ఒక దస్తావేజును దాఖలుచేయుటకు సమనుచేయబడిన సాక్షి, అది అతని స్వాధీనములోగాని అధికారాధీనములోగాని ఉన్నచో, దానిని దాఖలు చేయుటను గురించి లేక దాని స్వీకారయోగ్యతనుగురించి ఆక్షేపణలు ఉన్నప్పటికిని, దానిని న్యాయస్థానమునకు తీసికొని రావలెను. అట్టి ఏదేని ఆక్షేపణ చెల్లునా యను విషయము న్యాయస్థానము నిర్ణయించవలెను.

న్యాయస్థానము, సబబని తలచినచో, రాజ్య విషయములకు సంబంధించినదైననే తప్ప ఆ దస్తావేజును తనిఖీ చేయవచ్చును, లేక దాని స్వీకారయోగ్యతను గూర్చి నిర్ధారణ చేయుటకు తనకు వీలు కలిగించు యితర సాక్ష్యమును తీసికొనవచ్చును.

దస్తావేజుల అనువాదము. 1860లోని 45వ చట్టము

అటువంటి ప్రయోజనముకొరకు, ఏదేనిదస్తావేజును అనువాదము చేయించుట ఆవశ్యకమగుచో, న్యాయస్థానము సముచితమని తలుచుచో, ఆ దస్తావేజు సాక్ష్యములో ఈయబడవలసినదైననే తప్ప, అందలి విషయములను రహస్యముగా ఉంచవలెనని అనువాదకుని ఆదేశించవచ్చును; మరియు ఆ దుబాసీ అట్టి ఆదేశమును ఉల్లంఘించినచో అతడు భారత శిక్షాస్మృతి, 1860 యొక్క 166వ పరిచ్ఛేదము క్రింద అపరాధము చేసినట్లు నిర్ధారణ చేయవలెను.

నోటీసుద్వారా అడుగబడి దాఖలుచేయబడిన దస్తావేజును సాక్ష్యముగా యిచ్చుట.

163. ఒక పక్షకారుడు ఒక దస్తావేజును దాఖలు చేయుమని ఇతర పక్షకారునకు నోటీసు పంపగా, అట్టి దస్తావేజు దాఖలుచేయబడి దానిని దాఖలు చేయుమని కోరిన పక్షకారునిచే అది తనిఖీ చేయబడినపుడు, అతడు, దానిని, దాఖలు చేసిన పక్షకారుడు అట్లు చేయుమని కోరినచో, సాక్ష్యముగా ఇచ్చి తీరవలెను.

నోటీసు పంపబడినను దాఖలు చేయ నిరాకరింపబడిన దస్తావేజును సాక్ష్యముగా ఉపయోగించుట.

164. ఒక దస్తావేజు దాఖలు చేయమని నోటీసు అందిన పక్షకారుడు దానిని దాఖలు చేయనిరాకరించినపుడు, అతడు ఆ తరువాత, ఇతరపక్షకారుని సమ్మతిగాని న్యాయస్థానపు ఉత్తరువుగాని లేనిదే, ఆ దస్తావేజును సాక్ష్యముగా ఉపయోగించరాదు.

<u>ఉదాహరణము</u>

'ఏ' ఒక కరారు మీద 'బీ' పై దావా వేసి, దానిని దాఖలు చేయుమని 'బీ' కి నోటీసు ఇచ్చును. విచారణలో 'ఏ' ఆ దస్తావేజును దాఖలుచేయుమని కోరగా 'బీ' దానిని దాఖలు చేయ నిరాకరించును. 'ఏ' దానిలోని విషయము లకు ద్వితీయక సాక్ష్యము నిచ్చును. 'ఏ' చే ఈయబడిన ద్వితీయక సాక్ష్యమును ఖండన చేయుటకు, లేక ఆ కరారు స్టాంపు వేయబడలేదని నిరూపించుటకు 'బీ' ఆ దస్తావేజును దాఖలు చేయగోరును. అతడు అట్లు చేయజాలడు.

ప్రశ్నలు వేయుటకు లేక దాఖలు చేయుమని ఉత్తరువుచేయుటకు న్యాయాధీశుని అధికారము.

165. న్యాయాధీశుడు, సంబద్ధ సంగతులను కనుగొనుటకు, లేక వాటికి సముచితమైన రుజువును పొందుటకు సంబద్ధమగు లేక అసంబద్ధమగు ఏదేని సంగతిని గురించి, తన యిష్టానుసారముగా ఏదేని ప్రశ్నను ఏ విధముగానైనను, ఏ సమయమునందైనను, ఏ సాక్షినైనను, లేక ఏ పక్షకారునైనను అడుగవచ్చును, మరియు ఏదేని దస్తావేజును గాని వస్తువునుగాని దాఖలు చేయుమని ఉత్తరువు ఈయవచ్చును. పక్షకారులు లేక వారి ఏజెంట్లు అట్టి ఏదేని ప్రశ్నకు లేక ఉత్తరువుకు, ఏదేని ఆక్షేపణ చేయుటకుగాని, అట్టి ఏదేని ప్రశ్నకు ప్రత్యుత్తరముగా ఈయబడిన ఏదేని జవాబు పై, న్యాయస్థానము అనుమతి లేనిదే, ఏసాక్షినైనను అడ్డ—పరీక్ష చేయుటకుగాని హక్కు కలిగి ఉండరు :

అయితే, ఈ చట్టముచే సంబద్ధమైనవిగా ప్రఖ్యానింపబడి తగురీతిగా రుజువు చేయబడిన సంగతులపైననే తీర్పు ఆధారపడి యుండవలెను :

అయితే ఇంకను, ఏ సాక్షినైననూ, ఆ సాక్షికి తనను ఎదిరి—పక్షకారుడే అడిగియున్నచో ఏ ప్రశ్నకు జవాబు చెప్పుటకుగాని, ఎదిరి—పక్షకారుడే దాఖలు చేయుమన్నచో ఏ దస్తావేజును దాఖలుచేయుటకుగాను 121 నుండి 131 వరకు గల (ఈ రెంటినీ కలుపుకొని) పరిచ్ఛేదముల క్రింద నిరాకరింప హక్కుగలదో, అట్టి ఏదేని ప్రశ్నకు జవాబును చెప్పుమనిగాని, అట్టి ఏదేని దస్తావేజును దాఖలు చేయుమని గాని, బలవంతపెట్టుటకు ఏ న్యాయాధీశునికిని ఈ పరిచ్ఛేదము ప్రాధికారము నొసగదు: మరియు ఎవరేని ఇతర వ్యక్తి అడుగుటకు 148వ లేక 149 వ పరిచ్ఛేదము క్రింద అనుచితమగు ఏ ప్రశ్ననైనను న్యాయాధీశుడు అడుగరాదు, మరియు ఇందు ఇంతకు పూర్వము మినహాయింప బడిన సందర్భములలో తప్ప, ఏదేని దస్తావేజును గురించి ప్రాథమిక సాక్ష్యమును ఈయకుండ ఉండుటకు న్యాయా ధీశుడు అనుమతించరాదు.

జూరీకి లేక అసెసర్లకు ప్రశ్నలు వేయు అధికా[రము].

166. జూరీతో గాని, అసెసర్లతోగాని, విచారణ చేయబడు కేసులలో న్యాయాదీశుడు స్వయముగా వేయదగి అతడు సముచితమని తలచు ఏ ప్రశ్నలనైనను, న్యాయాధీశుని ద్వారానైనను, ఆయన అనుమతితోనైనను, జూరీ లేక అసెసర్లు సాక్షులను అడుగవచ్చును.

# అధ్యాయము-11

## అనుచిత సాక్ష్య స్వీకార, నిరాకరణములు గురించి

సాక్ష్యపు అనుచిత స్వీకారము లేక నిరాకరణము జరిగినదను కారణముగ క్రొత్త విచారణ ఉండదు.

167. ఏ కేసులోనైనను సాక్ష్యపు అనుచితస్వీకారము లేక నిరాకరణము జరిగినదని ఏ న్యాయస్థాన సమక్ష మున ఆక్షేపణచేయబడునో ఆ న్యాయస్థానములు, అట్లు ఆక్షేపింపబడి స్వీకరింపబడిన సాక్ష్యముతో నిమిత్తము లేకుండనే ఆ కేసులోని నిర్ణయమును సమర్థించుటకు చాలినంత సాక్ష్యము ఉండెననిగాని నిరాకరింపబడిన సాక్ష్యము స్వీకరింపబడి యుండినను తాము ఆ నిర్ణయమును మార్చియుండరాదనిగాని తోచినచో, సాక్ష్యపు అనుచిత స్వీకారము, లేక నిరాకరణము తన్మాత్రముననే క్రొత్త విచారణకు గాని ఆ కేసులోని ఏదేని నిర్ణయమును తల క్రిందులు చేయుటకుగాని ఆధారము కారాదు.

అనుసూచి ( రద్దు చేయబడినది. )

**వి. ఎస్. రమాదేవి,**

కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# సవరణలు

1. ఉగ్రవాదుల ప్రాంతముల (ప్రత్యేక న్యాయస్థానముల) చట్టము, 1984 (1984 లోని 61వ చట్టము) లోని 20వ పరిచ్ఛేదము ద్వారా భారత సాక్ష్య చట్టము, 1872 (1872లోని 1వ చట్టము) నకు చేయబడిన సవరణ.

భారత సాక్ష్య చట్టము, 1872 లో 111వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:—

"111ఏ. కొన్ని అపరాధముల గూర్చి పురోభావన. (1) ఏ వ్యక్తియైనను—

(ఏ) అశాంతిని అణచివేయుటకు, ప్రజావ్యవస్థను పునరుద్ధరించి కాపాడుటకు నిబంధన చేయునదై తత్సమయమున అమలులోనున్న ఏదేని అనుశాసనము క్రింద కల్లోలిత ప్రాంతముగా ప్రఖ్యానింపబడిన ఏదేని ప్రాంతములో, లేక

(బీ) ఒక మాసమునకు మించిన కాలముపాటు ప్రజాశాంతికి విస్తారముగా భంగము కలిగినట్టి ఏదేని ప్రాంతములో—

ఉపపరిచ్ఛేదము (2) లో నిర్దిష్టపరచిన ఏదేని అపరాధము చేసినట్లు నిందితుడైయుండి అట్టి వ్యక్తి అట్టి ప్రాంతములోని ఏ స్థానమున లేక ఏ స్థానము నుండి ఏదేని సాయుధ బలముల లేక ప్రజావ్యవస్థను కాపాడు బాధ్యత అప్పగించబడిన బలముల యొక్క సభ్యులపై వారు తమ కర్తవ్యమును నిర్వహించుచు వ్యవహరించుచున్నపుడు దాడి చేయుటకు అగ్న్యాయుధములు, ప్రేలుడు వస్తువులు ఉపయోగించబడినవో ఆ స్థలములో, అవి ఉపయోగించబడినపుడు ఉండెనని నిరూపించబడిన యెడల అట్టి వ్యక్తి అట్టి అపరాధము చేసినాడని, తద్విరుద్ధముగా నిరూపించబడిననే తప్ప, పురోభావన చేయవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన అపరాధములు ఈ క్రింద తెలుపబడినవి, అవేవనగా:—

1860 లోని 45వ చట్టము. (ఏ) భారత శిక్షాస్మృతి యొక్క 121వ పరిచ్ఛేదము, 121ఏ పరిచ్ఛేదము, 122వ పరిచ్ఛేదము లేక 123వ పరిచ్ఛేదము క్రింద అపరాధము :

1860 లోని 45వ చట్టము (బీ) భారత శిక్షాస్మృతి యొక్క 122వ పరిచ్ఛేదము లేక 123వ పరిచ్ఛేదము క్రింది అపరాధము చేయుటకు అపరాధికమైన కుట్ర లేక ప్రయత్నము లేక దుష్ప్రేరణ."

2. కట్నునిషేధ (సవరణ) చట్టము, 1986 (1986లోని 43వ చట్టము) లోని 12వ పరిచ్ఛేదము ద్వారా భారత సాక్ష్య చట్టము, 1872 (1872లోని 1వ చట్టము) నకు చేయబడిన సవరణ.

భారత సాక్ష్య చట్టము, 1872లో 113ఏ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది పరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా:—

"113బీ. కట్నకారణ మరణము గూర్చి పురోభావన. ఎవరేని వ్యక్తి ఒక స్త్రీకి కట్నకారణ మరణము కలిగించినాడా అను ప్రశ్న ఉత్పన్నమైయుండి ఆ స్త్రీ మరణించుటకు అవ్యవహిత పూర్వము అట్టి వ్యక్తి కట్నము అడిగి లేక కట్నము అడుగుటకు సంబంధించి ఆమె పట్ల క్రూరముగా ప్రవర్తించెనని లేక ఆమెను వేధించెనని నిరూపింపబడినపుడు, న్యాయస్థానము అట్టి వ్యక్తి కట్నకారణ మరణము కలిగించినట్లు పురోభావన చేయవలెను.

విశదీకరణము:—ఈ పరిచ్ఛేదము నిమిత్తము "కట్నకారణ మరణము" అను పదము భారత శిక్షాస్మృతి యొక్క 304బీ పరిచ్ఛేదములో ఆ పదమునకు ఏ అర్థము కలదో ఆ అర్థమునే కలిగియుండును.

వి. ఎస్. రమాదేవి,

కార్యదర్శి, భారత ప్రభుత్వము.

# తప్పొప్పుల పట్టిక

భారత సాక్ష్య చట్టము, 1872

| క్రమసంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 1. | 1 | 7 | ఏదెన | ఏదైన |
| 2. | 1 | 8 | వరించదు : | వర్తించదు ; |
| 3. | 3 (2) | 1 | గురెరిగియున్నట్టి | గుర్తెరిగియున్నట్టి |
| 4. | 3 " సంబద్ధ " | 1 | ఏరీతిలోనెనను | ఏరీతిలోనైనను |
| 5. | 3 " దస్తావేజు " | 2 | అకరముల | అక్షరముల |
| 6. | ,, | 3 | తెలుపబడినటి | తెలుపబడినట్టి |
| 7. | 3 "సాక్ష్యము" (1) | 2 | అని కథనములు | అన్ని కథనములు |
| 8. | ,, (2) | 2 | దసావేజీ సాక్ష్యము | దస్తావేజీ సాక్ష్యము |
| 9. | 5 | | | |
| | విశదీకరణము | 2 | సాక్యము | సాక్ష్యము |
| 10. | 7 | | | |
| | మార్జిను శీర్షిక | 1 | వాదాంశ | వివాదాంశ |
| 11. | 8 | 5 | ప్రవరనయు | ప్రవర్తనయు |
| 12. | ,, | 6 | సంగతిపెగాని సంబద | సంగతిపైగాని సంబద్ధ |
| 13. | ,, | 7 | గురియెనదైనచో | గురియైనదైనచో |
| 14. | 8 | | | |
| | విశదీకరణము (2) | 3 | సంబద్ధమెనదగును. | సంబద్ధమైనదగును. |
| 15. | 8 | | | |
| | ఉదాహరణము (డీ) | 2 | సంబంధి ంచ | సంబంధించిన |
| 16. | 9 | | | |
| | మార్జిను శీర్షిక | 2 | విశదీకరించుటక | విశదీకరించుటకు |
| 17. | 9 | | | |
| | ఉదాహరణము (సీ) | 8 | ఆవశ్యకమెనంత | ఆవశ్యకమైనంత |
| | ఉదాహరణము (డీ) | 3 | పినందున | జాపినందున |
| 18. | 10 | | | |
| | మార్జిను శీర్షిక | 2 | కుట్రదారు | కుట్రదారుచే |
| 19. | 12 | | | |
| | మార్జిను శీర్షిక | 6 | లసంగగతులు | గల సంగతులు |
| 20. | 13 (బీ) | 2 | వివాదగ్రసవాయెనో | వివాదగ్రస్తమాయెనో |
| 21. | 14 | | | |
| | విశదీకరణము 2 | 2 | అట్టి వ్యకి | అట్టి వ్యక్తి |
| 22 | 14 | | | |
| | ఉదాహరణము (బీ) | 3 | సంబదమైనదగును. | సంబద్ధమైనదగును. |
| 23. | ,, (డీ) | 1 | వినిమపత్ర | వినిమయ పత్ర |
| 24. | ,, (ఈ) | 7 | [illegible] | వినినట్లే |
| 25. | ,, (ఈ) | 8 | సంబద్ధములెన | సంబద్ధములైన |
| 26. | ,, (ఎఫ్) | 2 | 'ఏ' పె దావావేయును. | 'ఏ' పై దావావేయును. |
| 27. | ,, (జీ) | 5 | ప్రసకిలోయున్న | ప్రసక్తిలోయున్న |
| 28. | ,, (హెచ్) | 1-2 | ఆసివి | ఆస్తిని |
| 29. | ,, (ఎమ్) | 3 | సంబద్ధములెన | సంబద్ధములైన |
| 30. | ,, (ఎన్) | 5 | నిర్లక్యము | నిర్లక్ష్యము |
| 31. | 15 | | | |
| | ఉదాహరణము (ఏ) | 2 | ట్టి ప్రతి ఇంటిలో | అట్టి ప్రతి ఇంటిలో |
| 32. | ,, (బీ) | 3 | మొతమును | మొత్తమును |
| 33. | ,, (బీ) | 4 | ఉద్దేశపూర్వకమెనదా | ఉద్దేశపూర్వకమైనదా |
| 34. | ,, (సీ) | 3 | ఇచ్చుటకుముందే | ఇచ్చుటకు కొద్ది ముందే |

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| [illegible] | 17 | 3 | దసావేజీ | దస్తావేజీ |
| 36. | 18 | 4 | ప్రతిపతినిబట్టి | ప్రతిపత్తినిబట్టి |
| 37. | 19 | 4 | వ్యకులు | వ్యక్తులు |
| | | | లోనెయుండగా | లోనైయుండగా |
| 38. | 21 (3) | 2 | వ్యకిచేగాని | వ్యక్తిచేగాని |
| 39. | 22 | 2 | వ్షఇకారుడు | పక్షకారుడు |
| 40. | ,, | 3 | రచ్చుటకు | ఇచ్చుటకు |
| 41. | ,, | 4 | వాగ్రూపమెన | వాగ్రూపమైన |
| 42. | 23 | | | |
| | విశదీకరణము | 2 | సాక్యము | సాక్ష్యము |
| 43. | 25 | 1 | నెనను | నైనను |
| 44. | 27 | 1 | ఆభిరకయందునటి వ్యకి | ఆభిరక్షయందున్నట్టి వ్యక్తి |
| 45. | 29 | 3 | ఉన్నపుడెనను | ఉన్నపుడైనను |
| 46. | 30 | | | |
| | మార్జిను శీర్షిక | 4 | సంయుక్తవగా | సంయుక్తముగా |
| 47. | 30 | 1 | వ్యకులు | వ్యక్తులు |
| 48. | 32 (1) | 5 | వివాదాస్పదమెనటి | వివాదాస్పదమైనట్టి |
| 49. | 32 (5) | 1 | రక్ట సంబంధమెన, | రక్తసంబంధమైన, |
| 50. | ,, | 4 | వివాదగ్రసమెన | వివాదగ్రస్తమైన |
| 51. | ,, | ,, | చేయబడినదెనపుడు | చేయబడినదైనపుడు. |
| 52. | 32 (7) | 2 | వ్యకము | వ్యక్తము |
| 53. | 32 | | | |
| | ఉదాహరణము (బి) | 2 | డెరీలో | డైరీలో |
| | | 4 | నటును | నట్లును |
| 54. | ఉదాహరణము (సి) | 3 | కలకతాలో ఆ సొలిసిటర | కలకత్తాలో ఆ సొలిసిటరు |
| 55. | 33 | 4 | పరిసితుల | పరిస్థితుల |
| 56. | 34 | 2 | శిలన | శీలన |
| 57. | 39 | 5 | పుసకము | పుస్తకము |
| | | 6 | సాకృము | సాక్ష్యము |
| 58. | 40 | 3 | సంబదమైన | సంబద్ధమైన |
| 59. | 41 | 4 | నిరిష | నిర్దిష్ట |
| | | 6 | సంబద్ధమెన | సంబద్ధమైన |
| 60. | 42 | | | |
| | మార్జిను శీర్షిక | | ఉత్త[illegible]పలేక డిక్రీల పుంబద్ధత, మరియు [illegible] | ఉత్తరువుల లేక డిక్రీల సంబద్ధత, మరియు ప్రభావము. |
| 61. | 43 | | | |
| | ఉదాహరణము (ఈ) | 1 | చేసినట్టు | చేసినట్లు |
| | | | నిర్ణీతుడైనట్టు | నిర్ణీతుడైనట్లు |
| 62. | 45 | 5 | వ్యకుల | వ్యక్తుల |
| 63. | 45 | | | |
| | ఉదాహరణము (ఏ) | 2 | లకణములను | లక్షణములను |
| 64. | 46 | 1 | సంబదములైనప్పుడు | సంబద్ధములైనప్పుడు |
| 65. | 47 | | | |
| | మార్జిను శీర్షిక | 1 | దిసూరిని | దుస్తూరీని |
| 66. | 47 | | | |
| | ఉదాహరణము | 4 | ఫెలులో | ఫైలులో |
| 67. | 49 | 4 | వరముల | వర్గముల |
| | | 4 | అరసును | అర్థమును |
| 68. | 50 | | | |
| | మార్జిను శీర్షిక | 3 | చెప్పుడు | ఎప్పుడు |

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 69. | 50 | 6 | భారత శిక్షా స్మృతి, 1860 | భారతశిక్షాస్మృతి, |
| 70. | 52 | 2 | సంబదవెన సంగతుల ఎల | సంబద్ధమైన సంగతుల పల్ల |
| 71. | 55 | | | |
| | మార్జిను శీర్షిక | 1 | శీలము నష్టల హర | శీలము నష్టపరిహార |
| 72. | 56 | 1 | దేనినెనను | దేనినైనను |
| 73. | 57 (2) | 2 | పారమెంటు | పార్లమెంటు |
| | | 3 | వెయకికి చటములు | వైయక్తిక చట్టములు |
| 74. | 57 (3) | 1 | యుధ నియమావళి | యుద్ధ నియమావళి |
| 75. | 57 (4) | 2 | ఒక రాజ్యమునందు, లేక భారతదేశమునందు | ఒక ప్రావిన్సునందు, లేక రాజ్యమునందు |
| 76. | 57 (5) | 2 | రాజహసాక్షరము | రాజ్యహస్తాక్షరము |
| 77. | 56 (6) | 6 | ఏవ్యకికెనను | ఏ వ్యక్తికైనను |
| 78. | 57 (8) | 1 | గురింపబడిన | గుర్తింపబడిన |
| 79. | 57 (12) | 4 | అడ్వకే | అడ్వకేట్లు |
| 80. | 60 | 4 | సాక్షమెయుండవలెను | సాక్షమై యుండవలెను. |
| 81. | ,, | 8 | గురించినదెనచో | గురించినదైనచో |
| 82. | ,, | 13 | సాకిగా | సాక్షిగా |
| 83. | ,, | 17 | వసువును | వస్తువును |
| 84. | 61 | 1 | దసావేజులలోని | దస్తావేజులలోని |
| 85. | 62 | | | |
| | మార్జిను శీర్షిక | | ।పాధమిక | ప్రాథమిక |
| 86. | 65 (ఈ) | 1 | దసావేజు | దస్తావేజు |
| 87. | 66 | 2 | పకకారుడు | పక్షకారుడు |
| | 66 (6) | 1 | వ్యకి | వ్యక్తి |
| 88. | 67 | | | |
| | మార్జిను శీర్షిక | 3 | చేసినటు | చేసినట్లు |
| 89. | 67 | 3 | ఉన్నట్టుగా | ఉన్నట్లుగా |
| 90. | 72 | | | |
| | మార్జిను శీర్షిక | 1 | సాక్షాకమొనర్పు | సాక్ష్యాంకమొనర్పు |
| 91. | 73 | 7 | కలిగించుటకె | కలిగించుటకై |
| 92. | ,, | 9 | వరించును. | వర్తించును. |
| 93. | 74 (1) (iii) | 2 | పబికు | [illegible] |
| 94. | 74 (2) | 1 | ।పెవేటు | ప్రైవేటు |
| 95. | 76 | 2 | అడిగినమీదట్లు | అడిగిన మీదట |
| 96. | ,, | 3 | సరి[illegible] | సరియైన |
| 97. | ,, | 6 | ధ్రువీకృతమెన | ధ్రువీకృతమైన |
| 98. | 77 | 1 | దసావేజులలోని | దస్తావేజులలోని |
| 99. | 78 (1) | 2 | కార్యములు | చట్టములు |
| 100. | ,, | 4 | రె।పజెంటెటివ్ | రెప్రజెంటేటివ్ |
| 101. | 78 (4) | 4 | గురింపబడుట | గుర్తింపబడుట |
| 102. | 78 (5) | 2 | ధ్రువీకృతమెన | ధ్రువీకృతమైన |
| 103. | 80 | 6 | సమకమున | సమక్షమున |
| 104. | ,, | 7 | దస్తావేజు | దస్తావేజు |
| 105. | ,, | 8 | వ్యకి | వ్యక్తి |
| 106. | ,, | 8 | తాత్పర్యమునిచ్చుచూ | తాత్పర్యమునిచ్చుచు |
| 107. | 84 | 1 | ముద్రితమైనట్లు | ముద్రితమైనట్లును |

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 108. | 86 | 4 | దసావేజు | దస్తావేజు |
| 109. | 87 | 2 | సంగతులెన | సంగతులైన |
| 110. | 88 | 2 | పంపబడుటకె | పంపబడుటకై |
| 111. | 90 | 6 | సాక్ష్యాంకమెనటును | సాక్ష్యాంకమైనట్లును |
| 112. | 90 | | | |
| | విశదీకరణము | 2 | అభిరక | అభిరక్ష |
| 113. | 91 | 3&4 | అటి | అట్టి |
| 114. | 91 | | | |
| | విశదీకరణము 1 | 2 | దసావేజులలో ఉన్నటి | దస్తావేజులలో ఉన్నట్టి |
| 115. | విశదీకరణము 3 | 2 | దసావేజులో | దస్తావేజులో |
| 116. | 92 | | | |
| | వినాయింపు (5) | 4 | కాంట్రాకు | కాంట్రాక్టు |
| 117. | 92 | | | |
| | ఉదాహరణము (సీ) | 1 | రాంపూర్ టీ ఎస్టేట్ | "రాంపూర్ టీ ఎస్టేట్" |
| | ఉదాహరణము ( డీ) | 3 | అటు | అట్లు |
| 118. | 93 | 1 | యుక్తముగానెనను | యుక్తముగానైనను |
| 119. | 94 | | | |
| | ఉదాహరణము | 3 | ఎస్టేటు వేరొకటి-వేరే వైశాల్యము | ఎస్టేటు వేరేచోటి దను, వేరే వైశాల్యము |
| 120. | 98 | 2 | అర్థమునెనను | అర్థమునైనను |
| 121. | 98 | | | |
| | ఉదాహరణము | 3 | సాక్యము | సాక్ష్యము |
| 122. | 99 | 1 | కానటి వ్యకులు | కానట్టి వ్యక్తులు |
| 123. | భాగము—3 శీర్షిక | | సాక్యము నొసగుట : సాక్ష్య పభావము | సాక్ష్యము నొసగుట సాక్ష్య ప్రభావము. |
| 124. | 102 | | | |
| | మార్జిను శీర్షిక | | రుజువు భారము ఎవరిపె ఉండును. | రుజువు భారము ఎవరిపై ఉండును, |
| 125. | 105 | 1 | భారత శిక్షాస్మృతి, 1860 | భారత శిక్షాస్మృతి |
| 126. | 105 | 1 | భారత శిక్షా | భారత శిక్షా స్మృతి |
| 127. | ఉదాహరణము ( సీ ) | | స్మృతి, 1860 | |
| | 106 | 2 | భాగము | భారము |
| 128. | 107 [illegible]ము ( ఏ ) | | | |
| | మార్జిను శీర్షిక | 1 | ముప్ప[illegible]వత్సరముల | ముప్పది సంవత్సరముల |
| 129. | 113—ఏ | 4 | అటి ఆత్మహత్యకు | అట్టి ఆత్మహత్యకు |
| | విశదీకరణము | 1 | స్మతి యొక్క | స్మృతి యొక్క |
| | విశదీకరణము | 2 | అరము | [illegible] |
| 130. | 114 | 1 | ప్రవరన | ప్రవర్తన |
| 131. | 114 | | | |
| | ఉదాహరణము ( ఐ ) | 1 | దసావేజు | దస్తావేజు |
| 132. | 114—ఏ | 4 | సాక్షములో | సాక్ష్యములో |
| 133. | 118 | 1 | వారక్యము | వార్ధక్యము |
| 134. | 119 | 1 | అర్థవంతమగు | అర్థవంతమగు |
| 135. | 120 | 3 | భర్తయెనను | భర్తయైనను |
| 136. | 123 | | | |
| | మార్జిను శీర్షిక | 1 | ప్రభుత్వ వ్యవహారము | రాజ్యవ్యవహారము |
| 137. | 123 | 1 | ప్రభుత్వ వ్యవహారములకు | రాజ్య వ్యవహారములకు |

| క్రమ సంఖ్య | పరిచ్ఛేదము | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|---|
| 138. | 124 | 2 | వెలడి | వెల్లడి |
| 139. | 126 (1) | 1 | చేయబడిన సంసూచనలు ; | చేయబడిన ఏదేని సంసూచన ; |
| 140. | 127 | 1 | బారిస్టర, | బారిస్టర్ల, |
| 141. | 130 | 1 | కానటి | కానట్టి |
| 142. | 136 | 8 | చేయువెవను | చేయువలెను. |
| 143. | 138 | 3 | పరీక్ష కయు, | పరీక్షయు, |
| | | 4 | అడు–పరీక్ష | అడ్డు–పరీక్ష |
| 144. | 146 | 1 | అడు–పరీక్ష | అడ్డు–పరీక్ష |
| 145. | 155 మార్జిను శీర్షిక | 2 | సాక్షిని అధికేపించుట | సాక్షిని అధిక్షేపించుట, |
| 146. | 155 | 1 | సాకిని | సాక్షిని |
| 147. | 155 ఉదాహరణము (ఏ) | | (ఏ) 'బీ'కి విక్రయించి అప్పగించిన సరుకుల ధరకై 'బీ' పై 'ఏ' దావా వేయును. సరుకులను తాను 'బి' కి అప్పగించితినని 'బీ' కి చెప్పును.<br><br>ఈ సాక్ష్యము స్వీకారయోగ్యము. | (ఏ) 'బీ' కి విక్రయించి అప్పగించిన సరుకుల ధరకై 'బీ' పై 'ఏ' దావావేయును. సరుకులను తాను 'బీ' కి అప్పగించితినని, 'బీ'కి చెప్పును.<br><br>ఇంతకు ముందు ఒక సందర్భములో ఆ సరకులను తాను 'బీ' కి అప్పగించలేదని అతడు చెప్పెనని సాక్ష్యము ఈయ జూపిరి.<br>ఈ సాక్ష్యము స్వీకార యోగ్యము. |
| 148. | 157 | 3 | సముకమున | సముక్షమున |
| | | | సాకిచే | సాక్షిచే |
| | | | చేయువచును. | చేయువచ్చును. |
| 149. | -158 | 2 | అడు- పరీక్షలో | అడ్డు- పరీక్షలో |
| | 158 | 4 | ధృడపరచుటట | ధృడపరచుట |
| 150. | 159 | 5 | చదువ బడినటి | చదువబడినట్టి |
| 151. | 162 3వ పేరా | 4 | భారత శిక్షాస్మృతి, 1860 యొక్క | భారత శిక్షా స్మృతి, యొక్క |

భారత ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము,
హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది.
1990